8657–

శ్రీరస్తు.

శ్రీదరదరవిందబంధువంశసింధుచంద్ర రామచంద్ర

చరణసరసిజసేవాధురంధరుండును, సుకవిజనమనోహరుండును,

సమదకుకవివారణసింహుండగు

వెంకంటి. నారసింహకవిసార్వభౌమ

ప్రణీతంబును,

క్షత్రియక్షత్రపారాయణదాసజనపోషణధానమగు

విష్ణుమాయావిలాసము

ఇది,

పాలపర్తి. నాగేశ్వరశాస్త్రులుగారిచే

లేఖకప్రమాదాదిజనితదోషంబులు లేకుండునటుల

పరిష్కరింపఁబడి,

విద్వన్మనోరంజనీ

ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి,

శాలివాహనశకము ౧౭౮౮ వ సంవత్సరమగు

క్రోధనసంవత్సరవైశాఖశుద్ధపూర్ణిమాసౌమ్యవాసరంబునందుఁ
ప్రచురము చేయఁబడెను.

౧౮౬౫ వ సం॥ ము సెం.

కాపీరైట్.

ఈముద్రాక్షరశాలాధికారులు.

పాలపర్తి. నాగేశ్వరశాస్త్రిలు.

మద్దాళి. అయ్యపరాజుగారు.

గోవిందరాజు. అప్పయ్యపంతులుగారు.

రామచంద్రుని. రామయ్యపంతులుగారు.

శ్రీరస్తు.

విష్ణుమాయావిలాసమునందుఁగల కథానుక్రమణసూచిక.

విషయసంఖ్య.		పుటసంఖ్య.
౧,	ప్రథమాశ్వాసము	౧
౨,	కథారంభము.	౬
౩,	పరీక్షిన్నరేంద్రుండు శుకయోగితోఁ బ్రశ్నించుట.	౪
౪,	శుకయోగి పరీక్షిన్మహారాజునకు విష్ణుమహిమఁ దెలుపుట.	౫
౫,	శుకుఁడు పరీక్షిత్తునకు ధర్మరాజప్రభావముఁ దెలుపుట.	౮
౬,	వేదవ్యాసుండు ధర్మజునికడకేతెంచుట.	౯
౭,	ధర్మరాజు శ్రీకృష్ణుని మహిమలు వ్యాసునితోఁ జెప్పుట.	౧౧
౮,	వ్యాసుండు ధర్మజునకు శ్రీకృష్ణుని మాహాత్మ్యముఁ దెలుపుట	౧౨
౯,	ధర్మరాజుకడకు శ్రీకృష్ణసఖుండగు గోవిందశర్మ యేతెంచుట.	౧౪
౧౦,	నారదుఁడు మొదలగువారు ధర్మజుని గొనియాడుట.	౧౬
౧౧,	గోవిందశర్మ తనకుఁ బారిజాతపుష్పహారము గలిగినవిధము ధర్మజునకుఁ దెలుపుట.	౧౭
౧౨,	సత్యభామ శ్రీకృష్ణదేవునిఁ గూడి క్రీడించుట.	౧౮
౧౩,	సత్యభామ రుక్మిణీప్రముఖులకుఁ బారిజాతపుష్పంబులు పంపుట.	౧౯
౧౪,	సత్యభామ శ్రీకృష్ణుని దూరుట.	౨౧
౧౫,	ద్వితీయాశ్వాసప్రారంభము.	౨౫
౧౬,	గోవిందశర్మ ధర్మరాజునకు విష్ణుదేవుండు లక్ష్మీదేవితోఁ బాచికలాడినకథఁ దెలుపుట.	,,
౧౭,	విష్ణుదేవుఁడు లక్ష్మీదేవిని జూదంబున మోసపుచ్చుట.	౨౬
౧౮,	లక్ష్మీదేవి విష్ణుదేవునిఁ దిరస్కరించి పలుకుట.	౨౭
౧౯,	లక్ష్మీదేవి వైకుంఠపురమును బాడుఁగావించుట.	౨౮
౨౦,	విష్ణుదేవుఁడు లక్ష్మీదేవి మొదలగు నెలఁతలతో సముద్రతీరంబున విహరింపఁబోవుట.	౨౯
౨౧,	విష్ణుదేవుఁడు లక్ష్మీదేవి గర్వమడఁగింపఁదలఁచుట.	౩౧
౨౨,	విష్ణుమాయచే లక్ష్మీదేవి భ్రమఁజెంది మాయాలక్ష్మిని బ్రార్థించుట.	౩౪
౨౩,	లక్ష్మీదేవికి మాయాలక్ష్మి తనవృత్తాంతంబు దెలుపుట.	౩౭
౨౪,	మాయాలక్ష్మి విమానారూఢయై వైకుంఠమునకరుగుట.	౪౧
౨౫,	లక్ష్మీదేవి విష్ణుదేవునిఁ గానక విలపించుట.	౪౩
౨౬,	లక్ష్మీదేవి యుద్యానవనమునను౦డి వైకుంఠమునకేఁగుట.	౪౫
౨౭	లక్ష్మీదేవి వైకుంఠపురోద్యానమందుండెడు చెలులతో భాషించుట.	౪౬
౨౮,	లక్ష్మీదేవి విష్ణుదేవునిఁ గూర్చి తపంబు సేయుట.	౪౭

విషయసంఖ్య. పుటసంఖ్య.

౨౯, ॥ తృతీయాశ్వాసప్రారంభము. ॥ ౪౮
౩౦, బ్రహ్మనారాయణునిచే వరంబువడసి ప్రపంచనిర్మాణంబు సేయుట. ౪౯
౩౧, బ్రహ్మ కొలువుదీరియుండుట. ౫౧
౩౨, బ్రహ్మదేవుండు విష్ణుమాయచే మోహితుండై సభాసదులం జూచి పలుకుట. ౫౨
౩౩, మార్కండేయమహాముని బ్రహ్మదేవునిం దిరస్కరించి పలుకుట. ౫౩
౩౪, బ్రహ్మ మార్కండేయునకుం బ్రత్యుత్తరంబిచ్చుట. ౫౪
౩౫, మార్కండేయమహాముని బ్రహ్మకు నిజమహిమం దెలుపుట. ౫౫
౩౬, మార్కండేయుండు బ్రహ్మకుం బుండరీకునిచరిత్రంబు దెలుపుట. ౫౭
౩౭, పుండరీకునికడకు నారదుండు వచ్చుట. ౫౮
౩౮, నారదుండు పుండరీకునకుం దులసీసాలగ్రామములమహిమం దెలుపుట. ౫౯
౩౯, పుండరీకుండు విష్ణుమాయం దగిలి బోయదానిం జూచి మోహించుట. ౬౧
౪౦, పుండరీకునకుం బులిందస్త్రీ నిగూఢనీతిమార్గము చెప్పుట. ౬౫
౪౧, పుండరీకుండు బోయదానిం జూచి శిక్షించుట. ౬౮
౪౨, పుండరీకుండు కళత్రపుత్రసహితంబుగ గోదావరీతీరంబునకరుగుట. ౬౯
౪౩, పుండరీకుండు భిక్షుండై పోవుట. ౭౦
౪౪, పుండరీకునకుం బ్రత్యక్షంబైన శ్రీవిష్ణుదేవుని నుతించుట. ౭౨
౪౫, బ్రహ్మ మార్కండేయమహర్షి నిమారుట. ౭౪
౪౬, బ్రహ్మ తపంబు సేయుటకు మందరపర్వతంబునకరుగుట. ౭౬
౪౭, మందరపర్వతవాసులగు ఋషులకు బ్రహ్మ వరములిచ్చెదననుట. ౭౭
౪౮, మాయాసరస్వతి బ్రహ్మతపంబు జెరుపం దలంచుట. ౭౮
౪౯, బ్రహ్మ మాయాసరస్వతినిం జూచి మోహించుట. ౮౦
౫౦, మాయాసరస్వతి చతుర్ముఖునితో సంభాషించుట. ౮౨
౫౧, మార్కండేయుండు నలువకు హితబోధం బొనర్చుట. ౮౪
౫౨, బ్రహ్మ శ్రీవిష్ణుదేవుని ధ్యానించుట. ౮౫
౫౩, శ్రీవిష్ణుదేవుండు బ్రహ్మకుం బ్రత్యక్షమగుట. ౮౬
౫౪, బ్రహ్మ శ్రీవిష్ణుదేవునిం గొనియాడుట. ౮౭
౫౫, ॥ శ్రీఉత్తరభాగము చతుర్థాశ్వాసము. ॥ ౮౯
౫౬, గోవిందశర్మ ధర్మరాజునకు సముద్రమథనకథం దెలుపుట. ,,
౫౭, నారాయణుండు మోహినీరూపంబుం దాల్చుట. ౯
౫౮, బలీంద్రుండు మోహినీదేవితో భాషించుట. ౯
౫౯, మోహినీదేవి యమృతము వడ్డించుట. ౯
౬౦, నారాయణుండు మోహినీరూపము విడిచి వైకుంఠమునకరుగుట. ౯
౬౧, నారదుండు తుంబురుసహితముగ కైలాసమునకరుగుట. ౯
౬౨, శివుండు నారదుని యమృతపుబంపకపువృత్తాంత మడుగుట. ౯
౬౩, శివుని పలుకులకుం బార్వతి ప్రత్యుత్తరంబిచ్చుట. ౯
౬౪, శివుండు వైకుంఠపురంబునకేగుట. ౯

విషయసంఖ్య.		పుటసంఖ్య.
౬౫,	శివుఁడు పార్వతీదేవికి వైకుంఠమును జూపి వర్ణించుట.	౧౦౦
౬౬,	శ్రీవిష్ణుదేవుఁడు శివుని నెదుర్కొని తోడ్కొని పోవుట.	౧౦౩
౬౭,	శివుఁడు విష్ణుదేవుని మోహినీరూపంబుఁ జూపుమనుట.	౧౦౫
౬౮	నారాయణుండు శివునకు మోహినీరూపంబుఁ జూపుట.	౧౦౭
౬౯	శివుఁడు మోహినీరూపంబును వర్ణించుట.	౧౦౯
౭౦	శివుఁడు మోహిని నాలింగనంబు సేయఁదలంచుట.	౧౧౧
౭౧,	శివుఁడు మోహినీదేవినిఁ బట్టికొనఁబోవుట.	౧౧౨
౭౨,	——శ్రీపంచమాశ్వాసము.శ్రీ——	౧౧౮
౭౩,	నారాయణుని కడకు నారీరూపంబున మాయ వచ్చుట.	,,
౭౪,	నారదుఁడు విష్ణుదేవుని కడ కేతెంచుట.	,,
౭౫,	మాయ విష్ణ్వాదుల కెల్లఁ దనవిచిత్రశక్తిఁ జూపుట.	౧౧౯
౭౬,	నారాయణుఁడు కృత్రిమఋషివేషము ధరించుట.	౧౨౧
౭౭,	నారదుఁడు కపటఋషివేషంబుం బూనిన విష్ణుని కడకు వచ్చుట.	౧౨౨
౭౮,	కపటఋషి నారదుని విష్ణుమాయకు లోఁబడనివానిఁ జెప్పుమనుట.	౧౨౩
౭౯,	ఆకాశవాణి నారదునకుఁ జండదమనునివృత్తాంతముఁ దెలుపుట.	౧౨౫
౮౦,	చండదమనునకు బ్రహ్మ ప్రత్యక్షం బగుట.	౧౨౬
౮౧,	చండదమనునకు రుద్రభాస్కరులు ప్రత్యక్షం బగుట.	౧౨౭
౮౨,	విష్ణుమాయానిర్మితపురవర్ణన.	౧౨౮
౮౩,	చండదమనుఁడు రాజ్యపరిపాలనం బొనర్చుట.	౧౨౯
౮౪,	సనత్కుమారుఁడు చండదమనుని కడ కేతెంచుట.	౧౩౦
౮౫.	చండదమనుఁడు శ్రీవిష్ణుదేవుని నుతించుట.	౧౩౧
౮౬,	నారదుఁ డాకాశవాణిపలుకులఁ దిరస్కరించుట.	౧౩౨
౮౭,	విష్ణుమాయచే నారదమహాముని స్త్రీరూపమును దాల్చుట	౧౩౩
౮౮,	స్త్రీరూపధారియైన నారదుఁడు చంద్రకేతుని వరించుట.	౧౩౪
౮౯,	చంద్రకేతుని మీఁదికి యమహికేతనుఁడు దండెత్తుట.	౧౩౬
౯౦,	ఫణికేతుఁడు చంద్రకేతునిఁ దునుముట.	౧౩౭
౯౧,	నారదునకు నారాయణుఁడు ప్రత్యక్షమవుట.	౧౪౦
౯౨,	నారదుఁడు నారాయణునిఁ గొనియాడుట.	౧౪౧
౯౩,	ధర్మరాజు శ్రీకృష్ణస్తోత్రము చేయుట.	౧౪౨

సమాప్తము.

ప్రకటన.

ఈగ్రంథము నపేక్షించువారు చెన్నపురి, పెద్దినాయనిపేట, సాలెవీధియందు, తలుపులెక్క ౭౦ గలయింటస్థాపించియుండు విద్వన్మనోరంజనీముద్రాక్షరశాలాధికారులపేరజాబువ్రాసి బంగీద్వారా తెప్పించుకోవచ్చును. బంగీచార్జివారే అచ్చుకొనవలసి వది.— ఈపుస్తకము వెల అణాలు ౧౨.

శ్రీ హయగ్రీవాయనమః.

విష్ణుమాయావిలాసము.

పూర్వభాగము— ప్రథమాశ్వాసము.

ద్విపద.

శ్రీగరిమమునరంజిలుహంసకులము। బాగుమీఱఁబలాశిపటలిపెంపెడలఁ*
నవనీస్థలంబుననావిర్భవించి। యవనిజయనెడుపాయనిమించుఁగూడి*యలరిలో
కముపైదయామృతవృష్టిఁ। జెలువుగానెపుడువర్షించుచుమించు * నతిచిత్రరా
మదివ్యఘనైకమూర్తి।వితతభక్తిస్ఫూర్తివెలయఁగీర్తించి*తెలివిగాఁదానుదిద్ది
నమ్మృగమదపు। తిలకంబుతనతళ్కుతేటచెక్కులనె* నీడఁగన్గొనురామునెమ్మోము
వింతఁ।గూడఁగామవ్వంపుగొనబునవ్వులను * ఘనసారసారరేఖావిభ్రమంబు।
మొనయించుభూపుత్రిమోహనగాత్రి*నారీజనములతల్లినసుఁగన్నతల్లిఁ।గోరి*
వెల్లఁజేకూర్పసేవించి*తళుకొత్తుభూతిపూఁతలమించుమించు। వలనొప్పసహజ
ధావళ్యంబుగాఁగ* మంజుపాటలిజటామండలికినల। పుంజంబుగాఁజందుపాలు
పుపువ్వుగను * దలవాఁకమకరందధారఁగాగరళ। గళనీలిమమదాళికాండంబు
గాఁగఁ * గలితబాహువులుశాఖలుగనర్ధాంగ। లలితయాగిరిజవల్లనినీడగాఁగ*
భాసిల్లుపరమేశపారిజాతంబు।భాసురకల్యాణఫలకాంతుఁగొలిచి* బెళుకుచూ
పులఁగోడెబేడసడాలుఁ।బలుకులఁజిలుకబాబాబిటారంబు*నగవులపోడిమినాడె
మాకీర్తిఁ।జిగురువాతెఱవిరాజిలుప్రతాపంబు* నెనలేనికనుబొమనిక్కుచావం
బుఁ।గనుపించియునునిజాంగకసమాశ్రయతఁ*బునరుదితుండైనపూవిల్తుమీఁది।
కనలెఱుంగనిశంభుఁగౌఁగిటనలమి*యలమిమైసామునసింపొందుగౌరి।కలితయా
నమయూరిఘనభక్తిఁదలఁచి*శారదాసతియనఁచక్రాంగిఁగూడి। చారునిజానన
జలజములేవలయఁ*బ్రకటతత్త్వసుభాష్యములవేదాంత। మకరందధారలుపాటి
కినొలయ*గాలవశాండిల్యకణ్వాదిమాని।రోలంబములకుఁదద్రుచులుసొంపొసఁ
గ* భువనోన్నతఖ్యాతిఁబొలుపువహించి।కవులకత్యానందగరిమఁగల్పించి*సర
సులలోమేటిసరవిఁబ్రాపించి। మెరయువిధాతనర్మిలిఁబ్రశంసించి * ఉరుసు
ధాధరకాంతిసుదయరాగంబు।బెరసియునిడువాలుబెళుకుకన్నులను * గలువారే
కులకోకఁగైకొనిమేని। తెలిచాయవెన్నెలతేఁటనీటియును * వదనవంకజరుచి
వన్నియఁగన్న।సుదతిభారతివింతసొబగులనెంచి*కొమ్మునఁబ్రత్యూహాసుధరసం
ఘములఁ। ద్రవ్వియాడుచుదోమురురజాపటలిఁ * గరసీకరంబులఁగడదేర్చునే

ర్వ్యా।కరిముఖుఁగృతివిఘ్నగతిమాన్పఁబోగడి*హరునంశమునఁబుట్టిహరిమూర్తిఁ
గొలిచి।పరమేష్ఠిపట్టంబుఁబ్రాపించనున్న*కరుణాగుణవిధేయుకవిహితోపా
యు।నిరపాయుమాయాంజనేయువర్ణించి*కౌముదిఁదగిబుధకావ్యగురూజ్వ।లా
మోదరతిమించియమృతోపమాన* సరసభాషాలీలపరిలేనికీర్తి।నిరవొందికువల
యహితకారుఁడగుచు*సకలపదార్థదర్శకతవర్తించు।సుకవిరాజులభక్తిస్తుతులుగా
వించి*తప్పొప్పులెఱుఁగకతమకుఁదోఁచినవె।యొప్పులంచునుబెడయుక్తులుపన్ని*
చండివాదములచేసరసులఁదెగడు।పండితమన్యులభావంబుఁదెగడి* యతులమా
విష్ణుమాయానాటకంబు।వితతవాగ్వైఖరిద్విపదఁగావించి* యీవిశ్వహితకృ
తికేవేల్పునధిపుఁ।గావింతుననియాత్మగణియించునపుడు* నార్వేలవంశాబ్ధిహారి
ణలాంఛనుఁడు।గర్వితరిపుమంత్రిగర్వభంజనుఁడు * గురుతరశ్రీవత్సగోత్రపా
వనుఁడు।పరిలబ్ధమదనగోపాలభావనుఁడు * అకలంకనిత్యసత్యవిచక్షణుండు।స
కలవిద్వత్కవిజనరక్షణుండు*ప్రవితానుహుసివల్లభప్రభుఁబోలి। యొప్పుడుబం
ధులఁబ్రోచుహితకీర్తిశాలి*యగణితసుతిధాతమైతపుతాత।యగునయ్యఘునుఁ
బోలునఖిలైకదాత*కంకంటియప్పయాగ్రణిసుమారుండు। పంకజాప్తసమప్ర
భావిహారుండు*మాయన్ననరసమాంబాగర్భశుక్తి। జాయతమౌక్తికంబగుశు
భవ్యక్తి*నరవర్ణ్యవేంకటనరసింహుఁగన్న।పరమపుణ్యుఁడుదయాపరులలోమి
న్న*దురితసరోరుహతుహినభానుండు। సరసుండుపాపరాజప్రధానుండు*నా
కలలోనొకనాఁడుగాన్పించి।యేకతంబునఁగూర్మియొసఁగనిట్లనియె*నాకూర్మి
సోదరనరసింహనీవు।చేకొనిద్విపదగాఁజేసినయట్టి*అనుపమవిష్ణుమాయానాట
కమున।కనురూపవిభుఁడెవ్వఁడనితలంచెదవు*దానికివిభుఁడుసీతామనోహరుఁడె
కానితదన్యుండుగలఁడెలోకమున*నతనికేనీకృతియర్పింపుమతని। యతులకృపా
స్ఫూర్తినధికవైభవము* నాయురారోగ్యభాగ్యంబులువెలయు।నాయతపుత్ర
పౌత్రాభివృద్ధియగుఁ*జింతితార్థములెల్లఁజేకురునింక। నంతరంగంబుననుమా
నమేల*శ్రీరామయనినసించుఁబాపములు।తారకబ్రహ్మమాతఁడుకేవలుండె*
రసికతనుత్తరరామాయణంబు।పొసఁగనేరచియించిభూవలయమున* వెలయిం
చుటెఱుఁగవే[illegible]పవకభక్తి।సలిపినవారికాజానకీవిభుఁడు*ముంగిటిపెన్నిధిముం
గొంగుపసిఁడి[illegible]ంగెటిజున్నుముందరికల్పనగము* చేరువమేరువుసిద్ధంబటంచు।
గారవంబునఁదెల్పికప్రంపువిడెము * నయమొప్పనన్నించినన్నుదీవించి। దయ
దయివారనంతర్హితుండయ్యె * నేనునంతటిలోననిదురమేల్కాంచి। యానంద
మొందియయ్యారెనామీఁద*మాయన్నయెంతప్రేమముగలవాఁడొ। సేయుప్ర
బంధంబుసీతాధిపతికి*నంకితంబొనరింపుమనియానతిచ్చె। శంకలన్నియుమాన్చి
చాలబోధించె* దీవించెనదిచాలదేయాఘునుండు । దేవుండుగాకభూదేవమా
త్రుండె*యనియలరుచునుసంధ్యాదికృత్యంబు।లొనరించిహితగోష్ఠినుండిశీఘ్ర

మున*ననఘునిపుష్పగిర్యప్పన్నతనయు।ఘనుసంస్కృతాంధ్రైకకవనాతిదక్షు*
మాయన్నసఖునితిమ్మనకవిఁగృతిస। హాయునిఁబిలిపించియమ్మేటితోఁడ* నాక
న్నకలఁదెల్పినను సంతసిల్లి। యాకవిదేవేంద్రుఁడనియెనిట్లనుచుఁ* గృతకృత్యుఁ
డవుమతిరేమినీభాగ్య। మతులితంబౌరమీయన్నరూపమున* శ్రీరామవిభుఁ
డెవేంచేసియీయాద్విపదఁ।గోరికొన్నాఁడొసంగుమటంచునిన్ను* నెలమితోఁ దాం
బూలమిచ్చెనీకంచుఁ।దెలిపితివదిహితోధికమహైశ్వర్య* కారణంబరయకళంకం
టప్పఘనుని। నారసింహామాత్య నయగుణౌన్నత్య* తదయకకృతిసంకితము
సేయుమిపుడె।పుడమియల్లునికన్నబుద్ధిలోనలరి* భానుతేజంబుచేఁబరగియుఁగౌ
శి।కానందసంధాయియై యెవ్వఁడమరెఁ* బరధర్మరతుఁడాపరుఁడయ్యుధర్మ।పర
ధర్మహారతనేప్రభువురాణించెఁ* బుణ్యజనావళిఁబ్రోవఁబుట్టియును।బుణ్యజనా
ళినేపుణ్యుండుగెడపె*భువనరాశికిఁబ్రియంబుగమెలంగియును। భువనరాశికినే
విభుఁడుకీడొనర్చె*నట్టిరామునకుజయాభిరామునకు। దిట్టయాస్వామికిఁదీర్ఘభూ
మికిని*గారుణ్యశాలికిఁగాంతిహేళికిని।దారుణ్యనిధికివిధ్వస్తాంబునిధికి*శరణార్థి
హితునకుసత్యవ్రతునకుఁ।బరమార్థవేదికిఁబాపభేదికిని* వాలిమర్దనునకువరకుర్ద
నునకు।నీలకాయునకునిర్నిద్రమాయునకుఁ*బూతనామునకుసంపూర్ణకామునకు
దాతమిత్రునకుసీతాకళత్రునకు* శ్రీమంతునకుసుదాక్షిణ్యశాంతునకు। రామ
భద్రునకువీరత్వభద్రునకు* నర్పితంబుగనేర్పుహరువొప్ప నేన। మర్పఁబూనినవి
ష్ణుమాయావిలాస* నామప్రబంధంబునకుఁగవిప్రణుత। కామనియ్యకకథాక్ర
ము మెట్టిదనిన*.

—— * కథారంభము. *——

భాగవతులకుమేల్బంతియైనసుకృత। భాగవతంబమైప్రఖ్యాతిఁగన్న* బాద
రాయణిచేతభగవచ్చరిత్ర। లాదృతివినుచుండియలపరీక్షిత్తు* హరినీలకాంతి
యొకఱపుఁ బువహించి।సరపూర్ణచంద్రచందనచంద్రదీప్తి* నొకఱ వేళధరించి
యొఱపుప్రాఁగెంపు। చొకఱ బునునుగెంపుసొంపొకఱ తతిని * భరియించి త్రిగు
ణైకభాసితుండగుచు। హరువొందితానెసమస్తంబునైన* హరియద్భుతక్రీడ
లాత్మనూహించి।యతుదొందితొల్లిప్రశ్నోదుఁడాడినది*నిలిపెడుకొఱకుబూనిన
విశ్వమయత।యలబ్రహ్మమొదలైనయఖిలజంతువులు*నడఁగిననొకఁడెశూన్యం
పుపెట్టబైటి।కడలిలోఁదేలాఁడుగబ్బితనంబు*.గంసకారాగృహాంగణమునశి
వ।తంసాదినుతిఁగాంచితగుజన్మకేళి* నిర్వికల్పస్థితినిల్పెపుడయ్యు। సర్వాత్మకత
మించుసరిలేనిమహిమ * గలదచ్యుతునకేయాఘునునివర్ణింప।నలవియెబ్రహ్మాదు
ద్రాదులకైన* నాతత్త్వమయునాద్యునఖిలాత్ము నెఱుఁగు।నాతఁడెయతఁడౌట
కనుమానమేల* యదిఁగాకయతనిమాయావిలాసంబు।బదనమైతొక్కొకఱయ
వసరంబునను* వారకపారదుర్వారగంభీర।పారాకరతరంగవర్గంబుభంగి*ద

దయకతండోపతండంబులగుచుఁ। బొడముచు నడఁగుచుఁ బొదలు నొక్కొక్కట * తే
లిఁగాళరాత్రి నితాంతదుర్దాంత। తరమహాధ్వాంతసంతానసంతపన * కారకా
తపచంద్రికాముఖజ్యోతి। రారూఢరూపంబులై యట్టె నిలుచు * మొనసి యొక్కొ
క కాలమున జగత్ప్రాణు। ననువున వెలిలోన నంతట నిండి * వాచామగోచరవైఖరు
లైందు। నాచయ్యు విట్టులట్టన నెవ్వఁడోపు * ననిహర్షరసవిస్మయాకారహృదయ।
వనజుఁడై శుకయోగివర్యునిఁ జూచి * సంజాతరోమాంచసంఘన్నుఁడగుచుఁ। బ్రాం

——* పరీక్షిన్నరేంద్రుండు శుకయోగితోఁ బ్రశ్నించుట. *——

జలియై యిట్లను మహీరాజు పలికె * మునినాథ సర్వోత్తముఁడు విష్ణుఁ డతని। ఘనదివ్య
కలనలు కౌతుకాశ్చర్య * జనకంబులై మించి సకలాగమాంత। కనదర్థముల నెఱుం
గఁదరంబుఁ గాక * మనసార్చనధ్యానమహిమావధాన। మునిజనసత్క్రియామా
లంబులగుచుఁ * గ్రతుతపస్స్వాధ్యాయగతుల నమ్మునులు। సతతంబు సేవింపసరిమీఱి
యుండు * భావనాతీతప్రభావుండనన్య। దేవతాసామాన్యతేజోవిలాసి * భువనై
కపతియాదిపురుషుండటంచు। వివిధోపనిషదర్థవితతుల విష్ణు * వినుతింపఁదెలిసి
యు వేదవేదాంత। ఘనులు దామయ్యునకటమహామతులు * నా సర్వమయుని
యనంతతేజోవి। లాసంబులాత్మఁదలంచి యెల్లపుడు * తాదాత్మ్యమొందక తమమ
తుల్లేద। మోదహేతుకకర్మములఁదగిలించి * పలుమారు భవవృద్ధిపతనాదివికృతి। క
లితసప్రాణిలోకములలోఁగలసి * మునుఁగొని సంతతంబు త్రివర్గఫలము। లనుభ
వించుచు నల్పమైన సౌఖ్యంబె * యిచ్చగించుట కేమి హేతువు దీన। హెచ్చు సంశయ
మిది యేర్పాటుగాఁగ * నానతియియ్యవే యనుచుఁ బ్రార్థింప। నానృపాలు వివేకమా
త్మలో మెచ్చి * పలికె శుకబ్రహ్మ బ్రహ్మపదాబ్జ। చలితనూపురఝుళంఝుళనాద
మెనయ * నవనీశ నీవిప్పుడాడిన యట్ల। భువనైకకర్తయు భువనైకభర్త * భువనహ
ర్తయునగు పుండరీకాక్షు। నవనీయమహిమ లెన్నఁదరంబుగాదు * అతని తత్వంబి
ట్టిదతని రూపిట్టి। దతని తేజంబిట్టి దాతని క్రీడ * యిట్టిదాతని గుణంబిట్టిదటంచు। గట్టి
గాఁగ నెఱుంగవు వేదములును * వినుమనంతంబులు వేదంబులందు। జనవర యర్బు
దాంశములలోనొకట * యంశంబు శ్రుతియె సహస్రమార్గములఁ। బ్రాంశుతరా
దిమబ్రహ్మాస్యకమల * సీమఁదుమ్మెదగుంపు చెలువున మ్రోయు। నా మినుకుల పర
మాణ్వంశమునను * గలిగిన యర్థంబుఁ గనలేరు వ్యాస। పులహభృగ్వాదితపోధను
లైన * నపరవిష్ణుఁడు వ్యాసుఁడాదికాలమునఁ। దపము గ్రమ్ముగఁ జేసి ధాతమె
ప్పించి * యారమ్యమతిశితునలశ్రుతి నొకట। చేరికఁగొని యభ్యసించెఁదాఁగొం
త * తాను నేరిచిన వేదమె నాల్గు తెగలు। గానొనరించె లోకము లెల్ల నెఱుఁగ * నా
నాల్గు వేదంబులను పుగాఁజదివి। పూని యందలి యర్థములు గాన లేమిఁ * దదనురూప
ముఁగ శాస్త్రముల లాఱుఁ జేసి। పదునెనిమిదొనర్చెఁ బటుపురాణములు * వేదవీ
ధాతురవిన్యాససరణి। నాదట నొనరించె నఖిలమంత్రములు * మతశాస్త్రములు

యోగమార్గశాస్త్రమ్ము।లతిరహస్యార్థంబులమరనిర్మించె * వేదంబులందర్థవిత
తులుపెక్కు।భేదంబులనుగానుపించుటఁజేసి*మతములుపెక్కయ్యెనుతమతంబు
నకు।నతిశయస్థితిగలిగిరధిదేవతలును*మతములలోనఁదామసరాజసములు। క్షితి
ననేకములుగల్గి ప్రసిద్ధిఁజెందెఁ*దదధీనమై।ప్రజాతతియుఁజెలంగె।నదిగాకసాత్వి
కంబైనమతంబు*ఆమతములలోననతిసూక్ష్మతరము। భూమీశయందిచ్చపుట్టెడి
నరుఁడు*మతములర్చనములుమంత్రతంత్రములు।వ్రతములుఫలములువాంఛితా
ర్థములు* దేవతలోకసంస్థితులుభిన్నంబు।లై వెలయుచునుండునమ్మతస్థులకు*
నిటులశాస్త్రములుప్రత్యేకార్థయుక్తిఁ। బటుతఁబ్రవర్తిల్లబహుమతావళులు*
దానఁబుట్టుటఁజేసితమబుద్ధికెద్ది। యానందకరమగునమ్మతంబూని * యదియె
యుత్తమమనియన్యోన్యవాద। మదమత్తులై జనుల్మలయుచుండుదురు* ఎందఱె
న్నిమతంబులెనసిననేమియందఱిమతములాయాదైవతములు*తానెయాటము
రారితత్త్వఫలంబు।లానందముననిచ్చునాయాయిగతుల*సారస్వతైశ్వర్యసమ
ధికభోగ।పారంపరికిఁజొక్కభావముల్గనరు * కతమునఁగోరుకలేకాబకైవల్య।
మతులితంబనికోరరబ్జజాదులును* గేవలమోక్షలక్ష్మికిసాత్వికంబు।దావలంబర
యఁదత్పతిశౌరియతని * త్రోవకెవ్వారిబుద్ధులుహెచ్చిసొచ్చి।పోవవుపెఱమ
తంబులుసొచ్చుపగిదిఁ*గావుననుత్తమఘనసత్వరూప।ధీవిభవమునఁదద్దేవతమై
న * శ్రీవిష్ణునిర్మలాకృతిభక్తియుక్తి। భావింపవలయుఁదప్పకముముక్షుండు*
భావనాదృఢతనప్పరమాత్మఁదలఁచు । భావనాత్మకుఁడు తద్భావంబు నొందు*
నచ్చుననుత్తిననందమైప్రతిమ । హెచ్చుచందముననోయిందుకులేంద్ర * వి
నవయ్యసహజసాత్వికమతంబూని । మనమునవిష్ణునేమఱకనిల్పుకొని * తాదా
త్మ్యమొందుటెంతయుదుర్లభంబు। లేదనవలదుచలింపనిదృష్టి * నంతసాత్విక
వృత్తియావిర్భవించు।స్వాంతమన్యమతాప్తివ్రాలకుండినను * నారాయణుం
డెయింతటకినిపరమ । కారణంబాజంత్రకాఁడుకల్పించు* నింద్రజాలముసుమీ
యీప్రపంచంబు।సాంద్రఫలావహసకలకర్మములు *తన్నిష్ఠకేళితంత్రముల
మ్మహాత్మ । హృదయమెట్లుండునట్లసఁగువిశ్వంబు * ఆకృపాజలధికటాక్షం
బులేక । చేకూరదువిముక్తిస్వేచ్ఛనెవ్వరికిఁ * గపటనాటకసూత్రకలితుఁడౌ
నతఁడు । నిపుణతఁబన్నికాన్పించుకృత్యములు* బహువిచిత్రములవిప్రకటింతుఁ

——శుకయోగిపరీక్షిన్మహారాజునకువిష్ణుమహిమఁదెలుపుట.——

గొన్ని । మహీనాథయేకాగ్రమతినాలకింపు * అజుఁడుయోగీశ్వరుండైనఁబ్రో
నేమి । నిజముఁగాశ్రుతులగణింపనేలుచునె * కమలాప్తుఁడుసహస్రకరుఁడైన
నేమి । తిమిరమంతయువిభేదింపఁగాగలఁడె * బలవిరోధిత్రిలోకపతియైననేమి।
వెలయఁదృష్టావధివివరింపఁగలఁడె * ఖగనేతయతివేగగతియైననేమి। గగనంబు
నకుఁగడఁగాంచనేరుచునె * ఆరీతిఁదేజోగుణాధికుండైన । శౌరిమాయావిలా

సంబులై తెఱఁగుఁ * జెలుతమాయలు నేర్చు సిద్ధగంధర్వ। నరసురాసురులకై నసనె
ఱుంగఁదరమె * యిదియాదియదిమధ్య మిదియంతమనని । పదమిదితత్స్వ
రూపంబిదియనుచు * హరియున్నరూపు వేదాలియు లెస్స। నెఱుఁగ లేదనఁగ నేనె
ఱుఁగ శక్తుఁడనె * ఐనభక్తిప్రియునర్థయామూర్తి। ధ్యానింతుశక్తిఁ జెందను
పాత్రుయింతు * నని నిజాంతరదృష్టిహరిపదధ్యాన । మునుగీలుగొలిపి గ్రొంబు
లకలు మేనఁ* గలుచుజనింపను ద్బాష్పబిందువులు । గురియుగన్నులు తేనెగురియు
దామరల * కై నడివహాయింపఁగరతలామలక । మైవిలసిల్లి వేదాంతరహస్య *
భావమంతయుఁ దేటపఱచువాక్ప్రౌఢిఁ। గై వల్యలక్ష్మిలోఁగఱఁగింపఁబూన* హా
వదీక్షితర్థుంకలరిపాల్గురియు। దివిజలోకముకానుధేనువోయనఁగఁ * బైగులవా
డుఁ దీర్పంగవర్షించు। సారవర్షాకాలజలదాలియనఁగ * భద్రేశలోలసౌభద్రజ
భ్రమర। హృద్రాగమునకాటహేతుకంబగుచుఁ* బరిశుద్ధనిజముఖాబ్జవినిర్గతారి।
ధరకథామకరందధారసొంపొసఁగ * నొకమొగంబునఁ జెలువొందియునాల్గు।
మొగములదొరవేయు నొగములమేటి* గై కొన్నవాక్చమత్కారజంఘాల। తా
కళ్లానిర్వాహ దర్పధూర్వహత* తనవాక్కులంటె యంతయువిస్తరిల్ల। వనధి
లోమునిఁగినవరరత్నసమితి* కగణిఁ ద్రయీగర్భగతములై నట్టి। హరికథారత్నం
బులటఁగూడఁదిగిచి* సరసవసంతావసరసముల్లసిత। సురుచిరవికచప్రసూనగు
ళుచ్ఛ* మధుకరామోదసంపాదితామోద। మాధురిమబుధమనోమధుపసంఘ
ముల* సరసకాకర్షింపసమకట్టిరాజ। వరునితోమారలసవ్వాయయ్యోసివలికె* నరుని
తోమునుగదనస్థలంబునను। హరిమాయమాయాదురత్యయాయనఁడె* అప్పరమో
క్తికినను గుణంబగుచు। నొప్పవతన్మాయానిరూఢిఁ జెప్పెదను* ఘనవర్ణమాయయ
న్గాఘాంధకార। మునఁజిక్కి ఖద్యోతములచందములను* దిరుగుచుందురజాదిదేవ
తాగ్రణులు। ధరణీశపెఱవారిఁదలఁపఁగానేల* జననసమృద్ధినాశములించుకళలు
వినువీధిఁగనుమాడ్కి విష్ణునిమాయ* యందెపుట్టురహించునడఁగులోకములు। దం
దశూకాధిపదండై కకలిత* భువనాంతరములనెపుడసురేంద్రాది। వివిధజంతుశ్రే
ణివింతగానుంచి* కనుఁగొనఁదగినయక్షుకరండమట్లు। పొనరించెనమ్మాయభూలో
కనాథ* నీలపయోదముల్నిగుడియాడాడఁ। గ్రొక్కాఱుమెఱుఁగులఁ గొల్పిగ్ర
హించుఁ* బొలుపునరవితేజములఁ జంద్రరుచులఁ। గలిగించుమాయించుఘనవిష్ణు
మాయ* నవనీయరుచులవైష్ణవమాయయనెడు । యవనికజ్ఞానకళాఖ్యపాంచా
లి* మాటుసేయుచుమంచుమహిమఁదద్భక్త । కోటిఁగన్గొనిమెచ్చికొనియామె
చుండు* నాచతురాస్యకీటాంతజంతువులు। ఆచక్రధరుమాయయనువలఁదగిలి* పో
వుచుందురుమత్స్యములప్రకారమున। నే వేళఁదృష్టాబ్ధినీఁదుచునధిప* భూజలాధిక
భూతములునుదన్మాత్రలోజలుగుణములుయోగభోగములుఁ* దనువులింద్రియ
ములుధర్మముల్గళలు। దినములునెలలేండ్లుదిగ్రహావళులుఁ* దగవులుఁదెగువలుఁ

దలఁపులుఁ గ్రియలు*వగపులోర్పులురుచులావ్ర్తలార్తులును।రసములుచెయువ్వరీ
రసములువలపు * లసములుపాపపుణ్యములురాజ్యములు। సతులుసుతులిష్టతుల్య
శత్రులుమిత్రు*లతనువెతల్వ్యాజ్జులౌషధాదులును। నాయువుల్సంపదలాయువ్యయ
ములు।పాయములైన్ఖ్యానుభవములున్నతులుఁ*బ్రాయముల్వనములుభవనము
ల్గతులు।పాయములేర్పులుఁబంధుగుర్రుజలుఁ*స్పృష్టులుదీప్తులుస్మృతిఁబుష్టివసతు
లు।వ్యాప్తులుఁ బ్రాప్తులువ్యసనాదికములుఁ*దానెయ్యైహరిమాయసనుజాదితేయ।
మానవాదికజంతుమండలిఁగలఁచు*మాయమాయయనంగమనుజేంద్రప్రకృతి।
పోయిందులకుఁగర్తపురుషుండతండె*ఆదివిష్ణుఁడు మొదలాతండెయతని।మీఁద
లేదిదిగాంచుమేటిసుజ్ఞాని*పంచేంద్రియములకుఁబరమంబులగుస।మంచితస్థితవి
షయార్థంబులనఘ*అఖిలార్థములకెక్కుడై మించుమనసు। నిఖిలప్రవర్తననియ
మంబుగలిగి*మనమునకధికమైమలయుసద్బుద్ధి । యనుపమసూక్ష్మభావాలంబి
యగుచు*బుద్ధికినుత్కృష్టభూమియానాత్మ। సిద్ధిసమ్యగ్జ్ఞానసీమాంతమగుచు*న
త్తత్వమునకెక్కుడగుమహాత్మా।మహాత్మునకంటెనవ్యక్తంబుమించు* నవ్వలప
రకాష్ఠయైపురుషుండు।నివ్వటిల్లుపయోదనికరగర్భస్థ * భానునిచందానఁబ్రకృ
తిలోఁగలసి।భూనాథయిటులనప్పురుషుండుకుంభ* నిహితదీపికభాతినిబిడస్వకీ
య।మహితమాయావృత్తిమధ్యస్థుఁడగుచుఁ*దనతేజమఖిలచేతనులనిండించి।ఘ
నకేళిసంచారగతులపేక్షించి* యొకమాటుద్రిప్పినమారకతిరుగు। సుకులాలచ
క్రంబుసొబగుననాత్మ*కలితమాయభ్రమించుఁగాలచక్రమున। నలవేదఁదిరు
గుబ్రహ్మాదులలోన*జ్వలనాంకురమునసంజాతమాదీప।కలికాపరంపరక్రమము
నమీన*కమఠాదికిరినరకంఠీరవాదికములైనబహువిధాకారముల్దనచు* తేజో
లవమునఁజెందియుండదైర్య।రాజితసౌకుమార్యస్థైర్యశౌర్య* సౌందర్యగాం
భీర్యచాతుర్యవీర్య। సందీప్తదాక్షిణ్యశాంతకారుణ్య* గురునయవినయాదిగుణ
ములుత్కృష్ట। తరములైవిలసిల్లఁదరచక్రశార్ఙ్గ* కౌమోదకీఖడ్గఘనవనమాలి।
కామణిసౌవర్ణకౌశేయముఖ్య* శుభలాంఛనములతోసొగసువహించి। త్రిభువ
నంబులఁబ్రవర్తించుచుజనన*పాలనోన్మూలనప్రముఖకర్తృత్వ।శాలియైయొ
కకేళిసలుపుచునుండు*నాయవతారంబులందభీష్టార్థ।దాయియైకృష్ణావతారసం
యుక్తి*రహిఁజెందునాదినారాయణస్వామి। సహజమాయామానుషస్వరూప
మున*సరిమీరితత్పురుషప్రభావాప్తి।నిరవొందునతఁడెకాఁడేకౌరవేంద్రు*కు
లమెల్లనాహుతిఁగొనిధర్మసుతుని। నిలిపెరాజ్యంబునసీయార్తిఁగెడపె* భవదీ
యవంశమాపరమాత్మువలన। భువిలోననభివృద్ధిఁబొందుటవినవె* ఆయనకపట
కృత్యంబులుసువ్వె।మాయావిధానముల్మహితలాధీశ * నీకునేదెల్పుదఁబూనినవి
యునవియె।యాకర్ణనముసేయుమువిమొక్షింగింతుఁ * భువిమిలోఁగలిగినభూరి
జంతువుల।యడుగులన్నియునేనుఁగడుగులోనివియె* కానిహెచ్చునిలీలకములజే

శాది। నానాసురేంద్రబృందము మాయలెల్ల * హరిమాయలోపలనడకముల్లచర।
గరుడకిన్నరయక్షగంధర్వసిద్ధ* మునిజనభూతకింపురుషాదితేయ। దనుజపన్నగ
సాధ్యదైత్యముఖ్యులకు*ననఘాత్మ కలవుమాయలుస్వల్పకాల। మునమాయునవి
నీటిబుగ్గలలీల* మొగులుచాయలచందమున వానినెల్ల। దిగఁద్రావిహరిమాయతే
జంబు నెందు*జలజసంభవశంభుశక్రాదిసురలు। బలమేదిసుడిగాలిఁబడునాకుల
టుల*గుమునుకైదువవేల్పుఘోరంపుమాయ। సుడివడిబడలినసుద్దులువినవె* పు
వ్వునపరిమళంబుజెలంగునటుల। దివ్వెలఁదేజంబుదీపించులీలఁ* గిరిరాజవరదుహిఁ
గలసియనోన్య్య। సరససౌభాగ్యప్రసక్తిఁజూపట్టి* చెలువైనకౌస్తుభసింహాసన
మున। నెలకొనియద్దేవునకుఁబ్రాణమగుచు* వెలుగొందుసిరియుగర్వించితన్మా
య। నలఁతపహించెమున్నదియునుఁగాక* కమలలోచననాభికమలమధ్యమున।
భ్రమరంబువలెనుండుభారతీశుండుఁ* దనకునుహరికిభేదములేనిమహిమ। నెన
పెసర్వజ్ఞుఁడౌనిందుజూటుఁడును* నారాయణపరాయణస్వాంతుఁడగుచు। భూ
రిమోహాంధులఁబొడగననగుచు*హరిమంత్రముఖరియైయలరారువీణ। భరియిం
చిహరినెంచిభవములడంచి*చరియించునారదసంయమీంద్రుఁడును। నుగులాందె
వవిష్ణుమాయచేనధిప * వీరుమాత్రమెకాదువిశ్వంబులోన। పారసుజ్ఞాన
సంపన్నులౌవారు*పెక్కండ్రు హరిమాయఁబెంపేదిబడలి। రక్కథల్విసుపింతు

—— శుకుఁడుపరీక్షిత్తునకు ధర్మరాజప్రభావముఁదెలుపుట. ——

నాలింతుగాక * తరణితేజుండుమీతాతధర్మజుఁడు। కురురాజుసహచరకోటి
తోఁదునిమి*పాలించెనేకాతపత్రంబుగాఁగ। భూలోకమెల్లనంబుజనాభుకరు
ణ* ధర్మదేవతకునుద్భవమొందెఁగాన। ధర్మపరాయణత్వమునందెనిలిచె*రాజ
సూయమహాధ్వరముసేయఁబూని। రాజులచెరలుగారవమునమాన్చె* సత్యప్ర
తిజ్ఞవిశ్వజనంబుపొగడ। నత్యంతబలుఁడయ్యునడవిలోమెలఁగె * దారుణనిజఖడ్గ
ధారాజలమునఁ। గౌరవవంశపంకంబుఁబోఁగడిగె* సామాన్యుఁడేయతండుసక
లదిగ్దేశ। భూమండలాధీశపూగప్రవర్తితభోగార్హవస్తువిస్ఫురితాశ్వమేధ। యా
గభాగానందితామరేంద్రాది*దేవతాకీర్తితోద్దీప్తసత్కీర్తి। పావనమూర్తిభూ
పతిచక్రవర్తి। అతఁడొకదినమునన్నైందవవంశ * పతులుమున్నెక్కినభద్రమాణి
క్య। ఖచితసింహాసనాగ్రమునద్వితీయ * ఖచరలోకాధీశుకరణిఁగొల్వుండి। న
మదశేషనృపాలనవరత్నఘటిత * సముదగ్రమకుటతేజములంఘ్రులారయఁ।
గురువరోరుప్రోహగురుగదాభరణ। మరుదాత్మజుఁడురాజమణులఁగొల్వంపఁ*
గానీనవిపులవక్షఃపీఠఘట్ట। నానూనశరుఁడైంద్రియడిదంబుఁబూన* దుర్దాం
తకురుబలోద్ధురసౌబలాది। మర్దనుల్గవలుచామరములువీవ * గురుఁడింద్రునకుఁ
బోలిగురురత్నపీఠి। నిరవొందినిజపురోహితుఁడుధౌమ్యుండు * సమయోచితము
లైనసద్ధర్మకథలు। రమణీయమతిఁజెప్పరాజర్షిమహిమ * తనయందపెనుపొందఁ

వేదవ్యాసుండు ధర్మజుకడ కేతెంచుట.

దనరారు వేళ। నినసుతపురుహూతుఁడై యేతెంచె ననఁగ * లలితమహేంద్రనీలముల
ప్రోవనఁగ।దలిరుజొంపములొందు తాపింఛమనఁగ * నవ్యసాలగ్రామవగశ్యం
గమనఁగ। భవ్యనీలోత్పలప్రసవాళియనఁగ* ఘనతరామృతవర్షి ఘనఖండము
నఁగ। దనువొందు సామాద్యధిదైవతంబనఁగ * హరిమూర్తినచ్చొత్తినట్టిరూపనఁ
గ। మరకతశ్యామల మహనీయదేహ * తతకాంతిచకచకల్దశదిశలొరయ।
నతులకౌరవ పాండవాన్వయకర్త * యామునద్వీపాకరైంద్ర రత్నంబు।
తామసోద్భవతమోంతరంబు * మోహవికారతమోహరసైక। మాహాత్మ్య
విద్యార్కమండలోదయము * ద్వైపాయనుఁడభీష్టదైవంబువోలె। నాపూ
ర్ణకారుణ్యమాత్మఁజొబ్బిలఁగ* నెమటఁదోఁచినఁజూచి యొదపట్టులేక।సదమలా
నందరసప్రవాహంబు* వెలువడఁ చందానవిపులనేత్రముల।బలువిడినానందబా
ష్పముల్దొలుకఁగ*గనకాసనముడిగ్గి గ్రక్కున నెదురు।కొనియమ్మహాత్మునికోమ
లాంఘ్రులకు * నభివందనమొనర్చెనతనితోనతని। సభనున్నరాజులు సామం
తవరులు * సచివులుబాంధవుల్సహజన్ములాత్మ। రుచిరరత్నకిరీటరోచులనతని*
చరణపంకజములర్చనసేసిరిటులఁ। దరలనిభక్తితోధర్మనందనుఁడు * వినతుఁ
డై హస్తారవిందముల్మోడ్చి। వినయంబుమొనయనవ్వేములుఁదోడుకొని* తె
చ్చిసభామధ్యదీప్తకుశోచ్చ। యోచ్చాసనంబుననునిచిపూజించి* తదనుమతం
బునఁదానును వేడ్కఁ।బొదలిసింహాసనంబునఁగూరుచుండి * తక్కనవారలఁదగి
నపీఠముల। నెక్కటమునుపట్లుండనేమించి* జనితప్రసక్తినంజలిబంధమూని।
తనకభిముఖుఁడైనధర్మనందనుని* గనుఁగొనికనుగొనఁగరుణారసంబు। మును
కొనసమ్మునిమూర్ధన్యుఁడనియె * రాజబిడౌజధర్మతనూజతొంటి।రాజులకంటె
ధర్మమునహెచ్చితివి* సత్యసంపదహరిశ్చంద్రుఁబోలితివి।నిత్యయశోద్ధివినీసాటి
లేరు*భానువంశులుహిమభానువంశజులు।పూనినసత్కీర్తిపుణ్యముల్నీవమొ*క
లవెవారలకునీగాంభీర్యశౌర్య। కళలుబ్రహ్మజ్ఞానగౌరవంబులును* సౌభ్రాత్ర
మునరామచంద్రునిభాతి। విభ్రాజితఖ్యాతివెలసితౌనయ్య* జలజసంభవభవశ
క్రాద్యమలకును।గొలఁదివెట్టఁగరానిగోవిందుఁడెపుడు* నీకూర్మిచుట్టమైనీసఖుండ
గుచు।నీకురతుకుఁడౌటనీభాగ్యమధిప* పరమాత్ముఁడునుభక్తపరతంత్రుఁడైన।
హరియేదుగడయుఁదానయినెమ్మిమిమ్ము* నాప్లోదమునఁజెక్కులాపదల్గడపి।ప్ర
స్తోమంగాచినబాగునఁగాచెఁ* గావఁడేమానంబుకౌరవ్యసభను।ద్రోవదికమిత
ముల్దువ్వల్వలొసఁగి* యాకొన్నదూర్వాసునలుకవారించి। మీకుమేలొసఁగఁ
డేమెదుకొండుమెక్కి* సైంధవుచనుమఖాస్కరుమాటిధవళ।సైంధవుఁద్రోవఁ
దేవరించిప్రతినఁ*గురురాజుతండ్రియుక్కునసుక్కఁగంబుమొరయించిపవమా
నసురాదుకొనఁడె*నారాయణాస్త్రకినద్వహెన్నాశీల। [illegible]

న్యములఁ * గడుసరియగు ద్రౌణి కతిన శాపమునఁ । బడనీక యుద్ధరింపఁ జేసెనీ కులంబు *
నసురలు సురలకెల్ల నలమీ కీర్తి । మెసఁగ గాంధారేయు లెక్కుడం జేయఁ * దోడఁ
గుడురదత్తాను బూరథ్యుఁడయ్యె । నడఁచి మిస్మ్మరయఁ డెంరాయాయురమొదల * మీరె
ల్లఁ గనుఁగొనమీ పార్థు మీఁద । వైరంబున నమోఘ వైష్ణవాంకుశము * భగదత్తుఁ
డేసిన పటువై జయంతి । పగిదిఁ జేరెద దాని భరియించి కొనఁడె * బలభేది యొసఁగిన వ
రుషంపు శక్తి । బలభేదినందను పైపై వకుండఁ * గురురాజ కర్ణాదికులకు యుద్ధమున ।
ముఖపుఁ బుట్టింపఁడే మహిమాశోభిలఁగ * రణభూమి నలుకమై రాధేయుఁ డేయు । ఫణి
బాణమునకును బ్రతిఁ బాణ మేయ * నెఱుఁగని నరుఁ దలయిల వ్రాలనీక । నరదంబుఁ
ద్రొక్కఁడె యవనిలోఁ జొరఁగ * గురునదీభవ కృప గురుసుత ప్రభృతి । కరవీర మో
ఘదివ్యాస్త్ర మంత్ర వీర్య * కలితదివ్యాస్త్ర సంఘముల సంఖ్యంబు । గొలసి యర్జును దేహ
ముడుకొందకుండ * నయ్యాస్త్రకీలోష్మల పుడు స్తంభించి । కయ్యంబు తుదఁ దురంగ
ములతోఁ దేరు * నస్త్రాగ్ని కీలల కాహుతి నిడఁడె । నిస్త్రాణమై సుతానీక శోకమునఁ *
గాగిలెడి గాంధారి భూరి శాపంబు । దగులకుండఁగ మిమ్ముఁ దానెగ్గి కొనఁడె * ఘో
రదుర్వార్య పారకురుకులాపార । పారావరంబు కోపమున నింకించి * హృద్రాగము
న నిల్పఁడే చతుర్జలధి । ముద్రితక్ష్మా రాజ్యమున నాఁడె నిన్నుఁ * గలఁడె కృష్ణునిఁ బో
లు కారుణ్యశాలి । వెలయించె నీకీర్తి విశ్వంబునందు * నేనత్తయని కుంతి మెచ్చి పూ
జించు । తానీకు నుఱది చందంబున మ్రొక్కు * ననిలజుఁ జెలికాని యటుల లాలించుఁ ।
గనుఁ దన ప్రాణంబుగా ధనంజయునిఁ * గవల సాత్యకిఁ జూచు గతిఁ జూచి ప్రోచు । న
వరజన్మ సుభద్రయ శ్లాఘించుఁ గృష్ణఁ * దన కృత్యములు గాఁగఁ దలఁచు నీపనులు । అన
యంబు మేలు సేయనె కోరు మీకుఁ * దల్లిదండ్రులమీఁదఁ దనయుల మీఁద । నిల్లాండ్ర
మీఁద లేదింత ప్రేమంబు * ననిమిషపతుల చేయతులచే మ్రొక్కు । గొను జనార్దనుఁ
డు నీకు నమస్కరించి * కంటికిఁ గను తెప్పకరణిఁ గాచునఁట । కంటిమే నీవంటి ఘనుని
నెందైన * దేవతలకు నైనఁ దిలకింపనీ ప్ర । భావంబు లేమ భూపాలురేపాటి * అనిప
రాశర సూనుఁ డా పుణ్యసత్యోక్తి । బనురాగమున వినియా సభాసదులు * అనిలజార్జున
నకులాదిసోదరులు । అనుఁగు చుట్టంబులు నట్లయౌననుచు * నొండురు వదనం
బులొప్పఁగ న్గొనుచుఁ । బుండరీకాక్షుని భూరిదాక్షిణ్య * కారుణ్య భక్తరక్షణపర
త్వములు । సారె సారెకుఁ బ్రశంసలొనర్చుచున్న * సముదార భృంగీత సంగీత రవ
ము । కొమరొప్పు చెంగల్వకొలను మేల్కన్న * కైవడి నక్కొల్వు కడు వింతయయ్యె ।
నావేళ ధర్మజుఁ డమ్మునీశ్వరుని * వదనేందుబింబంబువలన వెల్వడిన । మదను నితం
త్రి నిర్మలగుణామృతము * శ్రుతిపుటంబులఁ గ్రోలి సొక్కిన మొదలు । మతి ప్రపంచం
బెల్ల మరచి నెమ్మేను * పులకింప సమ్మదాంబుధిఁ దేలి కొంత । తెలిసి బ్రహ్మధ్యానదృ
ష్టి వీడ్కొనిన * ఘనయోగి విధమున కన్నులు విచ్చి । తనవారి కలయ నందఱను లోకిం
చి * యమ్మహాభాగునికంజలి సేసి । క్రమ్మర మధుర వాక్ప్రౌఢి నిట్లనియె * నయ్యారె ము

—— ధర్మరాజు శ్రీకృష్ణుని మహిమలు వ్యాసునితోఁ జెప్పుట. ——

వినాథయామిము త్తేము। నెయ్యంబు మొప్పనిర్మలో క్తులను* అభినవపటిమ
రభినుతి సేయ। నీభవరఘునిదర్యలింతయొప్పగు నె* హరినామనికరంబులఘుభీక
రంబులవిజయకరంబులమృతాకరములు * కలుష్యమవల్లకీగానంబుకంటెసల
లితవాసంతసమయప్రమత్త*కలకంఠనినదంబుకంటెమృదంగ। కలితవాద్యము
కంటెఁగలికిప్రోయాలి*పలుకులకంటెశ్రీపతిగుణవర్ణ్య। నలువినవినఁగనానంద
బకాదె*రెంలమిమీరానతియిచ్చినయటుల। జలరుహాక్షుణుఁడా ర్తజనరక్షణం
దం*భరపడిమాయార్తిఁబాపఁగాఁగాక।పరపీడలను మేముబ్రతుకఁగాఁగల మె*
జలధినిర్మగ్నభూస్థలమె త్తినట్టి। యలక్రోడమూర్తిదానగుటమాధవుఁడు*ఆకా
రవాన్వయంబను వార్ధి మునుఁగ।నీక నాకులముఁడా నేయుద్ధరించె*మానసంబునఁ
దన్ను గుఱువకదలఁచు।దీనులఁబ్రోచునెంతేసంతసమునఁ*దగిలితన్నెదకుపెద్దల
కంగణస్థ।మగుపెన్నిధిముకుందుఁడదియునుఁగాక*చేరికై కలుపుదీసినమీఁదవర్ష।
ధారచేసస్యంబుదళుకొత్తుభంగి*కంటకవిషవృక్షఖండనాంతమున।నంటగుమధు
చేవనంబొప్పపగిది* బహువిషయవిరక్తిపైఁజిదానంద। లహరిచేయోగియుల్ల
ముమించుకరణి* అనినరుజనాశ సైనహితాన్న।పానాదులను మేము భాసిల్లు
టఁ*గాక విపశునిరాకరణంబుతుదమ।హాకవిచేసభయల రారునట్లు* కౌరవవంశ
పంకజాళనక్రి।యారూఢిఁగనిరయనంతరంబునను*హరికృపచే నేనుహస్తినాపు
రిని।సరిలేని ప్రాజ్యరాజ్యశ్రీలుగంటి* నలవిభీషణునిపట్టాభిషేకంబు। వలెధ్రు
వోపాఖ్యానవైఖరిహస్తి* పతిమోక్షకథరీతిప్రస్లోదచరిత। గతినాప్రసిద్ధియు
గ్రహతారకములు* మిన్నునుమన్నును మేర్వాదిశిఖరు।లున్నంతగాలంబునుర్వీ
స్థలమునఁ* బొలుపుగావెలయింపఁబూనినవాఁడు।నలిననాభుఁడుజగన్నాథుఁడ
చ్యుతుఁడు* భవపద్మభవదివస్పతిముఖ్యముఖ్య। దివిజులందావాసుదేవునిమహి
మ*వింటిమెకంటిమే వెన్నండెపరముఁ।డంటయథార్థమొట్లంటి రేవినుఁడు*హరి
యం నేమునుగూడినదియాదిగాఁగ । మెరయునద్దేవున మేయ తేజంబుఁ * గనుఁ
గొనియు మ్మేటికపట్టమనుష్య।తనుధారియగుపరంధాముఁడటంచు* బ్రొకట్టఁద
లంచునన్మోహితుఁజేసి।[illegible]వచ్చిదండంబువెట్టు* దానవేఁబ్రకృతిబాంధ
వుఁడనితలఁతుఁ।గానియాతఁడటంచుగణుతింపనేర* మొక్కినిచ్చినవేళముర
వైరిఁగాంచి।మకుటవమఱదిగాపుదిలోఁదలంచి*గ్రుచ్చికౌఁగిటఁజేర్చుకొందు
నవ్వెనుక।నిచ్చభీతిలిదైవమితఁడని దెలిసి* మొక్కొకటషళనాయుల్లంబునందే।
మ్రొక్కఁదునమ్మహాత్ముని పాదములకు*గురుఁడుభీష్ముఁడుఁ శ్రీడికొడుమయుద్ధ
మున।మరణమొందిన వేళమనములుగలఁగ* నేముశోకింపఁడా నెమింతలేక।నెూ
మునఁజిలువప్పమొలకలాత్తంగఁ।దనరుచున్నందునెందఱుగాలమేలె*యును
[illegible]

వంబున నేనా వెతయు * బంధునాశమునకు భయపడి మేము। సంధినొనర్ప వేఁజల
నాతుండయిన* సంధి నొనర్పఁ డీర్ష్యను పెంచి మోహబంధంబు విడనాడుఁ బ్రబోధ
వాక్యములు* నన్నలుఁ దమ్ములు నా పుత్రులు గురులుఁ। బన్నుఁదు పోవు పాపము దూఁడన
నాఁడు* మానవదలంచిన మమ్ము బోధించు। నేనెకర్తను మీర లెవ్వరటంచుఁ। గురుకు
లనాశంబు గురుబంధుమిత్ర*మారణంబు సకలదేశాధీశలయము। దత్కులాంగన
లయార్తధ్వనుల్ మాము* కోతఁ దెంచె జేజీ బిమాకు పతాపమిడఁగ। సవ్వలను గడి
తాపసించుచుఁ జక్రి *యివ్వసుంధర భారమెడఁ బాసెనను చుఁ। గనకాంబరంబు
తోఁ గౌస్తుభహార *వనమాలికా చారువక్షంబుతోడఁ। బద్మాలి మోహనభావంబు
తోడఁ*బద్మాక్షుఁ డఖిలరూపములఁ గాన్పించుఁ। జూచుచునందెల్లఁ దోఁచును నీడలీ
ల*నాచందమునకెనా కాశ్చర్యమొదవు। నీలమేఘశ్యాము నిర్మలావయవ*లీలతో
ధవళనాళీక పత్రముల। కలకలనగు డెలిగన్నులతోడ * నలిననాభుఁడు వచ్చి నా
ముంగలనిలుచు। నిలిచినఁ గనుఁగొందు నేత్రోత్సవముగ *నొలవక పలుమారుఁ జూడఁ
జూడంగ। నాజగన్మోహనంబగురూపుమాటి* రాజితోజ్వలకాంతిరాశియై తోఁచు।
నాతేజమీక్షించు నంతలో నీల * పీతసితప్రభాస్ఫీతమై మించు। నరుణమౌ శ్వేత
మౌనసితమౌ నరల * వెలఁగందిపరికింప వెన్నుఁడై నిలుచు। భ్రాంతియందునఁ దీ
యభావంబునందె। వింతగాదితఁ డాదివిష్ణుండటంచుఁ *దలఁచఁగాఁ బోవఁ దవ్వ్య
బోధంబు। నిలువ దజ్ఞానంబు నెమ్మదిఁ గప్పు* నందుననిదియే మొయనివితర్కింతు।
నెందునఁ బొడగాన మివ్విచిత్రములు * సొనఁదీఱని మణిచందానగాథ। మైన తే
జంబుతో నమ్మహామహుఁడు * జలధివీచికఁ దోఁచు జలజాప్తురీతిఁ। దెలుపుచును
న్నాఁడు దీని నేర్పఱచి* ఘనబుద్ధిఁ గృష్ణునికలరూపమెల్ల। వినుతింపుఁడు త్రికాలవే
దులు మీరు* తిలకింపమీ దివ్యదృష్టి కాంధ్యంబు। గలదె సమస్త జగద్వృత్తులెల్లఁ*
గరతలామలకంబుగా నెఱుంగుదురు। పరికింపమీకుఁ దోఁపనియవి లేవు * యీలా
గు సందియంబెనయుట పెద్ద। కాలంబునందుండి గలఁగెడి మనసు* పాలుమనీరు నే
ర్పరచు రాయంచ। పోలికఁ గైతవంబునఁ గప్పఁబడిన * హరిస్వరూపంబు యథా
ర్థంబు గాఁగ। నెఱిఁగింపఁదగునంచు నెలమిఁ బ్రార్థింప* నాయపూర్వ ప్రశ్నమాత్మ
మెచ్చికొని। యమ్మేడ వ్యాసమహామునీశ్వరుఁడు*అస్తోక బుద్ధి నేత్రాబ్జముల్మోగి
చిని స్తరంగతరంగిణీశ భర్తబోలి* యొకకొంతదడవూరకుండియు త్తెఱఁగు। ముక
రాంకజనకుని మాయ గాఁదెలిసి*కన్నులు విచ్చి యక్కాంతేయుఁ జూచి। దిన్ననిరొ

——* వ్యాసుండు ధర్మజునకు శ్రీకృష్ణుని మాహాత్మ్యముఁ దెలుపుట *——

ల్లఁగునఁ జేటుగాఁ బలికె*నన్న! నీవిపుడు నన్నడిగిన వెల్ల। నన్నలఁ సత్యమౌ మాయానా
టకంబు * హరికాయజానకుని సయ్యజానకునై । నతని మాయ నెఱుంగ నలవిగాకుం
డు* నా హరియె నైనవ ఖిలలోకములు। భూమీశ తన మాయ భువనబీజముగఁ*దా
నిత్యత్యములఁ దాసాక్షియగుచు। దానికిఁ గర్తయై ధర్మంబుఫలముఁ* దానయై భ

లభో క్తశాసనత్రైదాన। నానందమొందెదునతఁడు దానగుచుఁ * దన తేజమునన
ము స్తము వెలుఁగించు । మనుసడిపించు విష్ణుఁడు విశ్వమనఘ * నెటినిజతత్వంబు నెర్గ
యంబొ దవ । నెటుఁగనీఁ దెవ్వారి నెఱిఁగితియున్న * ఘనమాయ లిడియహాక్ష్యా రం
బమాన్చ్య౧దనునన్నుతిమటన్నదయ గానుపించు * మెరుపు ఘంటంబున మెరసికొం
దజను । మరులునఁ బొందించుమనముననెటులఁ * దలఁచునట్టులజగత్త్రయమునున
దుపు । వలచు కార్యములకువలయుచందమున * నానావిధాకారనటనల వెలఁగు ।
భూనాథనీరూపమునజనార్దనుఁడు * తన తేజ మొలయించి తనపముల్దీర్ప । నినుఁ బెద్దఁ
గావించినీకుదా ప్రొక్కు * సహచరుఁడై కార్యసంసిద్ధికొఱకు । బహుసత్వంబు
లు ప్రకటించుచుండు * నన లేంద్ర భానురుద్రాబ్జచంద్రాది । ఘనులలోనున్నయ
గ్గలపు తేజంబు * హరి తేజమే కాక యదియితరంబె । యరు మైత్రివారలకొక్కొ
క్క వేళ * ప్రొక్కఁడే కార్యార్థముగనిజరూప । మెక్కఁ డఁగనుపింపనిదివింతపని
యె * కావుననీకు శ్రీకాంతుండు బంధు । భావంబు చేఁ గాదు ప్రణుతి సేయుటలు * త
నకుఁ దాఁ జేయు సత్కారంబు గాఁగ । మనమునఁ దలఁపుము మఱి భేద మేల * యతనికి
నీవు నేనను వేరు లేదు । నతియును నతుఁడును నత్యర్థ్యుఁడతఁడ * జననవర్ధనవినాశము
లాత్మ మాయఁ । బొనరించినవి గానభువనజీవులకు * మే లైనఁ గీడైనమిన్నక చూచుఁ
గాలకర్మములు సత్కపటతంత్రములు * గురుభీష్మనరపుత్రములఁ జెప్ప నేల । దరహా
స్తునకు స్వమాతాపితృభ్రాతృ * పుత్రమిత్రకళత్రపుంజంబులడఁగ । ధాత్రీతలేంద్ర
ఖేద మొకింత లేమ * ఆనాగశయనుఁ డత్యానందమయుఁడు । గానిముఖియుతుండు
గాఁ డొకప్పుడును * మాయందుఁ గృపగల్గి మముఁ బ్రోచునట్టి । యోయియధర్మజ భక్తి
యోగనిష్ఠులను * భక్తప్రియుఁడు గానఁ బాలించుచుండు । భక్తులమిముఁ బ్రోచుట
నియెంతహరికి * మునుఁ గూర్మిఁ బ్రహ్లాదముఖులఁ బ్రోచినది । వినవె ప్రపన్నులవే
డ్కఁ బ్రోచుటయ * వ్రతమతనికిధరావనితభారంబుఁ । బ్రతిలేనిభుజశక్తిఁ బరిహ
రించుటకు * బనిఁబూనినట్టియాపద్మాక్షుఁ డెటులఁ । బనిచినట్లొనరింపఁ బాపంబు
లేదు * కావించుఁ గార్యంబు కారయితయును । గావించుకర్తయుఁ గములలోచనుఁ
డె * తాను గావించు పాతకమైనఁ బుణ్య । మైనమానవుఁడు శ్రీహరికిఁ కృతంబనుచుఁ *
నాహించి చేసిన నుభయకర్మంబు । లాహరి కరుణచే నంటవా తనికి * మీరొనరించిన
పోటియుద్ధంబు । నారాయణునిప్రయత్నముననగావునను * దరము పాతకమయ్యు
ధారతంబనఁగ । దురితవిధ్వంసమై స్తుతిగాంచునింక * హరికద్విరదము గానిహావక
ర్మమైన । నిరసనార్థ్యంబగు నీలవర్ణునకు * నానందకారకంబగు బ్రహ్మహత్య । యైన
మహాధర్మ మగునం ద్రుబ్ర బుధులు * భూవర సాత్విక బోధై కనిధివి । గావు
న నొక్కొక్క కాలంబునందుఁ * దనదివ్య తేజ మాటఁడు నీయందు [illegible] । ట
నిరానుగ్రహం బనిపొందింపు * [illegible] ప్రత్యాఘలాంబు । [illegible]
రబమాని సత్వపు వి త్తమమ్మున * జనియించు హరిశక్తి నంశానసన్ని । [illegible]

యనూర్మ్యుఁ డాహృదయాలవాలమునఁ * జెలువుమీఱఁగఁ బ్రోదిసేయునందుల
కు । ఫలమై ముక్తిదారిగన్నడిసౌఖ్యమొసఁగు * వెన్నునిభక్తి సాత్త్వికధర్మకలనఁ । జె
న్నొంది మునినుఁ బూజ సేసియు నతఁడు * ఆలీలఁ బొడఁగట్టుటపవర్గ మొసఁగు । బాలి
మైతమ్ము భూపాలవతంస * మహిని సర్వం విష్ణుమయమనవినవె । యహిఁ శౌయి
తత్త్వంబునన్నింటియందుఁ * బ్రతిబింబములు జీవభావంబులెల్ల । నతఁడె బింబము వి
ష్ణుమదియును గాక * త్రిగుణమయుండౌటఁ దీపించు వివిధ । మగు ప్రభావళినొకఁడ
యై యొకఁడయ్యెడను * మూఁటనొకఁడ భేదముగఁ గానుపించుఁ । భాటించి మూర్తు
లం బరగు వేరగుటఁ * బ్రవిమలానందరూపజ్యోతిరాత్ముఁ । డవుటఁ దేజోరాశియై ప్ర
కాశించుఁ * గేవలపురుషుండు కృత్యాభిరతుఁడు । గావున బహుగుణాకలితుఁడై దోఁ
చు * నతని తేజఃపుంజమరసితిఁ గానఁ । గృతకృత్యుఁడవు నీవు క్షితినాథతిలక * అనిప
రాశరసూనుఁ డానతిచ్చినను । విని ధర్మతనయుఁడు వేడుకఁ జెంది * మానీంద్ర మీను
ప్రమాణవాక్యములు । మానసంబున ననుమానంబు దీఱె * వాసుదేవుండట్టి వాఁడ
యానైన । నా సక్తినింక మెండడిగెద మిమ్ము * నాచరాచరగురుండాత్మ తేజంబు ।
డాఁచి మాయామర్త్యతను ధారియగుచు * జగములు నడుపుచుఁ జరియించుచున్న ।
నగధారిచరితలు నయవిలాసములు * నెఱిఁగియు నెఱుఁగక యిచ్చలో భ్రమసి । తిరి
గెదము మము బోంట్లు పృథివి వేసమునఁ * గడముట్ట నెఱిఁగి తత్త్వైవల్యసుఖముఁ * బడయ
జాలరు గాక ప్రజ్ఞానదృష్టి । మును కోనియాతని మొదటి తేజంబు * గని కృతకృత్యతఁ
గన్న మీబోంట్లు । పావనంబైన తత్పరమసాయుజ్య * కైవల్యమొందని కారణంబే
మి । అనతియియ్యవే యనిన నవ్యాసముని * మానసంబలరించు మాటల ననియె । వినవయ్య
సకలంబు విష్ణుమాయాబ్ధి । మునిఁగిన యది మహామోహాంధకార * పటలరూపమున
నప్పరమేశు మాయ । యిటు నటు లోకంబులెల్లను గప్పి * లోకుల కజ్ఞానలోలతఁ బెం
చి కాకు సేయఁగ దానిఁ గడచు నెవ్వాఁడు * అందు నసాయుజ్య మతిదుర్లభంబు । మ
న్వరధీరక్రమక్రమంబునను । అక్కఁజలోచనునందు సద్భక్తి * యెక్కుంచు భక్త
లకే మొసిద్ధించుఁ । బాయక హంకారపరులైనవారు । మాయాపరంపర ప్రగ్గుచుం
దురు * మీరు వారన నేల వేదవేదాంగ । పారంగతుల్ మొదల్ బ్రతిభాప్రభావ *
శౌర్యవిద్యాబలైశ్వర్యవాంఛలవి । పర్యాసముల్ మీని భ్రమయుచుండుదురు *
కావునఁ గన లేరు కైవల్యపదము । పావనసాత్త్విక ప్రజ్ఞలనతవిఁ * దెలియుటయరిది
మతిభ్రంశ మొంది । అలపద్మభవశంకరాద్యులు మొదలు * ఆయన మాయ సాధనికే
రి మోస । పోయిరి మేమెంత మానుత కాంత * ఆకథ లెట్టులన్న నవివిస్తరింతు । నాకర్ణ

—— శ్రీకర్మరాజుకడకు శ్రీకృష్ణసఖుండగు గోవిందశర్మ యేతెంచుట. ——

నము సేయుము నిరుపమానరూపుఁడు * ఇంచు కేహా శ్రీలలిత్యంబ్రనీలము జ । యింతువాఁడె
దశాంతి వెనయించువాఁడు * మను కౌస్తుభ గోపిచ్ఛందనపుంద్రవల్లి । కలవాఁడు నగునవ
మొల్లుగము గలవాఁడు * వింతలౌ నవులు గ్రమ్ము నెరయావివిరుల । దంతవాఁడు

ర్ధనుదండవాఁడు* అంబుజోదరకథాయతహైమపుస్తకంబువాఁడుదయాదక్షి-
ణమనరంబువాఁడు * శంబరరిపుతాతచరణకీలితమనంబువాఁడువిదితజ్ఞానధనరంబు
వాఁడు * ద్వారకాపురినుండివటువర్యుఁడొకఁడు దారునగగనపథంబునవచ్చె*
నారెండవమురారియనఁగనాబ్రహ్మచారియాగతినభ్రచారియైరాఁగ * శ్వేస
నాప్తతేజులుసనకసనందనసనత్కుమారులునారదమునియు*వారిపిరుందఁబా
ర్శ్వములనేతెంచిరారానయనిఖిలదివ్యశరీరరుచులు * కొలువెల్లనిండనాగుబ్బ
గాఁజూచి కొలువులోపలిజనుల్ గురునీలరత్న* మాలికలేమొయంబరమునను
డిశాలెననవ్వెంబడిరమణీయపద్మ* రాగముక్తామణుల్ రాసులైదొరిఁగెనిగతిచె
లియరాదిదివింతయనుచు* నావటూత్తమసనకాదులదేహభావల్లులాశ్చర్యపడి
కనుంగొనఁగఁ * గొండొకడడవునకును గ్రీడిగగనమండలంబీక్షించియుహిపతికని
రెం*నీలనీలప్రభానిర్మలాంగకుఁడు బాలకుఁడొకఁడును భానుసంకాశ* దేహులు
ముగురునుద్దీపితమూర్తి మాహరిణాంకసమానవిగ్రహుఁడు* నొకపుణ్యుఁడునువ
చ్చుచున్నవాఁడెవ్వఁడొకో దివ్యులివ్యెగురుర్వీశయనుచు*మరలఁబ్రతీక్షించిమ
తినిశ్చయించి యెఱిఁగితినీబాలుఁడెపుడుద్వారకనె * వసియించిరుక్మిణీవనితము
న్నైనయసురారిసతులకుహరికథదెల్పు* మానకసత్యభామాదేవియితనిసూను
నిచందానఁజూచిలాలించు * జననాథగోవిందశర్మయటచేరి ఘనుఁడువెంబడివ
చ్చుకడమునల్వురును* శ్వేసనాప్తతేజులుసనకసనందసనత్కుమారులునారద
మునియు* వారుమీరెఱిఁగినవారెయిచ్చటికి । వీరిరాకయనంగవినివ్యాసుఁడని
యె*భూవరపరమతపోధనరాశి। గోవిందభక్తుఁడీగోవిందశర్మ* ధన్యుఁడుసకల
కథాప్రవీణుండు।మాన్యుఁడుసేవచింపఁగఁబూనినట్టి * హరిదివ్యమాయామహా
త్వంబులెల్ల। నెఱుఁగఁగోరినవారికెఱుఁగింపనేర్చు* నిక్కడనడిచినయీప్రసం
గంబు।లక్కనకాంబరుఁడాత్మలోనెఱిఁగి*తనుఁబనుపంగనీతఁడువచ్చెనాఁడు।సన
కాదులితఁడువాక్చతురిమహెచ్చ*ధీయుక్తుఁడైనీకుఁదెల్పెడివిష్ణుమాయారహ
స్యముల్ మైత్రితోవినఁగ* నరుదెంచుచున్నవారనిసనందనును।బరమానురాగ
సంభరితులైవారి*యాగమనంబరయంగనప్పుడు। లేచిగురుదివిజిగ్గిరుచిపటనిల్చె
నను*వ్యాసుండుదక్కతదాస్థానదేశ।వాసులందఱులేచివారినిధాన* తుంగత
రంగపఙ్క్తులలీలనిలువ।సంగముప్పొంగనయ్యమునందనుండు* వారినెమ్మొగ్గనివం
దనార్ఘ్యాది।చారుసపర్యలసంతుష్టినొసఁగి* గురుభక్తియుక్తిఁదోకొనివచ్చి
యుచిత।వరకుశాసనములవరుసతోనునిచె*సత్యవతీసూనుసవిధదేశమున। సత్కాం
తకాంతిరెండవహిమ్మాఁబోలి*నలరెనప్పాలకుండఁడంగఁదడాడ్ల।నిలఁజీవననె
లమిఁగూర్చుండఁ*బోవగానంతలోయులమాత్రివాణు। దేవవసిష్ఠమైత్రేయజాబా
లి*గాలవవహర్నమార్కండేయకణ్వ। వాలఖిల్యాగస్త్యగౌతమశతానందులు*జమద
గ్నిహోత్రులైమునిదండముదమనకశ్యపభరద్వాజపులస్త్య* మాండవ్యకపిలా

మాళభృగుచ్యవనశాండిల్యశరభంగకౌశికవత్స* పైలసింధుద్వీపపర్వతముందు।పా
లాదిపుణ్యతాపసశిఖామణులు * గోవిందశర్మముకుందమాయాప్రభావముల్
ధర్మజాదిపాలను దెలుప * దివురుఁటదమయోగదృష్టి నెఱింగి।వివిధసరిశ్శైలవిపినా
శ్రమములు* వెలువడిపాటలవిపులజటాప్రభలుదిక్కులలముఁదప్పకగుంపుఁగూ
డి*దండకృష్ణాజినదర్భసూత్రాంబు*కుండికాదికములెౌగురుతులుమెరయ । నా
రాయణోచ్చారణములొనర్చుచును।ద్వారదేశముఁజేరదౌవారికుండు* కాంచి
వేగమెవచ్చిఘనమునీశ్వరులు।వేంచేసినారనివిన్నవించుటయు* ద్వైపాయనుఁ
డువంవధర్మతనూజుఁ।డాపూర్ణహర్షుఁడైయనుజులుఁదాను * నెదురుగఁబోయి
యాఋషిశిరోమణుల।పదములకెఱఁగిసద్భక్తినందఱను * గొనిపోయిపూజించి
కుశమయాసనము।లనునిల్పితత్కుశలంబులు వేఁడి * ఆసంయమీశ్వరులాశీర్వ
దింప।నాసీనుఁడైసోదరాశ్రితామాత్య*పరిజనుల్సేవింపభాసిల్లెదివ్య। పురుషసం
సేవితపురుహూతులీల*నందఱఁబూజించియందఱచేత। నందితుండగుధర్మనంద

——* నారదుఁడు మొదలగువారు ధర్మజునిఁ గొనియాడుట. *——

నుఁగాంచి* నారదుండనియెఁజంద్రమునందమమృత।ధారలుజారెడుదారినర్వే
శ(*గుంతికిధర్మునకునుబుట్టినట్టి। శాంతదయాధర్మసత్యైకనిధివి* నిరతంబునీయిం
టనిఖిలతాపసులు। పరిపూజనములొందిపరగుచున్నారు* తిలకింపనిలభవాదృశ
భాగ్యశాలి।గలఁడెయీరేడులోకములలోనధిప* దేవగంధర్వదైతేయాదిసభ
లు। నేవిలోకించితినీసభకుపమ * గావవిసురరాజుఘనసభసాటి । గావింపనగు
నేమొకానిభూమీశ* పాకశాసనశిఖిప్రముఖదిక్పాల।లోకసేవ్యులుదయాళు
లుసత్యనిధులు* అనుచరీభూతగుహ్యకసిద్ధసాధ్యు। లనఘులేనోద్విపహార్యత్తువ
రులు* నిగ్రహానుగ్రహనిపుణప్రభావు।లాగ్రహేతరుబజహారిహారనిభులు* వ
ఖిలవేదాంతరహస్యకోవిదులు।సుఖకరమంత్రవతులనల్పమతులు*నాకల్పజీవు
లీయతిశిఖామణులు।నీకడనిలుచుటనీపుణ్యఫలము* ఆదిపూరుషుఁడులోకైకనా
యకుఁడు। వేదాంతవేద్యుండువిష్ణుదేవుండు * జెవులకుఁజల్లనౌ శ్రీకృష్ణసాజ్ఞ।న
వతరించినమేటియల్లత్రేపల్లె* ననుఁగుముద్దులబిడ్డఁడగుచుయశోద। కునునందు
నకుమేలుఁగూర్చినస్వామి* కంసాదిరాత్రుసత్తుయముగౌరవ్య। హింసయుఁజేసి
యీయిలభారమడఁచి * సుచరిత్రువిదురుభీష్ముఁగుచేలుననఘు।ముచికుందమున
శ్రూరముఖులరక్షించి*నిరతంబుమిముఁగూడినీడచందమునఁ।జరియించుచున్నాఁ
డుచాలదేనీకు* అనినారదుఁడువల్కనట్లయౌననుచు।మునులెల్లఁబొగడిరంబుద
సమధ్వనుల* నాజటిస్తుతిఘోషముపుడుశేషాహి।రాజవక్త్రసహస్రరావంబుఁ
గడచె * ధర్మజుఁబూచియంతసనత్కుమారుఁ।డర్మిలిఁదగతమయందఱినమ*
శ్రీలుమించఁగగ్రహశ్రేణులనడుమ। బాలభానునిలీలభాసిల్లువాని*జనవంద్యు
గోవిందశర్మనుజూపి। యనియెనివ్వటురాజువారికిప్పసఖుఁడు* సకలగాథారహ

స్యవిమందుకృష్ణుఁ ముకురాస్యలకునిత్యమునువిష్ణుకథలె*యెఱిఁగింపుచుండునామె
మీఁతనిమహిమ। తెలిఁగిశ్రీహరిమాయలితనిచేవినఁగఁ*గలఁచిశ్వేతద్వీపధారు
ణినుండి।తొలిమిమైద్వారకకేతెంచిశౌరిఁ* గనుఁగొనియతనినత్కారంబువడసి।
వనజాతునీకేళివర్తనలెల్ల*గురుబుద్ధిఁగథలుగాగోవిందశర్మ।విరచించియిచ్చోట
వినికిసేయునట*అవివినవలసిమేమరుగుదెంచితిమి। వివరింపుమనిపల్క వేయన్న
నగుచు* గోవిఁదశర్మఁగన్గొనివెన్నుఁడనియె। నీవుసౌహార్దంబునిలిపినామీఁద*
దెలిపినకథలుమాత్ప్రియబంధుఁడైన। యలధర్మపుత్రునియాస్థానమునను* వచి
యింపఁదగునేఁడువ్యాసులుదానుఁ। బ్రచురమదీయప్రభావప్రశస్తి* గావించి
హరిమాయగణియింపుడనిన।నావిశ్వహితుఁడేమొయానతిచ్చుటకుఁ*బూనినా
ఁడాధర్మపుత్రునికడకు। నీసలుగురితోడనేగియారాజు* వేడినయర్థముల్ వివరిం
పుమనిన। నీడకుఁజనుదెంచెనితఁడుమాతోడ*నచ్చక్రివివరించినటులనెయున్న।
దిచ్చటియారంభమిదియంతయింత*నానాచరాచరాంతర్యామికెటుఁగ। రానిది
కలదెసంప్రార్థింపుమితని * వినవలసినయవివేడ్కతోనడిగి। వినుమనిననజాత
విద్వేషియర్గి*యతిక్ష్వాగ్రగుఁడైనిననిశౌరికరుణ।మతినెంచిపులకించిమానుల
కెల్ల* నంజలిఁజేసివ్యాసానుజ్ఞవడసి। కంజాతుసఖునెమ్మొగముఁజూచిపలికె*
వటుసులాలంకారవరగభోదారపటుతరవ్యాహారపావనాచార * మాకునీవు
మురారిపార్శ్వయసంతె। నీకథఁదోలుతవిన్పింపఁగావలయు* శౌరిదక్కఁగఁబారి
జాతమాల్యంబు।ధారుణినితరుండుధరియింపలేఁడు * యిదినీకుధరియింపనెటువ
లెనొనవె।నదియును వివరింపుమనిననవ్వటుఁడు*సంతసమందియజ్ఞసపాలమాలి।
యంతరంగంబుననాశ్చర్యమొంద* నామునీంద్రులకెల్లనంజలిఁజేసి। కోమల
శృంగారగోపికాజార*మురళిప్రజాతసమ్మోహనగీత। సరసప్రబంధసుస్వరము

—* గోవిందశర్మ తనకుఁ బారిజాతపుష్పహారము గలిగినవిధము ధర్మజునకుఁ దెలుపుట. *—

నఁబలికె * ననఘసందీపనియనుబుధుఁ డొకఁడు । దనరుశ్రీరామమాధవులకుగు
రుఁడు* ఆనుమహాభాగునియగ్రనందనుఁడు।దామోదరహితుండుధర్మశీలుండు*
ఆధర్మశీలునియాత్మసంభవుఁడు।సాధుసేవకుఁడునాజననకాలమున* నారాయ
ణుండునువినఁగనాకాశ।భారతియీఘట్టుబాలుండుసకల * వేదవేదాంగకోవి
దుఁడునుసత్య।వాదియత్యాశ్రమవర్ణనీయుండు* గోవిందమిత్రుండుగోవిందశ
ర్మ।నావెలయునటంచునవ్యోక్తిఁబలికెఁ* బలికిపట్లననేనుబ్రహ్మచర్యమున।వెల
యుచుఁజదివితివేదశాస్త్రములు* నలినపత్రాక్షునినగరనేప్రాప్తు। వెలమిమైవ
ర్తింతునింపుగానతని* పువ్వారుబోండ్లకుఁబ్రౌఢవాక్కలకు।నవ్విభుకథలునేర్ప
లరఁదెల్పుదును* నాకథయిదినాకునాకమాల్యంబు। సేకూరినవిధంబుసెప్పెదవి
నుము* సత్యభామకుఁబారిజాతంబుతొలుత । నత్యంతసంప్రీతిహరియిచ్చియుం
డి*ఆరామహృదయాబ్జమారయవేఁడి।శ్రీరుక్మిణీముఖ్యశృంగారవతుల* ప్రమ

దవనంబులఁ బారిజాతములు। సముబ్బి నెండొందుసవరొందనువిచి* పాటించి శోభ
లీలఁ బడియుండు పేలు। నూటయెన్మండ్రు కేంతలో విచిత్రముగ* నన్నిరూపులు దా
ల్చియుండ నలఁగలసి। యెన్నగాని విలాసమెనసి క్రీడించె* నరవిందలోచన లందఱు
న్వాండు। తెలియఁగ శౌరి నాయింట నేయెపుడు * నున్నాఁడు నాయండ యునిచె
మోహంబున నెన్నుచున్నించు నానాథుఁ డటంచు* ననురక్తి వహియింప నలరారు
చున్న। ననవిల్తు తండ్రి యనంతరూపముల* దక్షిణనాయకత్వముఁ జెందియాప్పు।
గాత్రులం డెల్లనేకాకారమైన* మానసవాక్కర్మముల యసద్విలాసములు మూని మెలం

——* సత్యభామ శ్రీకృష్ణదేవునిఁ గూడి క్రీడించుట. *——

గీఁగా నొకదివసమున* నాసత్యనవగాథయావనమదము। భాసిల్లఁ ఘనచంద్రసా
నావదాత* కలధౌతసౌధముక్తారత్నయుగ్మ। కలితమంటపకేళికాడోలికాగ్ర* స
ముదారసుమవారశయ్యాంతరమున। రమణుని మేకొని రమియించుచుండి* తన
లోఁదలంచె నీతం డెనాకేళి। కనుమోలుఁ డని ప్రియుండని విలాసమునఁ* దలఁచినె
న్నదినన్మదము వెంచియట్టి। దిలకించి పులకించి దెగడుచునగుచుఁ* గలుషించుచు
నువిగి కాఁగిటఁ గోరి। కలుమించ వనమాలిఁ గదియించె నీల* కబరీభరోద్గళత్కల్ప
ప్రసూననిబిడసవాసనల్నెలి వెలివిసర* నీరీతిహితకేళి నెనసితత్సాఖ్య। పారవశ్య
ముఁ జెందిభామాలలామ* చయ్యన నస్వాపు శయ్యఁ దాడిగ్గి। పయ్యెద చెఱఁగున
న్సలఁ జేరియాడఁ* గచభరం బరజారఘనమందహాస। రుచిమీఱ నేత్రసరోజకోణ
ములఁ* బాటలమ్యతి దేరభవ్యహర్మ్యములు। నాఁటినక్రొన్నెలన్నవరక్తులాఱ* మొ
లక కెంపుల కావి మోపి రాజింపఁ। జిలుపచెమ్మటలు క్రొంజెక్కులమించ* నడుగు
లుదొట్రిల్లి నలసయానమునఁ। బడకయిల్వెడలి యప్పుడఁటివాకిటికి* హరిఁగూడి
క్రీడమైనరుదెంచి యొమటి। సురుచిరాంబుజవనిసురభిళపవన* వాసనావాసభా
స్వరతరకేళి। కాసారమఁట జేరి ఘర్మంబు లెడయ* మజ్జనం బడరించి మడుఁగులుగ
ట్టి। యజ్జనార్దనుతోఁ దనంతిక స్ఫురిత* పారిజాతాంచితప్రసవమాలికలు। దార
భూషణలీలకనరధరించి* పుప్పొడియలఁది మెప్పుగమధురసముఁ। దప్పక గ్రోలి మో
దంబునఁ దేలి* నవచంద్రకాంతరత్నవితర్దిఁ జెంద। పువుపాన్పునందు సొంపునఁ
గూరుచుండి * శరదిందుచంద్రికా శైత్యసంపాది। మరువంపురములు పుల్మగు
మీఁద వ్రాలసి * సురత ఖేదముఁ దీర్పఁ జొక్కుచునుండి। యరుణ బింబాధరి
యమ్మహాదేవి * దలఁచె నెమ్మనమునఁ దనుఁగూడి యొపుడు। నలువొందు
చున్నాఁడు నామనోహరుఁడు * ఆరుక్మిణీకాంత యాదియౌసవతు। లే
రీతినున్నారొ యీతనిఁ బాసి * చేతోజతాపంబు చేవాగి విధముఁ। జాతము
గాకంచు సొగసు లేనగవు * మొగమున నెలకొని మొలకలెత్తంగ। ఖగయా
నుఁడును జూడఁగా రాబు చెలులు * సన్నలఁ బారిజాతంపు విరులు। గొన్నియే
ర్చి ప్రియానఁ గోయించియుంమ* విలసిల్లు విరులు వేర్వేర నేర్పరచి। పలుకొత్తుచు*గ

రాలతట్టు లఁదగిన * గొలఁది వెట్టించి మక్కువ చెలి నొకతెఁ। దిలకించి హరి నెమ్మదిని
నవ్వుచుండ * నీవిరుల్గొనిపోయి యిపుడె రుక్మిణికి। నీవు కడంకతో నిచ్చి యాయుం
టి * భావంబుఁ జేష్టవ్యాపారంబుఁ దెలిసి। రావేగ ననిపల్క రాజసం బెసఁగ * సుక
తకులాభిని స్తుతితగర్వంబు। హరు మైననిండు పాయంపు గర్వంబుఁ * దరుణీమనో
జసౌందర్యగర్వంబు। హరి మెప్పు డెడఁబాయఁడనెడు గర్వంబు * ననుపమానరతవి
హారగర్వంబుఁ। దనసాటి సతులలోఁ దనకు సాఁగుటకు * సుప్రాంశుసత్యాధరా

—— * సత్యభామరుక్మిణీప్రముఖులకుఁ బారిజాతపుష్పంబులు పంపుట. * ——

జాక్షియు మటుఁ। దప్పక గనుఁగొని జనరిరచ్చైలులు * అప్రదట్లు విజయమాల్యంబుల
ర్పించు। నెపమున నలరుక్మిణీప్రముఖులకుఁ * దనరాజసంబును దయితునిఁ గూడి।
యనయంబుఁ దానేలు నతనుసామ్రాజ్య * వైభవంబును సరివనితలకెల్ల। నాభంగి
హృదయశల్యంబయి యుండ * వలెనని కాదె యివ్వని తపంచెనని। దెలిసి మానసము
నదీనసంబునను * ఆమె చూపిన పాత్రనలరి పుచ్చుకొని। హేమాంగి రుక్మిణీయుం
టికిఁ జనియెఁ * దక్కిన చెలువలునైన ప్రసూన। భాక్కింజరాగసత్పాత్రలందుకొ
ని * జాంబవతీముఖ్యజలజగంధులగృ। హంబుల కేగిరి యలరులిచ్చుటను * మును పు
గా నేగిన ముదిత వైదర్భి। కనకశిల్పోజ్జ్వలాగారంబుఁ జేరి * యారామకేళీగృహ
ముఁ జొరఁబోవ। ద్వారపాలాంగన ద్వారదేశమున * నడ్డమై సఖి యిచ్చట నిలుమనో
యింతి। వొడ్డగర్వమున నన్ద్రోసి లోపలికి * నరిగెద వేమి యేకాంతంబునందు। హరి
యుఁ బట్టపుదేవియుం గజకేళి * సారువు గాఁదమలోకి మైయున్నవారు సౌరవచ్చు
నేనీకు సౌలవకి వ్వేళ * నిప్పొరు లెక్కడి వెవ్వరు పనిచి। రెవ్వరి దానవీ వెలిగింపుమాస
న * నల్లన నగుచు నయ్యబ్జాక్షి వలికెఁ। జెల్లన న్నెఱుఁగవే చిగురాకుబోఁడి * యివ్వి
రు లివ్వారి జేతుఁ ఖునగర। నెవ్వారికిఁ గలవు యెఱుఁగవో నీవు * లేని గొకతమ్ముఁ గ
ల్పించి యెవ్వారి। దానవీ పువ్వు లేతరుణి వంచెనని * తడవక నిరసింపఁదగున టెనీ
కు। జవరాలవకట ముజ్జగము లెఱుంగఁ * బారిజాతము దేవపతి నందనంబుఁ। జార
వట్టించి యీ తఱిఁ నిక్కిఁ దెచ్చి * వీరపత్నియనంగ విఖ్యాతిఁ గన్న। చారుముఖి సాత్రిస
త్యకుఁ దక్క * నితరకాంతలకబ్బు నేయసిగర్వ। గతిదోఁపఁ బలుక నక్కలకంఠకంఠి *
చెలి యనవ్వుదొలఁక నచ్చెలి యక్కలనియెఁ। దరలాక్షి పారిజాతం బేమి భ్రాంతి * యిన్న
లి నాతులయింటింటి వనులు। నున్న వెన్నఁడుఁ జూడవో కానిసీవు * ముడుతురివ్వారు
లుగ్రొమ్ముపులమానగరి। యుడిగింపు చెలుల త్తరూత్తమంబోసఁగ * ననవిన్నయు
ప్పులుకలుకవహించి। యును నవ్వులుగా నదినిరసించి * యందలకేమె వారోయ
క్కయికుక్కుసుమ। సందోహమిపు సుమాసత్యావధూటి * పని చెమీ రుక్మిణి పద్మాక్షి
కొసఁగఁ। జని యెదలోనికిఁ జననిమ్ము నాఁగ * వారి సంవాదంబు వరుస నాలించి। యా
రుక్మిణీకాంతయని పెనంచొక్క * సంచారికామణి సరగనే తెంచి। పంచబాణునిఁ
గన్న పద్మాయతాక్షి * యానతీయ తెవ్వరమ్మని కేలు వట్టి। దానిఁ దోఁగొని పోయెఁ జ

దనంతరమున* సుమనోవినిర్మితశోభితహర్మ్యసమధికపూర్ణేందుచంద్రికాన్వి
చ్చ* తతవజ్రఖచితవితర్దిపైఁబొంక। పరచిన నిగురాకుపానుపుమీఁద* వేడుక రుక్మి
ణీవిమలాంగితోడఁ। గూడి రతిక్రీడఁ గోరికఁ దీర* సవరించి తత్కేళిఁ జాలించి శౌరి। వి
పులపానుపుడించఁ జిన్నికొనలయు* నంకుశ నిర్భిన్న హస్తికుంభములు। పొంకంబు
ననఖాంకములగుబ్బలమరఁ* గీరంబు సాయిపోఁకినబింబఫలము। దారిదంతక్షతా
ధరదళంబొనరఁ* బరగ నెత్తుటఁదోఁగుబాణంబులట్లు। గరవాడి గెంజాయకన్ను
లింపొసఁగ* సరిదివేఁటలతుదినటఁజిక్కువడిన। సురసురులనఁగురుల్మలసి దిక్కోల
యఁ* గేళిమై వెడలి నిర్ఝికలోనడిగ్గి। బాళిమజ్జనమాడి పసిఁడిమేల్పట్లు* ధరియించి
దత్తటాంతర పారిజాత। సరళప్రసూనభూషణములు దాల్చి * పుష్పాడిమైనించి
పూదేనెద్రావి। యప్పారిజాతదివ్యమ్మంటపమున * నలరుపానుపుమీఁద హరి
తోఁ గూడి। యబంతమంజులపవనాంకురంబడఁప* నానందలహరి నోలాడుచు
నుండె। నానీటునముఁరారి నక్కడక్కడను* గలసియాయాయింగ్లకామినులెల్ల। న
లరుచుండిరి దెల్పనరిదితన్మహిమ* యివ్విధంబున శౌరి నింపుతోఁ గూడి। యవ్విదర్భ
కుమారియంతరంగమున* నాకును దేవవనద్రుమంబొసఁగి। నాకడఁబాయక సా
ధుఁడుండుటకు * వంతఁగుంచుచు సత్యవగవకయున్న। అంతయునిఁకఁ జూతమను
చుఁజింతించి* సరిమీఱి మందహాసవిలాస చారు। తరముఖాంభోజమైతనచెంతను
న్న* రొక్క ప్రౌఢవయస్యనొయ్యనఁ బిలిచి। చక్కనియలపారిజాతమంజరులు*
గొన్నిఁగోయించి యొక్కవగ నేర్పరచి। చూచున్నపళ్లెరములో నొప్పఁబెట్టించి*
యాపూలు వేగ మేయిపుడె కొంపోయి। యావలయునటంచు నేకాన్తముగను* మా
కునొక్కటి వేల్పునూకుమా కృష్ణుఁ। డెక్కడనుండి యోయిటఁ దెచ్చినాఁడు* ఆవ్రా
నివిరులివియతిసుగంధములు। లేనరోయివియెందు లేవని చెప్పి* చనుదెమ్మనుచుఁ బ
ల్కు సమయంబుఁ జూచి। తనకిదిమాఁటాడఁ దటియని సత్య* చెలితాయఁబోయి ద
ర్శించెరుక్మిణిని। నలిననాభునిఁగూడి నవకాంతిమహిమఁ* బారిజాతము క్రిందఁ భా
సిల్లుదానిఁ। దారుణ్యలక్ష్మి చేఁ దలకొత్తుదానిఁ * బరిపూర్ణచంద్రబింబనిభానన
మునఁ। జెలువప్పలొలయించి చెన్నొందుదాని* సురుచిరతనువుచే శోభిల్లుదాని।
మురిపెంపుగర్వంబు మొనసినదానిఁ* గనుఁగొని వెరగందికాంచనాంబరునిఁ। గని
యారయి చటికేగతి వచ్చినాఁడో* యీమాయలాఁడప్పుడే యీమిటారి। కాను
తంత్రంబునగరగించినాఁడు* బాపురే మాయింటి పారిజాతమున। కీపొలుపము లే
దిదెన్నఁడు దెచ్చె* యిచ్చెనో మా సత్య యొఱుఁగక యుండ। నచ్చటఁ ద్వారపాలాం
గనయిపుడు। ఆడినమాట సత్యంబుగా నొప్పు* వేడుకఁదానుని ట్లాలఁదిమాసఖ
కిఁ। బారిజాతంబులంపఁగనున్నదే మొ* తెలిసదూతిక చెవినే మొవలికె। నేను దెచ్చి
నవిరులివిగొంకొన్ము సుము। నీ వెలంతుకకిప్పు తెచ్చుట వేఁలా* యీయకవిడిగొనియె
గుణమేలా। రొయ్యాదిగావింతునియ్యభావమున* నిచ్చితి నేనిమాకీవిరుల్లే వొ। దె

చ్చితివేల్పని డగడ నేనియును * అగ్గలంబుగ నాతియామీఁకరించిన। నెగ్గుమాసఖి
పెట్టుఁగాన * నదియును గొడవయేయని విచారించి। మదిసందియమును ముంచవల
యునూహించి * బహుకాలములు రాజపత్నులయొద్ద। పెంపొందిప్రౌఢను వెలసి
నదగాటఁ * దెచ్చినయట్లని ద్వేషికీపువ్వు। విచ్చిపోవుటయెపోయిటఁ గర్జసేనుచుఁ *
దానిశ్చయించియాత్మకడంకచెడక।యానాతిముందరనప్పువ్వులునిచ * మీరు
మానసత్యపంపినవని పలుక।నాకంజలోచనయాత్మ లజ్జించి * కుసుమాస్త్రగురునకె
క్కొ త్రిప్పెరుఁజూపి। హాసనాంకురముమించనప్పుడిట్లనియె * బిసరుహనయన నీప్రి
యురాలుసత్య।కుసుమమంజరులివి గోవంచెనిపుడు * లీలమైసురతకేళికిలంచమొ
సఁగఁ।బోలునీకనిఘూసు వ్రైడమనవ్వుచును * అదిచూడనవ్విరుల్ హరిమాళిఁమ
రిమొ।సుస్పృశాఖిగతరాగసూత్రంబుబెరయ * నాలీలరుక్మిణియవ్విరుల్ శౌరి।
మాళినిముడిచియాత్మవయస్యచేతఁ * బువ్వులంపుటమానినోడమెడ్డుగినుకనవ్వి
రుల్సత్యావయస్యపల్లెమునఁ * బెట్టించిదానికప్పెరఁటికల్పకముఁ।జుట్టనవ్రేలను
జూపియిట్లనియెఁ * జెలువయీచెట్టుమీచెట్టుతో సాటి।కలదియా నోకాదొకడుఁ
జక్కఁజూడు * మించులతాప్రమీయింటిపూదండ।లందఁ జూడమటన్నదనుమాపె
తోడ * నవిపిసుకొన్నవనమ్మాటసహృదయ। మునవాఁడిగసిక్తమైమానుమిడిగాఁ
డఁ * గనలునవెడనవ్వుగదురమర్మముగ।ననియెశౌరియుఁజెలులండఱువినఁగ * నల
వునవలనరకాసురుఁ గెలిచి। విలసిల్లు విఖ్యాతవీరసంపదలఁ * బురుహూత పు
రిఁజొచ్చి భువనంబులెల్ల। నెఱుఁగ సత్రాజిత్తి యింపుతోఁ దెచ్చి * భవ
నసీమను బెంపు పారిజాతంబు। యువతిమీయింటిలో నున్నచెట్టునను * వె
నగాకపోయెనే నేలనిన్ననఁగ। నణిపించు మగవైరి ననవలెగాక * యెన్ని
సల్లుప్వన్నె నెంతఁగావించె। నన్నియు లెస్సలౌనలసత్యబాలఁ * బడినపుడీవ
గల్పచరింపకున్నె। నుడువులేలిపుడని నూల్కొనునల్కఁ * గేరడంబులనురుక్మిణి
మాలనాడి। వాత్రిజాత్మునినెఱవాడితనానఁ * బంతముల్పలికియీభవ్యపుష్ప
ములె।యింటికిసాక్షిగానిడియీడఁగలుగు * వృత్తాంతమంతయు వినుపించిమీఁద।
హత్తుకదగినకార్యంబుసేయింతుఁ * గాకనిమఅలిశీఘ్రముగనేతెంచె। నాకాల
మువసత్యపోసాంకురములు * తరుచుగానిగుడమందరధరునురము।సుధుమరోమా
ధరముల గ్రుచ్చుచునతని * తొడమీఁదఁగూర్చుండితొయ్యలిపోయి। [illegible] నే
లక్షొనడసైనచ్చోట * నారుక్మిణీసతిమాఁటిఁబాసివిరహ। ఘోరానలమునఁదాపముఁ
బొందుచునికిఁ * దలిగాక మసలినదారిగాన్పించె। విరులిచ్చిగాకున్న వేగరాకు
న్నె * అనివితర్కించునయ్యవసరంబునను। నసువుకంపింపఁజిత్తముమత్తలింపఁ *
జిన్నవోయిమొగంబు చెలువంబుడింపఁ।గన్నులరాగంబుకడునావరింపఁ * గడతే
నిశ్వాసవిరాగముగానుపింపఁ। ఉడుకుచుక [illegible] తోవచ్చి * తొడమీఁదన
త్యావధూటినుంచుకొని।యెడ [illegible] ప్రియమునరింపారుచు [illegible] * హరిగాంచిమున

మున నాశ్చర్యమందె। కరిరాజవరదుఁ డిక్కడికిని వారలె * నేఁడుఁ జనుదెంచెని
య్యారఁ ద్రజాల మేదొక నేర్చెనోయిది విభ్రమమనుచు * నడుగులు దడఁబడనవ్వ
ధూవరుల। కడకు డాయుఁగ వచ్చి కరము పల్లీరము * నెమటను బెట్టిమ ఱిమియు ననసె।
చెవరిన చందానఁ బెలుకురియువల * నిలిచియాక్షింపుచుని వ్వె యనున్న। కలికి వైవ
ర్ణ్యంబుఁగని సత్యవలికెఁ * బడఁతి నీవె యపడి భ్రమసి చూచెదవు। తడసితివది గాక
ధైర్యంబుఁ దొలంగి * కలఁగియున్నావు మొగంబును మొదటి। చెలువంబుఁ బెడఁబా
సి చిన్నవోయినది * యీవింతవగఁ జెంద నేమి యీవింత। పువ్వు లెక్కడివి దేవువు
బోఁడి సెప్పఁ * మనవు మనదివలెక్క నమ్మనీ కెపుడుఁ। జనువిచ్చి ప్రియునట్ల సప్తదాం
భోధిఁ * దేలించుచున్న నీ దేవుని నడుగు। వాలాయమిది పినవల సతి వేని * ననిపతి చెం
గట నదిదెప్ప నోడి। చనియెఁ జంపకగంధి సత్య యంతలకు * వెఱగందియట నేమి
వింతవుట్టినదో। తెరవ లేకున్న నీతీరుననను * తెలిసెదనని తన దేవుని మోముఁ గ
లుషించి నెఱి నోరఁ గాఁ జూచి యదుగ * వలయునంచు నలంచివజలు కోపమున। న
లవడనమగఁ గఁ దగనితలఁచి * కంజరాగము దారిఁ గన్నులు మెఱయఁ। గంజాతము
డెందమున కందికుందఁ గను * మంజీర మేఖలా మణికంకణాది। సంజాతఝుణఝుణం
ఝుణనినాదములు * మంజుతరంబులై స్మగధనుర్ఘృంగ। సింజినీరవముల చెలువం
బు వెంప * నుదరి పాటునఁ దసంకోపపరిసుండి। పటటున లేచి సుబ్బలభారమునను * గు
రునితంబంబు వ్రేఁగున నమంద భావ। భరితమై నడదొట్రుపాటు వహింప * నిలునిలు
మని బాసనలు పుచుఁ గదిసి। గలఁగె మబుద్ధిఁ దక్కరముఁ దెమల్చి * యొక్క మణిస్తం
భ మొరసి నిల్పుండి। యక్కడివిధమేమి యనియడిగినను * దనకిన్నవిధ మెల్లఁ దాఁప
కనదియు। వినుపించి మఱల నవ్వెలఁది కిట్లనియె * హరియును నీవు నెయ్యమునని చ్చ
టనిర వ్రెందఁ గనుఁగొంటి హృదయాబ్జము లర * నచ్చోటఁ గంటి మోహము నరుక్మిణి
యు। నిచ్చ క్రియం గూడియేక మై యలర * నచటి కెట్లరిగె నోయటఁ బాసి యెటుల।
నిచటికి వచ్చెనో యెటుఁగరాదమ్మ * యీ వెయ్యెటుంగుమ పీకృష్ణమాయ। లేవఁబు
ట్టింపరానిదియ థార్థంబు * నీకంటె నీటును నెరరాజసంబు। నీకంటె స్మరగాజ్యాని
ర్వాహకళయుఁ * దులకింపఁ బ్రాణేశుతోడ మీఁదనున్న। దెలనాగరుక్మిణియించువి
లాకని * బాయనిరతి లీలభాగ్యమీ సతి దె। కాయనిదోఁ చెనక్కలికిఁ గన్నపుడు * ప
మనిన మోహవీమాయ కాని। దాము న్నపారిజాతంబు నీకొసఁగె * లోలుఁడై యిప్పు
డాలోలాక్షి కొసఁగె। చాలి మిక్కుటమా పేపైము రారికిని * ఆవిలాసిని నీకునని
చినకమ్మ। పూవుల వలపు నీ పూవుల వలపుఁ * బూని వహరిఁ జూడు పొలఁతి నన్నమ్మ।
వేని వేఱొక చెలి నిపుడంపి వినుము * అనిపలుకుచు నుండ నలరులు గొనుచుఁ। జనినన
చ్చెలులెల్లఁ జనుదెంచి మరల * నాసఖి తెల్పిన యట్ల నెదెల్ప। నీసురోసము నెదఁ
చికొట్టిలంగఁ * గ్రాఁగిన యుదిరి బంగారు సలాక। బాగున మేను దాపజ్వాలి నుదు
కఁ * గన్నుల బలుగెంపు గడలుకొనంగ। నన్నెలంతుకకంతు నసలబాణంబు * చెలు

ప్రసవమణియొక చెంతకు వచ్చి। బాలఁతులు సుమపాత్రములు పూనికొలువ ✱ వనదే
వతాక్రాంత వాసంతలక్ష్మి। యనననటువలె వచ్చి హరిప్రేమలనిలిచె ✱ దాలిమిమ్మా
లక్షేదమున నేడ్చుచును। గాలి కే నెలదీఁగెగతి మేను వడఁక ✱ నీరెలుఁగున తనయిం
పెల్లఁ బాసి। వేరని వాఁడువ్వాని నవీన భంగిఁ ✱ బలుకులు దడవడఁ బలికెనిట్లనుచు ✱

——✱ సత్యభామ శ్రీకృష్ణునిదూరుట. ✱——

నలినాక్షు భళిని న్నెనమ్మఁగా వచ్చు ✱ నాకునీ పెద్దతనంబుఁ గల్పించి। లోకులు సత్యా
విలోలుండనంగ ✱ నను గారవించి మున్నఁ బారిజాత। మనిమిషపతిఁ గెల్చి యొద్ధి నిచ్చి
తివి ✱ యానాఁటి మేలాదయావిశేషంబు నా నెనరు నేఁటికల పెద్దదేవి ✱ పాలు సే
సితి వెయభ్యాసంబు సేయఁ। బోలు వశ్యంబులాపు వ్వారు బోఁడి ✱ పారిజాతము స
త్యభామయుద్యాన। ధారుణీస్థలిఁ గానిపక్కి నయిండ్లఁ ✱ గలుఁగదనంగఁ గల్గఁగఁ జే
సినావె। యొలమినీ పొలఁతులయిండ్ల యందెల్ల ✱ సవతులకును బారిజాతంబు కమ్మ।
పువులంపు సత్యకిప్పుడు బదులుగను ✱ వారలాపువులంపు వారలిం మలకు। కూఁతు నే
టికి నిన్నుదోసమూరకయె ✱ యీచెట్టు మాయింట నేల గొంపోయి। యిచ్చి వచ్చిన
కొమ్మకిమ్ములంచముగ ✱ ననిసపత్నీ విషయవిషాదరోష। మునశంకమానియామును గు
దలమిన్న ✱ వెగటుననవ్వి రువ్వెన్నుని మీఁద। విసుపారఁ బోయించి తెగువవహించి
చపలభావమునఁ దత్సన్నిధి నిలువ। కప్పుడే గెనిజ కేళికాగారమునకు ✱ నేగుటఁ జూచి
యయ్యిందిరావిభుఁడు। వేగంబె లేచియవ్వేలఁదులందఱును ✱ అవ్వలివ్వలఁ బోవన
లఁతి నవ్వెసఁగ। రవ్వదోటికిఁ జేరరావేయటంచుఁ ✱ గూడమట్టిపయింటకొంగుఁ బ
ట్టినను। వీడఁ దట్టుచుఁ బట్టు విడిపించుకొనఁగఁ ✱ భ్రమణ వేగముఁ జూపి పైవల్వఁ జా
ర్చి। గమకించి లోనికి గ్రక్కున నేగి ✱ లసితకవాటార్గళము బిగియించి। వసనంబు వే
ఱొంటు వదిగ ధరించి ✱ కలువపూసెజ్జపైఁ గాయంబు వైచి। యలయుచు సొలయుచు
నసురుసురనుచుఁ ✱ బొరలుచు ఘూర్ణిల్ల భోగిపగిదిఁ। దెరలుచునుండెనద్దేవుఁడంత
టను ✱ ఒడుపు దప్పిన నాడనుండక మగుడి। యడరెడు పెనుగిర్వల్లన బాహ్య ✱ మం
టపంబున సూనమహనీయశయ్య। నొంటిగా శయనించియు దితరీతులను ✱ ఆవిలా
సినివయస్యలెయాడిగములు। గావింపఁ దతోర్ధ పగతిమాన్పుకొఁటకు ✱ వెరవరిత
నమునవిట రాజరాయః। డిరవొంది పక్కినయింతులయిండ్ల ✱ ననురక్తిబహురూ
పుఁడై క్రీడసలుపు। చును నాఁట రేయట్టిసొబగునఁ గడపి ✱ మఱునాఁడు తనమహా
మాయావిలాస। పరిచితానేకరూపములుజ్జగించి ✱ యారకనచ్చోట మొకరుఁడై
యుండె। నారీతి నేపినిహరిఁ జేరఁబోయి ✱ యమ్మహాపురుషుని యానృతిపడసి। కొ
మ్మనెమ్మది యెఱుఁగుటకుఁ దానిడిన ✱ మాయావిధానంబు మందహాసమున। నాయె
డఁగ్రపనుంచి నాశ్చాతిచ్చి ✱ యావేదవోక లక్షీసువహింపఁ। గావలసనుచుమా హ్యా
తబోధించి ✱ శాంతిఁ బూన్పుముకోపశాంతిగావింపు। మింతకునీ వెతా కెవ్వరున్నా
రు ✱ పొమ్మన్నయమ్మహాత్మునియాజ్ఞ సూత్ర। కమ్మనవిడికోపకలుషత్వమాని ✱ యె

ష్వకుమారుఁ బ్రాణేశునటంచు । ముప్పిరిగొను మోహమున ననున్న సత్య * భాను
చెంగటి కర్హ్యాభంగి నేఁబోయి । యామె మన్నించి హేమాసనంబునను * నన్నుంచి తన
వృత్తాంతంబెల్లఁ దెలుప । నన్నియు నేవినియాపలయూఁచి * యవ్వెన లాంగి ముఖాబ్జం
బు జూచి । నవ్విన వెలఁగందినాతోడ నన్నియే * నోయి కుమారవరయోగరాశి నవ్యత ।
మోయన నీనగవు జ్వలంబగుచు * నాతలంపున కనవంత ప్రసాద । హేతువై యొక
సౌఖ్యమొసఁగింపఁదోఁచె * నదియేమి నీయభిప్రాయంబుఁ దెలుపఁ । గదవోయి యి
నిననాగారాబుతల్లి * యీయఖిలంబు నీహృదయేశు కపట । మాయావిలాస సం
పజ్జనితంబు * ప్రతిమందిరోజ్జాత పారిజాతోప । గతులును బహురూపకత్వ సంస్థితు
లు * హరియింద్రజాలంబు లస్మీహృదయ । సరసిజ స్థితి దైర్య సామగ్రి జాడ । స
మకట్టి వదిగాని సత్యంబు గాను । భ్రమయ నేమిటికి నిపడఁ దుబవలన * కసలక నది
పరామరసింపఁ జేసె । వెసఁగల్లఁగావించి వెండియు నంటిఁ * దెలిగంటి నిను వంటి ధీర
నాయికకుఁ । జలియింపఁదగునె నీస్వామిలీలలకుఁ * దొల్లి శ్రీలక్ష్మియు దృహిణుండు
శివుఁడు । నల్లి శ్రీహరిమాయలరయంగ లేక * భ్రమసి చరించిరప్పావనకథలు । ప్రను
మొప్పవినుము నేగణియింతు ననుమ * నవిమొల్లఁ జెప్పిన నచ్చెరువంది । సవతు లేని
వినీతి శౌరిసన్నిధికిఁ * జని మొక్కి ప్రణయ భాస్వర విలాసములఁ । దను నాతఁడల
రింపఁ గరుణి హర్షించి * యాత్రయీమయమూర్తియను మతిననుఁ । బుత్రుఁగాఁ
జూచి యీపూర్వ దండయిచ్చె * నాటనుండియు నీనినాకంఠసీమఁ । జొటించి ధరియిం
తుఁ బార్థివోత్తంస * అనుచు గోవింద శర్మాఖ్యుండు ధర్మ । జునకుఁ దెల్పెనటంచు శుక
యోగిరాజు * ఆరాజునకుఁ దెల్పె నతఁడటమీఁద । నేరీతిఁ గథలానతిచ్చె నవ్వటుఁ
డు * ఆనృపాలకుఁడేమియడిగిన వెల్ల । నానతియియ్యవె యని యడుగుటయు *
వనిశుభాకృతి పేరనలికృతి పేర । ఘనమతి పేర సంగతనుతి పేర * వరధాము పేరఁ
బావన నాము పేర । శరహారి పేర నాశరవైరి పేరఁ * గమలాప్తు పేర సంగరజిత్తు
పేర । శమశాలి పేర భాస్వర కేళి పేర * నఘశోషు పేర సత్యవిభూషు పేర । రఘురా
ము పేరఁ గ్వారవిరాము పేర * నంకితంబుగఁ దత్కృతాత్మసంప్రాప్త । సంకలితకవి
త్వసారస్యరాశి * ఘనతేజుఁడప్పనాగ్రణి తనూజుండు । మనుజపశ్రీపోలు మాదన
గోపాలు * మనసుననిడి విష్ణుమాయావిలాస । మును మాచయూత్తరకాండము నుగ్ర
తు ల్సేసి * రాజిల్లు శ్రీపాపరాజసోదరుఁడు । రాజీవలోచనారతి రాజమూర్తి * సర
సమాగర్వాబ్ధి నవ్యకల్పకము । సరసవిద్వత్కవిజనశరణ్యుండు * ప్రియమొప్పన
గ్రజాశ్రితకీర్తిఁ బ్రోచు । నయశాలి కంకంటి నారసింహుండు * సహజమాధు
ర్యంబు సత్కవుల్మెచ్చ । మహితవైఖరి హరిమాయావిలాస * కృతిద్విపదయొన
ర్పెనీ ప్రబంధమున । నతులితంబుగఁ బ్రథమాశ్వాసమయ్యె *

శ్రీకృష్ణార్పణమస్తు.

ద్వితీయాశ్వాసప్రారంభము.

శ్రీరఘువంశవారిధిపూర్ణసోమ। సారిమన*కామనయగుణోద్ధామ* వీరర
సోన్నద్రవిశ్వైకభద్ర। శ్రీరామభద్ర భూరిదయాసముద్ర*అవధరింపుము దేవ
యతివరేణ్యుండు। వివిధవేదాంతసద్విద్యాధికుండు * శుకమహాయోగియర్జును
పౌత్రుఁజూచి। ప్రకటవచోవిజృంభణ మొప్పఁబలికె*నీవిధంబునదనకిందిరావిభు
ని। దేవిసత్రాజిత్తిదివ్యపుష్పముల * దండ నొసంగుటఁదప్పక చెప్పి । వెండియున
ర్థరావిభువిలోకించి* గోవిందశర్మ శ్రీగోవిందపదజ। శైవలినిర్ఘోషసంపూర్తినని
యె*నాయమ్మసత్యము నాకర్ణనంబు। సేయుటఁజేసి విచిత్రముల్లురిత*లతికావి
భేదలీలాలవిత్రములు। నతిపవిత్రములునై యమరుశ్రీవిష్ణు*మాయావిలాసనిర్మ
లచరిత్రములు। నీయుక్తివినుము నేఁడెల్వేదనధిప * హరవిరించాదిదివ్యైకసే
వ్యంబుఁ। బరమంబు బహుశాస్త్రపటలసారంబుఁ*బ్రామాణికగ్రాహ్యపటిమా
స్పదంబు। భీమసంసారోగ్రపీడోపశమము*నిరవధికానందనియమంబుఁదనుజ।హ
రునిమాయారహస్యప్రపంచంబు * అకట-థలెల్ల నేననువొందఁగూర్చి। యొకట
కావ్యంబుగానొనరించినాఁడ*అదిభూమివిష్ణుమాయానాటకాఖ్యఁ। బొదలుచు
న్నదిసుమీ భూలోకనాథ*విశ్వవిశ్వంభరావిభుకిరీటాగ్ర।శశ్వదింద్రోపలాంచ
చ్చంచరీక * విసరోజ్జ్వలపదారవింద త్రిలోక।లసితాతిచిత్రకల్యాణచారిత్ర*
పాండుభూవరపుత్ర పటుపుణ్యగాత్ర। నిండు వేడుక నిమ్ముని శ్రేణిఁగూడి * విందు
పుగాక శ్రీవిష్ణునిమహిమ। లెంచ నుమానసుఁబోనీయక యనుచు * సభవారి కెల్ల

—* గోవిందశర్మ ధర్మరాజునకు విష్ణుదేవుండు లక్ష్మీదేవితోఁ బాచికలాడినకథఁ దెలుపుట. *—

హెచ్చరికఁగావించి। యభినవమధురోక్తినవ్వటుండనియె* బాగుగానమృతాబ్ధి
ఁబ్రభవించు నయ। రాగభార్గవనజశాత్రవబింబమనఁగ*మించుగుబ్బలిమీఁద
మహనీయకాంతి। మెంచమించిన ధాతుశృంగంబనంగ*నిండుకొలంకులోనిండా
రవిరిసి। దండియారక్తసంధ్యకపుష్పమనఁగ*సలలితస్ఫటికంపుసానఁబ్రోగిడిన।
కలితకుంకుమపంకకబళంబనంగఁ*బలుకప్పురపుకుప్ప బాగుగనొప్పు। వెలిదీవినడు
మనవీనసౌవర్ణ* దీపితబహువజ్రదివ్యమాణిక్య। గోపురంబమరు వైకుంఠపురం
బు*ఆదివ్యధామంబునందొకనాఁడు। శ్రీదేవితోఁగూడ శేషాహిశాయి*బహు
మనోహరమణివరఘృణిసహిత। మహితహాటకకుట్టిమస్ఫురద్వజ్ర * చంద్రశా
లోపరిస్థలి శారదాది। చంద్రాననామణుల్సరసఁగొల్వఁగను * సొంపుతోఁగొలు
వుండిజూదమాడుటకు। నింపువహించినయింగితంబెఱిఁగి* పగడంపుపలకవైభవ్య
రత్నములు। జగడంబుఁగులికెడుసారెలుపన్ని* కనకకీలితపాశకములతోఁదెచ్చి।
యునిచె వారలచెంత నొక దివ్యకాంత*జగదీశుఁడపుడు శ్రీసతిమోముఁజూచి। పగ
డసాలిదె దెచ్చెఁబడఁతినీచెలియ* ఆడెదవే యొకయాటనాతోడ। నోడినకౌస్తు

భంబొసఁగెద నేను* నీవు మాకోడిననీ శిరోరత్న।మీవలయు నటంచు నేర్పడఁబలి
కి*యిరువురు జయకాంక్షలెదలఁ గ్రిక్కిరియ।పరిలేని నేర్పులు చలములు వెరయఁ*
దగుపత్రస్తరికలును త్సాహములు మెరయఁ।బగడయిత్తిగడుగ పవిబారదచ్చి* తీవంచ
చౌవంచ తిగతొమ్మి సను చుఁ।గావలసిన యవికడఁగి కోరుచును* గిలుకలసారె లుగి
లుగిలుక్కు-మనఁగఁ।గలితకంకణములు ఘులుఘుల్లుమనఁగ* నాడిరి సొగటల నవ్వధూ
వరులు। వేడుకనవ్వేళ వెన్నుని గెలుపుఁ*గోరు భూసతి కల్మిగుబ్బెత గెలుపుఁ* గో
గుమురట గుంపుఁగూడి నెచ్చెలులు।ఇరువురి గెలుపు నూహించువాగ్దేవి* హరిమీ
ఁగననసుశక్య మెయిను నీళ।యడిగిన దాయంబు లందంగఁబడిన* వెడవిల్తు తండ్రి
లో వేడుకఁజెంద* దాయమొంటిన సారెఁదాఁకఁగాఁబడిన।నాయడముదలించి
యస్త్రాక్షిఁ బొడుచు* హెచ్చు దాయము లేమి నేగక సొగ్గు।వచ్చిన వెడనవ్వుఁ జత్రా
యుధుండు* తనయాటనయమయ్యెదగు పండు లెత్తు।కొనఁగ దాయము లేమిఁగు
వలాక్షిఁగనలు* ఆటసామొనరించు హరిపిక్కటింగి। బోఁటి తిరస్కారమున నాగ్ర
హించు* ధరణీతలేశసప్తవ్యసనములు।కొరగావు సాత్త్వికకోటికన్నిటికి* సద
సద్వివేకి మెచ్చఁగ నీమకీనుక।నొదవించు జూదమును తక్కుప్పతరము* స్వామిభృ
త్య న్యాయ సరణి మాయించు। వేమరు గురుశిష్య వృత్తులడంచుఁ* పితృపుత్రవా
త్సల్యభృతులుజ్జగించు।హితమిత్రబంధుల యెడ వైరముంచు*నన్నదమ్ముల సహో
ద్యలుదనౌన్నత్యు।హన్ననఖ్పనయంబు మాయఁగావించు*ధర్మంబు వోకార్చుఁద
లఁగించుఁగీర్తి।మర్మంబు భేదించు మను చుమాత్సరముఁ*బ్రాణహానిఘటించు బలుగి
న్కఁబెంచు।మానంబుఁ గూలించు మతిఁగలఁగించుఁ* గానజూదముకొలగాని దె
వ్వరికి।నైనఁబన్నిదమిడియాడఁగాఁజనదు* వినుమివ్విధంబున వెడవింటిజోదుఁ।
గసినయద్దంపతుల్గసలు దీపింపఁ*గేడింపకొండొరుల్ గెలుచు వేడుకల।నీడఁబోకా
డుచున్నెడఁగల్మిబోఁటి*యాటనయంబయియలవాటుసూఁటి।వాటుపందెమున
కువచ్చిన మెచ్చి*మేలు చెయ్యనెడునమ్మికసంతసించి।హాళిమైఁజేతివాఁ బగుటఁబా

——*విష్ణుదేవుఁడు లక్ష్మీదేవిని జూదంబున మోసపుచ్చుట.*——

చికలు*తావైచి పతి గెల్వఁదలఁచినఁ జూచి।యావేళఁదానాడు నాటగీడ్పడిన* న
వ్వుహోమాయావి యాత్మ లేనగవు।గ్రమ్మ నియ్యమృతసాగరరాజకన్య*హృదయ
మెల్లుండు నోయిటఁ జూతుననుచుఁ।బదపడి యొకమాయఁబన్నె నాలోన* నామ
హామహుని మాయావిభ్రమమున। నేమని దెల్పుదు నిందువంశేంద్ర*లేములువా
పెడు లేమపాచికలు।భూమినివైచినప్పుడె తొల్తనున్న* లెక్కలుచెడి వేరె లెక్క
లైతోఁచె।నక్కాంతయంచుల కాశ్చర్యమొంది* చేతిపందెము దప్పిచెల్లయి దేమి।
రీతి యొకడు విపరీతంబులయ్యెఁ* దొలుతటి లెక్కలిందులనని మోము। వెలవెలఁ
బోవనుద్యోగంబుఁజెంది* యలుకచేఁబాచికలఁ జేతఁజటిచెఁ।గలకల నవ్వె భూ
కాంతయంచులకు* భారతియేమియుఁబలుకకయుండెఁ। గూరిమిచెలులు సిగ్గునవి

న్నానైరి* పరిహాసకములాడెఁబద్మనాభుండు। దొరసానినుదిందానఁసుకితుకను
డికె* ధారుణీనాథజూదంబుననోడు। వారలనెమ్మోము వ్రాయరాదనెడు* మా
టనిక్కముగఁదామరఁగేరుకలిమి। బోఁటిముద్దుమొగంబుసోఁడిమిఁదొరఁగె* నీరీ
తిఁజిన్నఁబోయిపరాజయమునఁ। గూరినవగలనక్కొమ్మచింతిల్లి* చెక్కులుచెమ
రింపఁజెలువుండుసవతు। లొక్కటకేలయిచ్చుచుంటకుసోలసి* నర్మంబుఁగలఁచు
నమ్మాటలకులికి। ధర్మదేవతదూరిధైర్యంబుకొంతఁ* దెచ్చుకతానుమహాధీరయుఁ
గాన। నిచ్చవివేకించియిదియేమొయిపుడు* దాయంబుపడనికితంబనివిభుని। వే
యఁగానీకవేవేగఁబాచికలు* గైకొనిచూచిలెక్కలుతొంటివరుసఁ। గాకయానా
ల్గువంకలఁబ్రాణవిభుని* యాటకొపన్నిదంబయితనయాండ్ర। నాటకుఁగూడనియు
టులనైయున్న* యాలెక్కవీక్షించియద్భుతంబొంది। యానీలఁదిలకింపనీతోసి
మాయ* గానియెప్పటిరీతిగాదనితెలిసి। మానసంబచ్చోటనుర్షసుగ్నముగ* మొ

——* లక్ష్మీదేవి విష్ణుదేవునిఁదిరస్కరించిపలుకుట. *——

గమునవొకవింతమురువొప్పఁగటికి। నగవుచిగుర్కొననగుశౌరిఁజూచి* ఖగవాహ
యిటువంటికపటంబుసేయఁ। దగునెనీకనిబిట్టుధట్టించిపలికె* జూదరిచందంబుఁ
జూపితిమేలు। గాదనవశమెనీగాదిలిదేవి* యగుభూమికిఁబ్రమోదసుడగఁజేసితి
వొ। జగమునజూదంబసత్యమూలంబు* వాదహేతువులాఘవప్రధానంబు। నాఁద
గుపలుకిందుననుదృష్టనయ్యె* నన్నువంచనసేసినాహస్తకమున। నున్నరత్నముఁ
గొనియుర్వికిచ్చుటకుఁ* దలఁచితివోనీకుఁదమిదెంతయున్న। వలదనఁబోసునావ
రరత్నమిదిగో* యిచ్చెదసింధులకీమాయలేల। పుచ్చుకొమ్మీరత్నములునాకుబ్రా
తె* యెఱుఁగవేరత్నాకరేంద్రుపట్టియగు। సిరిననుజగమునసేవించినారట* అ
ల్పులఁగొందఱనసురులనరుల। నల్పులభ్రమియించువెడమాయలిపుడు* గల్పిం
చిననుదంతికమునజన్నగునె। తాల్పకుమిట్టివృథాప్రయత్నములు* కేవలమూఢు
లఁగీడ్పరపఁగను। నీవునేరుతువట్టినేర్పులఁజూప* వచ్చితివోచాలువనజాయతా
క్ష। హెచ్చునేనీమాయలిచ్చోటనెల్ల* నీటిలోవ్రాఁతలునెఱసంచుతెరలు। బై
టఁజూపడుమేఘపటలివికృతులు* జలబుద్బుదములువేసవియెండమావులలపడు
నేనిల్వకడఁగుఁగాకొకట* నాఁడువారినిభ్రమయఁగఁజేయుమాయ। లేడపెంపు
వహించునిదియేటిసటలు* నీమాయవలెగాదునీరజనాభ। నామాయలెఱిఁగిం
తునగవేలవినుము* హరవిరించిపురందరాదిదివ్యులకు। గరుడకిన్నరయక్షగంధ
ర్వులకును* నాగణఖచరభుజంగముఖ్యులకు। మేరునగాదిభూమిధరేంద్రముల
కు* దైతేయదానవాధ్యతకోటులకు। భూతలాధిపులకుభువనపాలురకుఁ* బద
వులైశ్వర్యములప్రాభవములును। సముదారకారుణ్యసంయద్దృష్టిఁగాదె* వెల
యుటత్రైలోక్యవిభుఁడనుగరిమ। గలుగుటనీకునేఁగలుగఁగాఁగాదె* భానుమం
డలమునఁబ్రభయునుశీత। భానుమండలమునఁబ్రబలుచంద్రికయు* నన

లంబునను దీప్తియనవద్యరత్న । మునరంగుకాసార ములవనావళుల * శృం
గారమునుజన శ్రేణినుత్సవము * రంగద్రథేభ తురంగమసుభట * రాజి
తప్రాజ్య సామ్రాజ్య వైభవము । భూజనప్రియవస్త్ర భూషణాదులును *
హావభావవిలాస హాసవికాస । లావణ్యనైపుణ్య లక్షణములును * ద్యాగ
భోగములుమహాలక్ష్మికళలు। నాఁగనీ వెఱుఁగ వేనామాయలోక* విలసనాస్పద
మునీ వెడమాయలన్నత। కలనావ్యధోపాయఘటనలుగావె* యీరెంటిలోనమే
లెయ్యదినీవె। యారసిచూడుమాయబ్జపత్రాక్ష* యనియనూయావిషాదామర్ష
యుక్తిఁ। దనమదికమలసంతాపించికమల * యంతటనిలువకహారిదిక్కుఁజూచి।

——❀ లక్ష్మీదేవివైకుంఠపురమునుఁబాడుఁగావించుట. ❀——

కాంతాళమునఁబలెఁ గ్రుస్సుఁగనలి* నీదైనవైకుంఠనిలయోత్సవములు। నీదు
గృహశ్రీలునీవైభవములు* నీరత్నభూషణనికరసంపదలు। నీరాజితోల్లాసనిరుప
మస్థితులు * నావిలాసమువ్లుగానహరించితోలఁగి। నే వేరెయుండెదనీమాయవె
నుక* నేలీలనుండుమోయేఁజూతుననుచు। జాలిఁదాలిమినిల్వఁజాలకయాడి*తన
దివ్యరూపమెంతయుఁబ్రకాశింప। వననిధుల్గలఁగభూవలయంబువడఁక*భువనము
ల్గురటిల్లభూతంబులడల। రవిచంద్రతారకాగ్రహములుమలఁగఁ* దనుఁజేరివా
ణిప్రార్థనసేయసరకుఁ। గొనకనద్దేవివైకుంఠసామ్రాజ్య * విభవమంతయు
మ్రింగెవిషసుభావంబు। ప్రభవించునెడనిల్వఁబడునెజ్ఞానంబు* ప్రాకారగోపు
రప్రాసాదమంట। పాకారములుమాసియటగాసియయ్యెఁ* బర్యంకభూషణాం
బరగంధమాల్య। హార్యలంకారంబులన్నియునడఁగె*సౌవర్ణరత్నధ్వజచ్ఛత్రచా
మ। రావళిబిరుదచిహ్నములుడివోయె* వారణహయభటవ్రాతరథాని। వారణ
సైన్యగర్వజయంబుదీఱె * రంగవల్లికలతోరణములనెసఁగు। శృంగారమహిమ
లుచీకాకువడియెఁ* గొలఁకులచెలువంబుకొరలెనుద్యాన। ములుద్రుంగెఁగృతకా
ద్రిపుంజముల్ డించె* మేలుకట్లుచలించెమేరువులూరిగెఁ। గేళికాగృహములఁ
గెలసంబులడఁగె* వారిజాక్షుఁడుసూడవైకుంఠమునను। శ్రీరామయాగ్రహిం
చినయంతలోన* సిరియిట్లునిజసుధాంచితకటాక్షంబు। వఱలంగదివిచినమహి
మంబువాసి * వైకుంఠనగరంబువనజారికరము। సోఁకనికుముదంబుజోకఁగాక
య్యె* వెండియునలరమావికచాబ్జనయన। చండరోషానలసంతప్తయగుచుఁ* ద
నచేతమనుచతుర్దశభువనముల। ఘనవైభవములనుగ్రహియింపదివుర*నాసన్న
నెఱిఁగితదాసన్నవర్తి। యైసన్నపుమెఱుంగుటపరంజివలువ * గట్టిననెఱవాదిక
లుషించిలోనఁ। బుట్టినకినుకనేర్పుననట్టిమాటి* వేగిరపడకహా వెలఁదులకోప। మీ
గతినుండుఁగాయింకనీఫలము* అనుభవంబునకురాకదిరయేలమాను। ననిభావికప
టకృత్యముఁదోఁపనీక*మాయానురాగసంబద్ధాత్ముఁడగుచు। నాయిందువదననా
య్యనఁజేరఁదిగిచి* పరిరంభణమొనర్చిభామయింతైనఁ। గరుణలేకేలలోకమ్ముల

పైనలుగ* నీవంటిసాధ్వికి నేఁడింతకోప। మేటఁబుట్టె నోయొన్నఁ డేఁగాన* న
వ్వులాటలకుఁగా నామీఁదగినియ। జవ్వనితగవా నెచాలుకోపంబు * శాంతిఁబొం
దింపుమీసకలభూతముల। సంతాపముడివోవఁజల్లనిచూడ్కి* గరుణామృతముఁ
జిందఁగనుఁగొనుమబల। తరుచుగాఁ గోపమాత్మఁ జనించె నేని* నామీఁదఁజూపుట
న్యాయంబుగాక। భామ వైకుంఠంబుఁ బాడుసేయుదురె*కంటివే వైకుంఠకటకం
బుతలువ। కంటినీకడకంటికరుణకుఁ బాసి * కడుశూన్యమైనదక్రమమిది చాలఁ। గ
డపఁజూచెదుజగదైశ్వర్యమెల్ల* మగువరో నినుసర్వమంగళేశ్వరివి। జగములఁగ
నిప్రోచుజననివటంచు * ననిశంబు బ్రహ్మరుద్రాదులుగొలువ। దనరుచుండియు
లోకతతి నేలఁగలఁపఁ* గాంత వేడ్కలకాడఁగడఁగినజూద। మింతకుఁ దెచ్చెనింకే
మనఁగలము* సరసమంతయు విరసంబయ్యెనింత। దురుసుగైకొనుటనీదోషంబు
గాదు* దొడరినజూదంపుదోషంబుగాని। కడఁ గాఁగిపడు టెందుఁగలదిందుకేమి*
లలనప్రసన్నరాలవుగమ్ము నీవె। గెలిచితివనితన గ్రీవాంతరమున* హారువొందు
కౌస్తుభహారమద్దేవి। గురుతరోన్నతకుచకుంభమధ్యమునఁ* బ్రేమమీఱ నలంక
రించికలంక। మేమియుమదినిల్వనీక లాలించి * వనితయీద్యూతదుర్వ్యసనప్ర
భూత। ఘనదోషఖేదంబుగడ దేరఁగొంత* ప్రొద్దుసరస్వంతుపొంతఁ గ్రీడింత। మిద్ద
ఱమరుగుదెమ్మెలతామసము* నీకరుణాదృష్టి నిగుడునప్పటికి। వైకుంఠ మెప్పటివ
లెనుండుఁగాని* యీశూన్యగృహవాసమింపుగాదనుచు। నాశాతకుంభ మోహ

—శ్రీవిష్ణుదేవుఁడులక్ష్మీదేవి మొదలగు నెచ్చెలులతో సముద్రతీరంబున విహరింపఁబోవుట.శ్రీ—

నదివ్యగాత్రుఁ* గడుమైత్రి నెలయించి కైదండయిచ్చి। పుడమితొయ్యలిపల్కుపా
లఁతియు దివ్య* తరుణీశిరోమణుల్ దమువెంబడించి। యరుదారనంతఃపురాంతరో
ద్యాన* వనమార్గమున వెలువడి వేడ్కఁదోడు। కొనిపోయి ముందరఁ గొంతదూర
మున* వనధిజాసహితుఁడై వనజలోచనుఁడు। గనియె విద్రుమవల్లికాప్రభాతులి
త* ఘనబాడబహుతాశఁ గమనీయతీర। కనదనేకపలాశిగాఢప్రచార* తిమివాల
హతనభస్థితమీనరాశి। హిమవాలుకాతారహీరసందార* తారాతుషారచంద
నచంద్రకుండ। హారశోభామనోహరఫేనభాసిఁ* దుంగభంగచ్ఛటాతుల్యాది
కాశి। గంగాముఖోల్లాసిఁ గలశాంబురాశిఁ* గనితామరబిడారుగరితకిట్లనియె। వ
నితసౌందర్యభావముఁ జెందినీకుఁ* దుహినకరామృతతులసివదాన్య। మహీరుహ
కౌస్తుభమణికామగవులు* సరిలేనికీర్తులుజగములఁగాంచి। మెఱయఁదజ్జనకుఁడౌ
మేటి తానగుటఁ* గలశాంబుధివరుండు కౌతూహలంబు। వెలయనుప్పొంగెడువిధ
ముఁజూచితివె* నీకటాక్షవిలోకనిపుణతాశ్రీలు। గైకొనినేర్చుకో గాఁబోలుమీ
లు* క్రేళ్లుదాఁటుచు మాటికినిసముల్లోల। కల్లోలములఁదేలుక్రమముఁగన్గొంటె*
ప్రోల్లసద్విద్రుమద్రుమవల్లికాగ్ర। పల్లవంబునఁదగుల్పడినముత్తియము* చెలు
వెందెనీమోవిబిలునవ్వుచాయఁ। దులకించుచందానఁబోయధిఁగంటె* రాకేం

చుము ఖసుధారాశి మేఘములు। పైకొని యమృతంబుఁ బానంబు సేయు* హాసద్యు
ప్పనీవిలాసామృతరసముఁ। దరుచుచూపుల నేసు ద్రావెడునటుల* సరసకటాక్ష
వీక్షావళియెమటఁ। బరికింపనీయుపాంవతిశంఖమొకటి* సతతయాతాయాతచ
టులోర్మి హస్త। హాటినీవలావలయమై గాసిపడుట* మునుకొని నీకంఠమునకు దీఁటను
చు। జను దేరమీ తాతసహియింపలేక* చెనసి బహిష్కరించిన లేవ లేమిఁ। బెను పేది
ద్రావ లికంపించులాగయ్యె* మఱియుఁ దన్నేడఁ బాసినసలినవిరహ। భరమునసుడి
(బడిపాయంపుసాదము * తళుక్కొత్తసాద నోన్మదనమోహనాస్త్ర। చలమాన
మానసజలజాతలగుచు* శైవలినీపతుల్ శ్రవణోత్సవైక। రావవత్కలహంసర
శనాకలాప* సముదితక్రేంకారసంకులపులిన। సుమహితజఘనముల్ చూడిక్కకిం
పొసఁగ* వర్తులావర్తనవ్యగభీరనాభి। గర్తముల్ సౌందర్యగరిమ రాణింప* రాజి
తశైవాలరమణీయరోమ। రాజీలతల్ బిటారములు వాటింపఁ* గులుకుజక్కవగ
బ్బిగుబ్బలుబ్బఁగను। లలితనాళీకనాళకరంబులనఁగఁ* గలితవిలాసరేఖలు మిటా
రింపఁ। జెలువొందు మధుకరచికురములు ప్పెదరఁ* దటలతాకుసుమగంధములు వాసిం
పఁ। బటుఫేనదరహాసపటలంబు లెసఁగఁ* దఱగనిజిగి దేగుతఱుచు లేదరగ। గరెవం
కబొమలఁ జొక్కపుటెక్కు నెఱపు* గలువకంటు వెడందకలికికన్దోయి। కెలఁకులఁ
దళుకులు గిరిగొనదోలఁకు * కోడె బేడసచూపుకోప్పులకైపు। వేసుక లూటింప వెల
యు మోహమునఁ* జేరి పైకొన్న దక్షిణనాయకత్వ। మారూఢముగ వారినందఱ
నొక్క* తరముగ ప్రేమను ద్దామతరంగ। కరములు వడిఁ జాఁచి కౌఁగిటఁ జేర్చి* తా
మరసాస్యనూత్నదళాధరోష్ఠి। తామితమధుసుధారామృతంబాని * సంగతబ
హువిలాసములను హ్వాంగు। రంగునశృంగారరసముఁ గాన్పించె* నగణేయతరభువ
నైకసంభావ్య। సుగుసత్వకలితమహాప్రాభవమునఁ* దనరి భూచక్రమంతయు
నాక్రమించి। యనుపమానసమున్నతాభ్రంకషోర్మి * హస్తపరిస్ఫాలనాటోప
పాటి। తాస్తోకసకలదిగంతదంతీంద్ర* గురుమదోజ్జృంభితకుంభకూటమగు। సరవి
మైపీరరసంబుఁ గాన్పించెఁ* జండధారాక్రూరశక్రకోదండ। మండితాఖండోగ్ర
మండలాగ్రైక* పాతజాతస్ఫీతభయమునసీవె। యాతటిశరణంచు నేతెంచున
ట్టి* ఆతోణిశిఖరకులాధ్యక్షునిపట్టి। రక్షించి కారుణ్యరసముఁ గాన్పించెఁ* బ్రౌన్న
షేణ్యఘనాభ్రపటలము భ్రమున। దైవతప్రభుమణ్యాదభ్రవిభ్రమమును* గైకొని
దిగ్విటంకములింద్రచాప। భాకదంబములవిస్రములొనర్చుచును* భీతిప్రదారవా
భీలనిర్ఘాత। పాతంబులను జంతుపటలిఁ గ్రాఁచుచును * దండియైవిద్యుల్లతాప్ర
కాండముల। జాండభాండము నిండునటులఁ జేయుచును * అలఘుమర్జయగర్జితా
డంబరమున। నలశిఖండులకు లాస్యములు నేర్పుచును * బలువుగా నిండి కుంభద్రో
ణవర్ష। ములు ప్రవర్షింపన మ్మొల్లంపునీటి* వెల్లువ లెల్లెడ విరియను ప్పొంగి। కల్లోలి
నులు పెక్కుగతుల నేతెంచి* వేవేగఁ దనలోఁ బ్రవేశించునపుడు। దావాగ్ని వేసం

గిరటిఁగానలార్చ* ఖరకరత్వముసార్థకముగ భాస్కరుఁడు।ఖరకిరణసహస్రక
మున నేరులను* గొలఁకులఁ బావులఁ గూపపఙ్క్తులను। చెలమలనివిరించిక్షితిప్రక్షా
ళించి*కడిఁది పెటెండలుగాయునప్పుడును। తడవరానియగాధతరవారిమీఁటి*
యుఱువొగభీరతనుబ్బునుస్రుక్కుఁ।బారయకనొకచందమున విజృంభించి* మల
యుచుండునఖండమహిమంబువలనఁ । బొలుచునమ్ముతరసంబును గానుపించె*
బృందారకులుఁ బూర్వబృందారకులును।మందరకుధరంబుమంథంబు సేసి * మథ
నంబొనర్చు సంభ్రమణ వేగమునఁ బృథుగభీరత్వంబుఁ బెడఁబాసికలఁగి*వికలజీవ
నభంగవిషమప్రయాస।నిశ్కృతిజాతోచ్ఛ్వాసనిశ్శ్వాసవాత* జాతయాతాయా
తసర్వతోముఖత।చేతఁ బొగ్లుచును ఘూర్ణించుటఁ జేసి * నేఁటిఁదప్పినాఁటనుండి
యుదెప్పరముగ। మొరఁబెట్టుచున్నాఁడొ మురువేదియనుచు * నవనివారాడెడి
యాడికవలనఁ।బువ్వుబోఁడిరోహాస్యమును గానుపించె* మొనసితద్ద్వీపములు
తావు సేసు।కొనితనలోనుండికుటిలరాక్షసులు*బహుపట్టణగ్రామపక్కణారా
మ।సుహిధరాశ్రమవాసిమనుజగోవృషభ * శిశువధూశ్రేణులఁ జీకాకు సేసి।
యశనార్థులై చంపియలుక రెట్టింపఁ*బలలమేదోరక్తపంకమస్తిష్క ।ములతోడి
శవపుంజములను దెచ్చుకొని* విచ్చలవిడితమ వెలఁదులఁ గూడి। నిచ్చఁ బుత్తులుగొ
ననిగుడుదుర్గంధ* బంధురమారుతప్రాప్తినంభోజ।గంధిభీభత్సమొక్కటఁ గాను
పించెఁ * గఠినపరస్పరగ్రసనదుర్వ్యసన।లుఠదురుక్రోధలోలుపహారగ్రహణ*
కమఠకుంభీరకర్కటజలవ్యాళ।తిమితిమింగిలముఖాదిక జంతుతతులు * చలము
తోఁబోరాడుశౌర్యంబువలనఁ। బొలఁతిభయానకంబును గానుపించె* నిరవద్య
లయకాలనిర్నిద్రరుద్ర।పరుషసుహోభిలఫాలదృక్కీల*జాలకరాళవిశాలజిహ్వా
త్య।రాళలీలలఁ బయోరసముఁ గ్రోలుచును*బొగలచేఁ దగులక్కభుగులుకొన్నెగల।
భగభగనిగుడెడిపరువంపుపొగరు*చిగురుఁజుంటలవెంటఁ జివుకువమించి। కెగయు
నిప్పులకుప్పలెల్లెడఁ జెదరి*చామరఛత్రధ్వజప్రకారంబు। లైమించినలుదిక్కులం
దునుమాలి*గ్రాలుచుపొరిలీలరాలుచునుండఁ।జాలఁ బ్రచండ తేజంబున మెఱసి*
నలినభవాండమండలముపైచిప్పఁ।గలయఁ దాఁకిసహస్రగతులను బ్రాఁకి * శత
యోజనసమీపసంచరద్దివ్య।తతవిమానవిహంగతతులఁ గాల్చుచును*ఉగ్రతేజె
రసిలోకోత్కృష్టమహిమ।నగ్రియంబగుబడబాగ్నిశిఖిస్ఫురణ * యనవరతముఁ
బ్రతాపాప్తితుండగుట।జనవంద్యరౌద్రరసంబుఁ గాన్పించెఁ*జారుశరచ్చంద్ర
చంద్రికాస్వచ్ఛ।భూరిస్వభావంబుఁ బొందుటవలన * నమృతమయస్వరూపా
వాప్తివలన।విమలాంతరంగుఁడై వెలయుటవలన*బహుసాధుబుధసేవ్యమఁడౌ
టవలన।సుహితసౌజన్యసంపదమించువలన* ఘనశాంతరసమును గడుసాంగము
గను।దనయందెగనుపించెఁ దరుణిమీతండ్రి * కనుఁగొనుమనుచుఁ జక్కనిగుణమ
ణులఁ।దనరునయ్యమృతాబ్ధిఁ దరుచు వర్ణించి* అందలివివిధపదార్థసందోహ।మిం

దిరాసుందరి కేళిక సేయుచును*హరివిహారవిలోలుఁడగుచుఁ దత్తీర।సరణిఁ గొం
డొకదవ్వు చనిచని యెదురఁ * దాపింఛతాలహింతాలతక్కోలములనీపార్జునాశోక
నింబమధూక* పారిజాతరసాలపాటలీవకుళ। నారికేళపలాశనాగపున్నాగ*
తిందుకపిచుమందతింత్రిణీక్రముక।కందరాలతమాలకదళీలవంగ*లుంగవటాశ్వ
త్థలోధ్రకమాతులుంగశిరీషమాలూరజంబీర*పనసఖర్జూరాదిబహుపాదపము
ల।ఘనమైన యొక్కశృంగారవనంబుఁ* బొడగని సొచ్చి మేల్పొన్నలతావిఁ।గడి
యించికొని సంపెగలపైకి నెగసి*పొగడలపరిమళంబులు హరియించి।తగుబొండు
మల్లెమొత్తములపైకుఱికి* చలువగొజ్జఁగులవాసనలు గ్రహించి।పొలుపొందు సే
వంతిపొదలపైకొఱిగి* సవరైనజాదులసౌరభ్యమొఱసి।నవపారిజాతసంతతుల
పైఁ బ్రాలి*యాయాయుగంధంబులన్నియు నేర్చి।పాయక సన్నటిఁబడంపడి మేళవిం
చి*కమ్మనితేగాడ్పుఁగానుక యిచ్చె।నమ్మిథునమునకింపావహిలంగఁ*బరభృతప
రభటార్భటియనుగీర।తురగహేషాధ్వనుల్ ద్రుమరథోన్నతులు* సమదబంభ
రకుంభిచయబృంహితములు।నమరనవ్వలరాయఁడఖిలలోకములు* గెలువఁగా
దండువిడిగ్గినశిబిరంబు। వలె వేడ్కయగుచు నవ్వనము రాజిల్లెఁ* బొదరిండ్లనీడలఁ
బొలయుచు శైత్య।మొదవించి శీతర్తువోయనమించుఁ*జాలప్రాదేని యుజడిగొను
చోటఁ।బ్రాలేయసమయసంపద నావహించుఁ*గిసలయస్వాదికోకిలనినాదంబు।
లెసఁగుచో నామని యిదియనఁ దనరు * నగరుకాశ్మీరగంధాన్వితపవన।మెగయు
చో వేసఁగి యిక్కువఁ దెలుపు* మదమత్తమధుకరమహనీయరుచులు। ప్రిదలుచో
వర్షావిభూతిఁ గాన్పించు* విచికిలకిరణనవీనచంద్రికల।రుచిమించుచో శరద్గూఢి
యు నెఱపు* నావనవిభవమేమనవచ్చు సిరియు।శ్రీవల్లభుఁడును మెచ్చి రిచిత్తము
లను*కమలాకమలగంధికచభరంబునను।దమిఁ దోఁచెఁ బారిజాతప్రసూనములు*
ధరణీధరాధరస్తనికుచద్వయిని।హరిచందనపరాగమును వొందనలఁదె* సుందరీ
మణివాణి సొంపుతో నానె।మందారసుమబృందమకరందధార * బాళిఁ దక్కనది
వ్యభామాగణంబు।దాలిచె సంతానతరుపల్లవముల * నలకల్పకము నీడ నయ్యానం
తుండు।నలరుచుఁ గ్రోలె బాలానిలాంకురము * రతిపతిప్రాజ్యసామ్రాజ్యమో
యనఁగ।నతిశయించిన తదీయవనాలి మఱియుఁ*గుసుమాపచయకాంక్ష గోవిందు
ఁడపుడు।గుసుమాయుధునిఁ గన్నకొమ్మతోఁ గూడి* కుసుమితతరుపుంజకుంజంబు
లందుఁ।గుసుమసుగంధముల్ గ్రోలుచు మెలఁగెఁ* బూగీఫలశ్రేణిపొలుపు వర్ణిం
చి। నాగవల్లికలదండలనుండియుండి* గురువిందపందిళ్లకొమరు వర్ణించి।విరిమల్లె
పొదలతావికిఁ జొక్కి చొక్కి*సలలితద్రాక్షారసములు వర్ణించి।యలరుగొజ్జఁగి తే
నియలు గ్రోలి గ్రోలి*సహకారచారుమంజరులు వర్ణించి। మహితతుంగరజంబు
మైఁ బూసి పూసి* యారామలక్ష్మి నెయ్యపువిందులనఁగ।శ్రీరమావిష్ణులు క్రీడిం
చిరందు* భూరివేణిక చుట్టపుమయూరియనుచుఁ। జేరి మయూరికాశ్రేణులు దో

రయఁ * గనుబెళుకులకు నిక్కపుతోడు లేడి। యనిజోడుఁగూడి సారంగులుమల
యు* మాకందమధురోక్తిమహిమకనుంగు। కోకిలసతియంచుఁ గోకిలలాలయఁ*
బ్రాంచితమాపురార్భటులకుఁదోడి। యంచయటంచు రాయంచలే తేరఁ* దగుచె
ల్మివనదేవతాలతాంగులును। జిగురుచేతులపూవు సేసలుచల్లఁ* బద్మావధూటియ
పుట్లఁజరించెఁ। బద్మాక్షుకన్నులపండువయగుచు * లవలీసుమావలిలలితవాసన
లఁ। దవిలియేలాలాస్యతతులుసూచుచున్న * బాలభానుప్రభాభాస్వత్ప్రవాళ।
జాలవితానసుచ్ఛాయరంజిలుమ* గొప్పకప్పురపు మేల్కప్పలెక్కుచును। గప్పువ
న్నెవిభుండుకలువకంటులును * దనతోడఁగూడి రాఁదెప్పుననమృత। వనధితీరము
ననవ్వులరాజుతల్లి* వనజాతసదనయివ్వడువుననమృత। వనరాశిపరిసరవనరాశి
లోన* సవతిని వాగ్విలాసవతినిసఖుల। వివిధభంగులఁగూడి విహరించుచున్న* కౌ

——❀ విష్ణుఁదేవుఁడు లక్ష్మీదేవిగర్వమడఁగింపఁదలఁచుట. ❀——

తుకక్రీడలుగనుఁగొని వెన్నుఁ। డీతలోదరియెగాదేయింటనిపుడు* నెయ్యంపుజా
డంపు నెపముననొక్క। కయ్యంబుఁగాపించి కనలి వైకుంఠ* నగరమంతయును శూ
న్యంబు సేసినది। తగవేదియిట్టినిర్దయురాలుగలదె * బలముఁ బౌరుషము సంపద్వి
లాసములుఁ। గలిగి దుర్వినయాలోగర్వాంధమతులు* బలముఁ బౌరుషము సంపద్వి
లాసములు। తలఁగక నెమరును దమ నెఱుంగుదురె * సఖియైనసుతుఁడైన సామం
తుఁడైన। హితుఁడైన మేరయాహింపకఁబదరి* నేరంబు సేసిన నెనరునఁగడప।
కేరీతినైన సొంపెడలించి వారి* పరుషతమస్ఫుటపటికగ్రావఁగుటఁ। గలకటిబెరసి
యిశ్రాంతగర్వమునఁ* త్రైలోక్యవిభవమంతయును స్వకీయ। లీలావిలాసైక లే
శంబువలనఁ* గలిగినదని తెంపుఁగావించినన్ను। నలవునగణియింపకబ్జజాండము
లు* భస్మసాత్కృతములై పడనిచోఁ జెడని। యస్మన్నివాసమాహాపాడుఁజేసెఁ*
దానునుదనసముద్యద్విలాసములు। కానదునామాయఁగలిగినవనుచుఁ* దాలక్ష్మి
ననెషుమదంబుననున్న। యీలేమదుర్భావమిగిరింపవలయు* నీరసంబును దయా
హీనభావంబు। క్రూరత్వమును స్వభావగుణములింతులకు* వారిలోఁ జంచలత్వము
వహించినది। యారయసిరిమద్మదాశ్రయగాదె* కావున నిమ్మహోగర్వాంధురా
లి। భావంబు కలుషతపాలుగానిపుడు* గావింతు వేరెయొక్కరమావధూటి। భా
వింపరానినాపటుమాయవలన * హాయువుగామున్నున్నయంతటికంటె। వరలువ
న్నియుఁగూర్తువైకుంఠమునకు * వైకుంఠవరవైభవంబెల్లఁదానె। చేకొంటినని
యున్నసిరిగర్వమడఁతు* ననివితర్కించియయ్యరవిందసదన। మునుకొనితనమా
యమోసపుచ్చుటకుఁ * దటివేచియున్నయతండొకటనొక్క। యిరుదైనకపటకృ
త్యముసంస్మరించి* గురువిలాసుఁడనంతగుణవిభాస్వరుఁడు। నిరవధిబ్రహ్మాండని
ర్మాణచణుఁడు* ప్రకృతిపూరుషభర్తపరమేశ్వరేశుఁ। డమటిలవివిధరూపారూ
పమయుఁడు* సర్గస్థితిప్రణాశనకారణుండు। మగ్గుణదూరుఁడద్భుతమహామహుఁ

డు*గపటనాటకసూత్రకరుఁడు బాహ్యాంత।రపరిమితజ్యోతిరానందమూర్తి* స
రసురదైత్యగంధర్వాదిశౌర్య।పరిణామమాయాప్రభావచాతుర్య* నిరసనోదీ
ర్ణుఁడన్నీలవర్ణుండు।సరిలేనితనదు తేజమునించినంతఁ* గరిరథభటఘోటకఘటా
ప్రకట।తరబలాటోపమైతతనర్మహర్మ్య*గోపురాట్టాలకగురువప్రదీప్ర।మైపొ
రకలకలాయత్తమైమించి* దొల్లిటికంటెనద్భుతవైభవముల। నల్లవైకుంఠమ
హాపురంబమరెఁ*గమలగర్భులపుట్టుగలపురిటిల్లు।సమయదుర్దశలుఁగాంచనిదివ్య
భూమిఁ*గాలాహిజవశక్తిఁగట్టువాకట్టు।శ్రీలచేమహిమఁగాంచినతానకంబుఁ
బ్రాకృతుల్జొరరానిప్రబలదుర్గంబు। నేకాంతులకు వేడ్కలిడుమన్కిపట్టుఁ*బం
చభూతప్రకల్పనలకాగురుతు।మించుకైవల్యలక్ష్మికిఁగేళిగృహము*సహజతేజో
లవాంశగ్రస్తచంద్ర।మిహిరపావకమట్టిమేటిపదంబు* నిత్యలక్ష్మీశ్వరు నెలవా
త్మలక్ష్మి।ప్రత్యగ్రకేలికాపద్మచేఁజెడునె* ఆరూఢనిత్యకల్యాణసుందరత। నీరీతి
వైకుంఠమెన లేనిసిరుల*నవరొందెషడ్గుణైశ్వర్యసంపన్నుఁ। డవ్వెన్నునిప్రభా
వమావేళఁజూచి*యరుదందిబ్రహ్మరుద్రామరసిద్ధ। గరుడచారణయక్షగణము
కీర్తించె * నమరకామినులుపుష్పాంజలులిచ్చి।రమరులుగురియించిరలరులసోన*

——ఈ విష్ణుమాయచే లక్ష్మీదేవి భ్రమఁజెందిమాయాలక్ష్మినిజూచివర్ణించుట.——

నావేళసహజవజ్రాభీలకఠిన।మైవిలయాంధకారాకారలీల* మహనీయమగువి
ష్ణుమాయావిలాస।మహిమమిందిరఁబెద్దమరులునముంచె* హరిమాయచేమో
హితాత్మయైలక్ష్మి।పరమవిద్యయుదివ్యభావంబుమఱచి*ప్రాకృతవనితరూపంబు
ననవల।నేకతంబునఁజరియించుచునుండె*మఱియునవ్వనివిష్ణుమాయావశమున
సిరిద్రిమ్మరుచుఁదనచేరువనొక్క* వనజాకరముఁజూచెవాడుకల్హార।వనరుహ
కైరవావళిఁగలదాని* నిండారఁజిగురించినిగనిగల్గనక।దండిమూనినవాడుతలిరు
లతోడఁ * గలయఁబూచిమరందగంధముల్లేక।దెలివిఁగైకొనకఁగందినపూలతో
డఁ*బరిపాకమునఁబండిపదనికిలేపు।నెఱయకప్రక్కయుండెడుపండ్లతోడ*మల
యుటల్మానికొమ్మలవిన్నయైన।యలికులశుకకోకిలాదులతోడఁ* జిన్నవోయినవ
నిఁజెంతనీక్షించి।యన్ననబ్బోఁడిలోనాశ్చర్యమంది* ననబోఁడులారయెన్నఁడు
నిట్టిహేమ।వనముఁగన్గొనమింతవన్నెఁజెందియును*వేలవాడివడకోయీతోఁట
యనుచు।నాళీజనాళితోననుచునద్దివ్య*కమనీయవనమెల్లఁగలయదర్శించి।యమ
లంబపూర్వసిద్ధాశ్రమభూమి*యిదియనిమనమున నెన్నుచుఁజొరఁగఁ। గొమ
కుచునొకరీతికొలఁకుడగ్గరికిఁ* బోయినిర్మలవారిపూరంబుదొలఁక।నాయతశ్రీ
మించునమ్మహాసరసి*నడుమనొక్కసువర్ణనలినంబుకాంతి।యుడిగితేకులుప్రా
లియుండువేదియుండ*దానిమిద్దియమీఁదతతహిమాన్వీత। భూనుతబాలార్కమం
డలివోలెఁ*గొంతసుప్రభమానిగూర్చున్నదివ్య।కాంతనొక్కర్తెనక్కజపడిచూ
చె*ననువొందనొకచేతనక్షమాలయును।గొనిజ్ఞానముద్రనెక్కొననొక్కకేల*

లీలఁగేల్గవముకుళీకరణమునఁ।జాలమించఁగసునిష్ఠనుజ్ఞాననియతి*ధరియించిలో
ఁజొక్కి-తనరారుదాని।సరసిజాంతరములఁజక్కఁగానిలిచి * వేల్పుచెలుల్పరివే
ష్టించివిహితా।కల్పనఁగొలువఁగాఁగరమొప్పుదానిఁ * గమలాసనాంకాగ్రకలి
తాంఘ్రిరేఖ।లమితలోకేశ్వరియగుటీవినుడువఁ* భావనచిన్ముద్రబలియుసమా
ధి।కైవల్యలక్ష్మినిల్కడనెఱుంగింప* దివ్యమౌతపస్తేజోవిభూతి।నవ్యాభిమత
ఘటనాస్ఫూర్తిఁదెలుప*నష్టాంగయోగపూర్ణానందమాత్మ।నిష్టదైవంబున్నయిం
పుగణింపఁ* గన్నుదమ్ములకువెక్కసపాటుఁబెనుచు।చెన్నుగల్గినదానిఁజిన్నిపా
యమున* మనసునఁగనరానిమహిమలదానిఁ।గనదైహికాముష్మికశ్రీవిహార*
భూమినాశుభవిద్యఁబొలుపొందుదాని।నామంజులాధరినామోహనాంగిఁ*జూ
చినెమ్మనమునఁజోద్యంబునొంది।యాచంద్రసోదరిహస్తసంజ్ఞలను* దనయొద్ది
చెలులసందడినివారించి।యనియెమంజులమధురాలాపములను*ఉరువైనపరమా
త్మయోగనిష్ఠలను।మురువొందుచున్నదిమోహనగాత్రి*శృంగారమహిమఁజూ
చితిరెతెల్లముగ।నంగజుఁడాఁగనినట్లనొప్పెడిని* పరిణతతాపసప్రతిభానిరూఢి।
నరసిబ్రహ్మముఁగనినట్లనొప్పెడిని*నిరుపమోజ్జ్వలదివ్యనిర్మలద్యుతుల।మిఱుమి
ట్లుగొలిపెనిమ్మెలఁతయంగమున* భవ్యజలాంతరప్రతిబింబితార్క।దివ్యకాంతి
యొప్పగతెరఁగప్పఁబడిన*పావకహేతియొభసితసంవృత్త।సౌవర్ణరత్నపాంచా
లియోయనఁగ*మైమలినతయునిర్మలతలోపలను।నేమించిపరమాత్మనేతలంచు
చును* గుప్తప్రభావమైకొమరొందెనిట్టి।దీప్తతపోనిష్ఠఁదిలకింపమెచ్చట* నసిప
ల్కి వెండియునయ్యుంచువిలుతు।జననివాగ్దేవిహస్తముఁబట్టివలికె* నీయుగ్రతప
ముదానేమిటికొఱకుఁ। జేయుచున్నదియొయీచిగురాకుఁబోఁడి* యేయుగంబు
నఁజూడమిటువంటిచిన్ని।ప్రాయంబునఁదపంబుఁబ్రాపించుసతుల * నీరేడుజగ
ములనేలెదననియొ।యీరాజసంబునకేమాత్రమదియు*శ్రీరతీసతికంటెఁజెలు
వమొంచుటకు।నీరూపసంపదకేమాత్రమదియు* వనితాశిరోమణిత్వమువహించు
టకొ।తనదివ్యమగుసమర్థతకెంతయదియుఁ* బరమాత్మతానమైపరిణమించుట
కొ।వొరయునిజానందమునకెంతయదియు* నేమికొఱంతయీయుభరాజగమున
కేమిటికివహించెనీప్రయాసంబు* గరుడకామినియొయక్షవిలాసవతియొ।సుర
చంద్రముఖియొయసురవధూమణియొ*చారణతరుణియొసాధ్యభామినియొ।
యీరామయెవ్వరోయిందీవరాక్షి* యేరికంజలిఘటియించెనోతన్నుఁ।జేరిబ్ర
హ్మమలుసేవింపరారె*యభిమతంబునకుఁదానభిమతంబయ్యె।నభిమతార్థంబే
మియభిలషించినదొ* తిలకింపనఖిలాధిదేవతగాదె।దలఁచిదానేదైవతముభజిం
చినదొ*యొరుఁగూర్చిదపముసేయుటదనకేల*యొరులుదన్గూర్చిసేయుటగాక
దపము* నవశిరీషప్రసూనముఁజౌకసేయు।సవరైనతనువల్లిచాలనలంగ* నీనిష్ఠ
చేఁగృశియింపఁగానేల।నీనిత్యకల్యాణికీచక్రముఖికి* నీలలనామణికీశుభమా

ర్తి। కీలతాతన్వికినీమిటారికిని * దామసదైవమిత్తపమునఁగమల। నేమిటికొనరిం
చెనిటులొనర్చినది * గోరినఁగోరెఱఁగ్రక్కుననీయరాదె। కారుణ్యదూరులక్కట
దైవతములు * హరిహరబ్రహ్మలకవ్వలయగుచు। నిరవ్యుందుపరదైవమెవ్వరొకా
క * వారైననీరెయివ్వనజాక్షికోరెఱ। నీరేడుజగములనేలుటకంటె * నెక్కుఁడా
వాంఛవహించెఁగాఁబోలుఁ। జక్కెఱరబొమ్మయీసాధ్వీలలామ * నాకేంద్రుసతి
కంటెనగకన్యకంటె। భూకాంతకంటెనంబుజగర్భుఁడేలు * నీకంటెనాకంటెని
గ్మలశ్రీల। నీకన్యకామణియెక్కుఁడుసుమ్ము * అనిపలుఁమఱియునయ్యారామసీ
మఁ। గనుఁగొనియద్దేవికరమర్థిఁబలికె * నోచంద్రవదనయీయుద్యానవనము।
పూచికాచిఫలించిపాలుపుఁజెందియును * శారికాకీరికాషట్పదకోకిలారావశూ
న్యమైయువియెల్లఁగలిగి * గడుఁజిన్నవోయినకారణంబేమొ। పడఁతియాకొలని
లోఁబంకజాతములు * పలవాడినవొయెంతేవింతయయ్యె। నీలాగుపనులు నే నె
న్నఁడుఁజూడ * నీదివ్యకాంతితోనివ్వనినొగులఁ। నీదైవతముశాపమిచ్చెనోగాని *
యీదివ్యవనికినియీజవ్వనికిని। కాదెయీమరవస్థగలుగునెయిటుల * జలజాక్షి
యిదిదైవశాపమా నేనిఁ। గలుగవీయంతర్వికాసతేజములు * చెలువయిట్టియపూ
ర్వసిద్ధాశ్రయమున। నిలిచియిద్దేవతానీరేజగంధి * యలఘునిగూఢమహాశక్తిఁద
పము। సలుపుచునునికివిస్మయమయ్యెమదికి * విన్నకన్నదిగాదు వెలఁదియిత్తెఱఁ
గు। మున్నునే నెఱుఁగుదుమూఁడులోకముల * కట్టడలివియెఱుంగముకథలందు। ని
ట్టెలఁదరిఁయంపనివిధంబెల్ల * ధ్యానంబుఁజాలించినప్పుడిప్పంక। జాననారత్నంబు
నడిగి నేర్పడఁగఁ * దెలిసిపోదముగానితీవరపడక। నిలువుఁడించుకసేపు నెలఁతలింద
నుచుఁ * బలుకుచుండెడువేళ బ్రహ్మైక్యభావ। సలలితయోగంబుఁజాలించితరుణి *
తలుకొత్తుజ్ఞానముద్రయునూర్ధ్వబాహు। కలనయువీడ్కొనిగన్నుదామరల * నల్ల
నవిచ్చినిజాగ్రభాగమునఁ। బల్లవపాణులఁబర్వేందుముఖుల * శ్రీభూమివాణులఁ
జెలులతోఁజూచె। నాభామసువిలోచనాంచితద్యుతుల * నలరారిరత్తలిరాకు
బోండ్లెల్లఁ। జలువయాశిశిరాంశుచంద్రికాలహరి * వరలుమహౌషధీవల్లులలీల।
మురువొందుప్రియయోగమునఁగల్గకున్నె * నెలఁతయీగతియోగనిష్ఠఁజాలిం
చి। యలఘుతపఃప్రభావాతిశయమున * భువనపూజితలశ్రీభూసరస్వతుల। నవ
లోకనమొనర్చియాత్మసామాన్య * పద్మలోచనలఁగాఁబరిగణించుచును। బద్మాస
నంబుదర్పంబునడిగక * యాదిగర్భేశ్వరియనుతీవిడగన। నాదరంబునవారికనియె
నిట్లనుచు * నెవ్వారుమీరుమీకెక్కడయునికి। యెవ్విమీనామంబులివ్వనంబునకు *
నేటికివచ్చితిరెలనాగలార। మేటిచెల్వముమించెమీరలచ్చరలొ * మనుజకామి
నులొయామరవధూమణులొ। వనదేవతలొయతువరవిలాసినులొ * యించుకమీ
తెఱంగెఱుఁగింపవలయు। నంచుబలికినఁదేనియలుచిందునట్లు * కన్నెగేదఁగిబాఁ
కుగలనున్నెవానిఁ। గన్నకొన్ననభోఁడిగ్రన్ననఁబలికె * నమరకాంతలముమే

మంభోరుహాక్షి। క్రను మొప్ప వెనుకమాకల తెలంగెల్ల* వినియెమ్మగానినీవృత్తాం
తమెల్ల। వినవలతుముదొల్తవినుపింపుమాకు* నీదీర్ఘతపమును నీధైర్యపటిమ। నీదివ్య
విలసననిత్యయౌవనముఁ* గనుఁగొన్న వెఱఁగయ్యెఁ గలికి నీనామ। మునమించుశు
భవర్ణములఁ దెల్పవమ్మ* మలినవస్త్రచ్ఛన్నమణియనుబోలి। చెలువేదినివులుగప్పి
ననిప్పవోలి* వెలిమాసినీరూపు వెలఁదిలోసొంపు। గలిగియుండుట కేమి కారణమొ
కొకొ* నీవంటిదివ్యకంఠీరవమధ్య। కీవిధఁదపమూన నేటికివలసె* దైవకృత్యంబు
లుదప్పింపవశమె। యేవిలాసములున్న నెవ్వారికైన * ననియడుగుచునున్నన

—— లక్ష్మీదేవికిమాయాలక్ష్మితనవృత్తాంతంబుదెలుపుట. ——

య్యాదిలక్ష్మి। కనుపమఘణితిమాయాలక్ష్మివలికె* నేమని తెలుపుదు నింతినా తెఱఁ
గు। వేమారునీవింత వేఁడుచుండఁగను* దెలుపకపోరాదు తెలిపెదవినుము। జలజ
సంభవశంభుజంభారిముఖ్య* దివిజకోటులకునాత్మీయకటాక్ష। నివహలేశమొసి
రుల్లింపఁగా వెలయు* మహిమంబుదాననామములక్ష్మియండ్రు। మహనీయలీల
నేమధుసూదనునకు* ననయంబుఁ బ్రియురాలనై భువనైక। జననినై వైభవాస్ప
దవృత్తినుండి* మదమునదన్మహిమముఁ గాంచలేక। ముదితయాఘనునిచే మోస
వోయితిని * యారహస్యంబెట్టులంటి వేనియును। గీరభాషిణియొఱుంగించెదవిను
ము* మలలేనిమూఁడుమూర్తులకునువలఁ। దళుకొత్తుమూర్తియుఁ దానయైప్ర
కృతి* పురుషగుణాదులఁ బ్రోచుచు విమల। తరచిదాకారుఁడై దగుముకుందుండు*
బహురూపములనీప్రపంచమేలుచును। మహితమాయాశక్తిమలయుచునుండు*
నఖిలమాతనియందె యావిర్భవించు। సుఖమొందు నతనిచేశోషించుఁగడను* భూ
తపంచకము బ్రభూతాబ్జజాండ। జాతమాతనిమాయజాతమౌఁజువ్వె* పరమేశ్వ
రేశుఁడాప్రభుఁడుగల్పాది। గురుతరశతకోటికోటిచంద్రార్క* పావకతేజోవి
భాసితుండగుచు। భావనాగోచరప్రభనశీతోష్ణ* దివ్యమహాజ్యోతితీరునఁబెక్కు।
దివ్యవర్ణంబులుదీపించుచుండి* వెనుకనక్కడ లేని వెలుఁగుస్తంభించి। గనమరుస్ఫ
టికసంకాశరూపమున* నీలమేఘశ్యామనిజకాంతినమరు। బాలనొక్క తెఁగూడి
ప్రత్యక్షముగను * సృష్టిఘటించియాసృష్టినెల్లపుడుఁ। బుష్టిసేయుటకునప్పా
పోఁడినునిచె* నదియసోవిష్ణుమాయయనంగఁబరఁగుఁ। బిడపనద్దేవుఁడు పెద్దకా
లంబు* పరమయోగానందభరితాత్ముఁడగుచుఁ। దిరిగియామాయాసతీమణియం
దు* నేనుదయించిన నెడపకనన్ను। మానితకారుణ్యమహిమచేఁబట్టి* సకలప్రపం
చరక్షణకుమదీయ। సకృపాకటాక్షవీక్షణమొచాలించి* బహువిధసంపదల్ బ్రజల
కొసంగు। మహిమఁగట్టడఁజేసిమఱిలక్ష్మియనెడు* పేరుప్రసిద్ధమైపెనుపొందఁజే
సి। నేరుపుమైత్రోడినీడగానన్ను* మెలుపుచుబహువిధామితపద్మజాండ। ములయ
దృచ్ఛనుజరించుచునుండెనంత* భవుఁడునుబ్రహ్మసంభవుఁడుదిక్పతులు। దివిజులు
మునులుదైతేయులున్నపులు* మొదలైనవారలుముజ్జగంబులును। గదిసిసేవిం

పఁగానందటికిని* ప్రాభవైశ్వర్యముల్ ప్రబలఁజేయుచును। నేభవ్యతరమహాని
ధులకు నెల్ల* నధిదేవతామణినై దేవయతు। విధుముఖయూథ సేవితపాదనగుచు*
రాజసస్థితినందఱకు నెక్కుడైన। తేజంబుతోఁ బ్రవర్తిలుచుఁ గేశవుని* పేరురంబ
నురత్నపీఠాంతరమునఁ। గోరికతోఁ నెలకొని త్రిలోకముల*మహిమ నేలుచుసర్వ
మంగళాధిక్య। మహనీయనై యుంటిమది రాత్రివినుము * ఎక్కునవానికినిభముగు
జ్జనుట। నిక్కమీగతిఁ బతి నెమ్మిమన్నింప* నాదిగర్భేశ్వరిననుమహాగర్వమూఁది
కన్నులఁగానకుండితినతివ* యన్ని కార్యములకు నధిపతి చక్రి। నన్నుఁ గట్టడఁ జేసిన
డుప్పుచును ఱ* దానున్న యనురక్తిఁ దలఁపక నతఁడు। మానితవిభవమహత్త్వప్రసా
దమునఁ * గాంచినాఁడను చుధీకారంబొనర్చి। మించితిని ంక నేమిగణింతు సబల*
యాజగత్పతికిఁ బ్రియాంగననగుటఁ। బూజకు నెక్కితి భువనంబులందు* నాశక్తియే
మియున్నదటంచుఁ దెలియ। కేశాశ్వతైశ్వర్యహేతుకననుచు* ర్వాజసజనితమ
ర్మదముననతని। తేజమంతయు నాయదియె యనియుంటి* నాదలంచినయట్ల నలిన
గర్భాదు। లేతెంచి నే జగదీశ్వరిననుచుఁ* బలుమారు మ్రొక్కుచుఁ బ్రణుతి సేయఁ
గను। దలమయ్యె గర్వమంతయు నానాఁట* నంతట నొక్క కల్పాదియందజుఁడు
నంతకాంతకుఁడును హరినిగురించి * జగములు నిర్మించు శక్తిపై వాంఛ। మగులను
హాంభోధిఁదపము సల్పఁగను* జరిగె ననేకవర్షములంతవారి। గురుతపోమహిమచే
ఘోరాగ్ని వొడమి* ధగధగమండెడుతఱుచు మంటలను। బొగలను సెగలను భువన
ముల్లలఁచె* దానికించుకయేనిఁ దనమదిఁ గరుణఁ। బూని నా నాథుండు పొడఁజూపఁ
డయ్యెఁ* బరమయోగానందపరిపూర్ణుఁడగుట। మఱి మీఁదఁ దత్తపోమహిమ లేఁ
జూచి* భువనైకనిర్మాణభూరిశక్తికిని। దవిలి వీరలు ఘోరతపము సల్పఁగను* వరమీ
యఁడేలకో వాసుదేవుండు। కరుణలేకయొ వేళగాకయున్నాఁడో* వరమీయలే
ని కేవలలోభముననో। హరిభావమెట్లకో యని కొంతసేపు* చింతించియవ్విభుచి
త్తంబుఁ దెలియ। కెంతయుఁ బదరి నాకిదియేలననక* పరమయోగానందపారవ
శ్యంబు। భరియించితన్నుఁ దా భావించికొనుచు* నలదపోధనులపైన నణుమాత్రమై
నఁ। దలఁపునిల్పక యున్నధవుని జాడ్యంబు* వారితపఃప్రభావంబును జూచి। వీరికి వ
రమీయ వెరవు జాలకయె * దడయుచున్నాఁడు ధవుఁడని యతని। కడిఁది మాయ
కుఁ జొక్కి గర్వించి మఱియు * మంతున కెక్కు నా మహిమంబువలన। నింతవాఁడ
య్యెఁ గాకీతనియందు* దైవశక్తి గలాదె దడవిననను చు। నా విశ్వజీవను నలఁతిగాఁ
దలఁచి * మురిపెంపునగవు నెమ్మొగమున మెఱయ। హరపద్మభవులఁ జయ్యన డా
యఁబోయి * తొలుతపోధనులార యుగ్రంపునిష్ఠ। చేత నాయాసంబుఁ జెందితిరక
ట* వలసిన వరములు వాంఛింపుఁ డిత్తు। నెలమి నేనన్న గౌరీశవాగ్వరులు* నాది
కుఁగనుఁగొని నాతోడ నద్భు। తాదరమోదంబులడర నిట్లనిరి * కాఱు మెఱుంగు
లగరుసింపఁ జాలు। శారీరకాంతులు జగమెల్ల నిండ* సారతేజోవిలాసములఁ దోఁచి

తివి।పేరేమినీకువిన్పింపవేతల్లి * యెన్నఁడుఁగనుఁగొనమిట్టిసుప్రభల।వన్నెఁగ
న్నట్టిదేవతవరమూర్తి* భూరివైభవకళాభ్యుదయానమేయ। కారుణ్యరసత
రంగమయాంతరంగ* నీవెవ్వరమ్మమున్నియమలీలాధి। దేవతవోనిన్నుఁదెలుపఁ
గదమ్మ* నెఱమించుపున్నమనిండుచందురుని।ఖిరసించుముద్దులనెమ్మోముకొమ్మ*
కారుణ్యరసవీచికాపరంపరలు।దేరునీనునువాలుతెలిగనుంగొనలు* గోరినవారిఁ
గోర్కులవెల్లిఁదేల్చుఁ।జేరుచుశోభనస్త్రీలసందియమె * యైననిర్హేతుకమగుద
యవరము।లీనెట్లువచ్చితివేదల్లియిటకు* నీపేరుపెంపునునెమ్మితోవినఁగ।నీషట్లఁ
గోరెదమిందీవరాక్షి*మావాంఛితములిచ్చుమహిమ శ్రీవిష్ణు।దేవునకేగాకదేవి
తదీయ* మాయావరణమగ్నమతులకుఁగలదె।యేయురుమహిమనీవిచ్చెనోకా
ని*యమితతేజంబుదయావిధేయత్వ।మమరఁగామాకుఁబ్రత్యక్షమైనీవు* ఓడ
కమీకోర్కెలొసఁగెదననుచు।నాడఁగాజగదంబవనితోఁచెనైన* నినుఁదొల్తఁ
దెల్పిమన్నింపుమువరము।లనిననేనగుచునిట్లంటివారలకు*నను నెఱుంగరేభువన
ములఁబుట్టింప।మనుపహరింపసమర్థనౌదాన*సౌభాగ్యభోగరాజ్యవిభూతులకు
ను।బ్రాభవంబునకునాస్పదమైనదాన*శరణంచుభజియించుసజ్జనాగ్రణుల।గు
రుకృపాశ్రీలమేలొనగూర్చుదాన* మేలెల్లనేనయైమెఱసినదాన।బాళిమైనిగ్ర
హింపననుగ్రహింపఁ * బాదైనగుణములభాసిల్లుదాన।నాదిలక్ష్మీసంజ్ఞనమరిన
దాన*హరిజీవితేశ్వరినైమించుదాన।సరగమీవరములీజాలినదాన* నాకంటె
దైవమున్నదియెవిష్ణునకు।మీకునుగల్మిబల్మియొసంగుటెల్ల* నాకటాక్షమెగా
దెనాలుగురూపు।లైకనుపట్టుజీవావళికెల్లఁ*గలిమియుసొబగునుగలుగుటనామ।
విలసనస్థితినంచువినరేమీరెపుడు * జలజమిత్రోదయాస్తములఁదామరలు।విలస
నముకుళనవృత్తులొందుగతి* నాదగునయవంచనలజగములకు।మోదఖేదములు
నుమొనయుచునుండుఁ*బరమార్థవిలసనోత్పాదినినేనె। సరిలేనియిచ్ఛాదిమశక్తిని
నేనె*నఖిలామరశ్రేణికాదరువేనె।సుఖకర్త్రినేనెవిష్ణునిశక్తినేనె*యడుగుఁడి
ష్టములిత్తుననినసంతోష।మడరశంకరపంకజాసనుల్లేచి* జయజయనాదమెసంగ
నెంచుచును।భయభక్తియుక్తులైప్రణతులొనర్చి*గురుబుద్ధిననువలగొనినిల్చిర
పుడు।పరమేష్ఠియిట్లనెఁబ్రాంజలియగుచు*నమ్మసర్వశరణ్యవగుదేనినీవు।పమ్మి
నగరుణనాపలుకాలకించి * భువనైకనిర్మాణభూరివిద్యయును।వివిధసంపదలిచ్చి
వెలయునీదివ్య* కళయునాయాజ్ఞలోఁగదలకమెలఁగ।వలయునివ్వరమిమ్మువన
జాక్షియనిన*మంచిదంచతనికమ్మలనుగ్రహించి।మించితినంతగౌరీశుఁడుసేరి*
వనజజుండడిగినవరమెవేఁడినను।ఘనవివేకంబునిలుకడయునులేక* నీవువేఁడిన
దినీకిచ్చితినంటి। నావేళనాచువాక్యప్రమాణమున* విద్యాకళల్ రెండువిధిశివు
లూసడ।హృద్యమూర్తులువూనియెవ్వరియందు*నిలుకడఁగైకొననేరకమిగులఁ।జ
లియించియిరువురిసన్నిధినుఱక*నడయాడుచున్నచందముఁజూచిదైన్య।మడరఁ

గా విఫలప్రయత్నులై వారు* ధీరతఁ జెడియున్న తెఱఁగేను సూచి| వీరికిర్వురికొ
క్కవిధమైన వరమె* యిచ్చితిఁ దలిప లేకిఁక నేమి సేతు| నెచ్చోట నిలువక నివిటిరి గ
డిని* యేయుపాయంబున నది చక్కఁబడునొ| కో యని వగల నేఁగుందుచున్నపుడు.
ఆనీలశోభాసమగ్ర దేదీప్య| మాన వాసవ నీలమణిపుత్రి లీలఁ* జెలునవ్వు మోము
నఁ జెలువు మీఱంగ| సరసిజాక్షుని మాయ సాక్షాత్కరించి* ననుఁ దిరస్కారంబు
నను విలోకించి| కనుఁగవను కెంపు గనుపింపఁ బలికె* సగుణ ప్రకల్పనాచణుఁడు
సమస్త| జగదుదయస్థితిసంహారకరుఁడు * త్రిగుణాభిమానియాదికి నాదివిష్ణుఁ|
డగుట యెఱింగియు యీహరపద్మభవులు* సమకాంక్షహరిఁ గూర్చి సమనిష్ఠలూని| స
ముదగ్రతపములు సలుపుచుండఁగను* వీరలతమి మాన్పి వేఱ్వేఱ వరము| లేరుపా
టు గనీయ నెంచుచున్నాఁడు* పరమాత్ముఁడాతని భావంబుఁ దెలియ| కేటికి మా
లివరంబు లీ నేరఁడనుచుఁ* బెక్కువన తఁడు నిన్ప్రియురాలవనుచు| మక్కువఁ జేసి
నమందమేలమునఁ* దక్కువగా నెంచి దర్పించి మించి| తెక్కలివీవొక్క దేవతవోలి.
యొక్కవరంబిట్టులొసఁగితి దగ్గఱికి| నెక్కడిరమవు నిన్నేమనవచ్చు * మిక్కిలిసి
రిఁ గ్రొవ్వి మీఁదును దెలియ| వక్కటయిట్టి మదాంధతకలదె* నిక్కంబు సహింపఁ
జెందిన నేమియగుదొ| యిక్కొఱగామి సహించునె విభుఁడు* చక్కఁగా వరము
లీఁజాలుదుననుచుఁ| బెక్కుమాటలఁగొన్ని బిరుదులువదరి* దక్కక వీరొందు తప
ములు చెఱిచి| మొక్కలితనమున మోసపుచ్చితివి* పతియశక్తుండని భావించి నపు
డె| సతివని నీతోడఁ జనునె భాషింప * నతిగర్వమతివి యీయపచారమునను| పతిఁ
బాసియలమటఁ బడుము పెక్కేండ్లు * అదిగాక నీలోన నత్యంతదుష్ట| మదకారణ
ములు దామస రాజసములు* వొదలుచున్నవి దాని పొదలికవలన| సదసద్వివేకంబు
జనియింపఁబోదు* పరిశుద్ధసాత్త్విక ప్రజ్ఞానిరూఢి| మెఱయునందాఁక లక్ష్మీగర్వము
డిగి* మొనయునంతస్తేజమునఁ జిన్నవో యి| తనుమధ్య దివ్యవత్సరసహస్రములు*
ఈవనంబున వసియించి తపంబుఁ| గావింపు మీవున్న ఘనతపోవనము* ప్రకటపల్ల
వదళప్రసవఫలాళి| శుకపిక భ్రమరమై శూన్యభావమునఁ* గనఁబడుఁ జిత్రంబు
కరణినస్లున్నఁ| దనువొందిసువికాసమైయొన్నఁడొప్పు * నానాఁటికెప్పటియైశ్వ
ర్యములని| మానిని నీవు నీమగనిఁ జేరెదవు * తలఁగక శూన్యనిధానాధిదేవ| తలుని
న్నఁ గొల్తురు దపమున్న చోట* హరిశాసనంబిది యవ్వలఁ ద్రోయఁ| దరముగాదె
ఱఁగియాందారినుండుమని* నాతోడఁ బల్కి చెంత వినీతినున్న| ధాతనీక్షించియో
తామరచూలి* స్రష్టయస్వైరువ జగములనీవు| సృష్టిఁ గావింపుము శ్రీహరి చేతఁ*
బరిపాలితంబౌ ప్రపంచంబుఁ గాల| పరిపాకమున శూలి పరిమార్పఁ గలఁడు* కోరి
క యొకటి యెగొని మిమ్ము వంటి| వారికిఁ దపమూన వచ్చు నేయనుచు* నానతియిచ్చి
యాహరిమాయమాయ| యైన వారువహించిరలరియప్పను లె * నేను నానాఁట
నుండియుఁ దపంబున్న| దాననివ్వనమునఁ దలిరాకుబోఁడి* యేను వచ్చిన మొదలి

వ్వనివాఁడి। నానెమ్మనములీలనలఁగఁబారినది* యతివవీరలనిధానాధిదేవతలు। ప
తియన్నఁడింకఁ జేఁబట్టు నోనన్ను* హృదయేశుకృపగల్మికెదురుచూచుచును। మ
దమేదియుశ్యానుమగువయిట్లనుచు * నాదిలక్ష్మికినిమాయారమాకాంత। యీ

మాయాలక్ష్మివిమానారూఢయై వైకుంఠమునకరుగుట.

దారితనతెఱంగెఱుఁగించునపుడు* గలితపుంస్కోకిలకలకుహూకార। ములుకీర
సంరావములుమదభ్రమర* ఝుంకారములుదారశారికాధ్వనులు। పొంకంబుగా
నత్తపోవనంబపుడు * పల్లవవల్లరీఫలదళస్ఫురిత। మల్లిమతల్లికావళిఁజూడనొ
ప్పె* నాచకోరాక్షిభాగ్యపువైభవంబు। సూచనసేయుచుఁ జోణీతలేంద్ర* ఆవ
ననవవిలాసాతిశయంబు। లావేళఁజూచిమేలబ్బెనటంచు * మాయారమాకాంత
మదిసంతసించెఁ। గాయజుతల్లియక్కజపడిచూడ* నోజగదీశ్వరియోయోగివం
ద్య। యోజగజ్జననినీపూర్వనతపము* ఫలియించెనేఁటికిఁబద్మాక్షుఁడిదిగో। కల
యంగఁగలఁడునీకలిమినీకోసఁగి* యనుమాన మేలనీయాకాశవాణి। యనుమాట
విననయ్యెనయ్యతివలకు* గంధర్వకామినీగానము ల్నెరసె। బంధురదేవతాపణవ
ములు మ్రోఁగె* వలచుదక్షిణగంధవాహంబువీఁచె। దెలివిమీటుగ నెల్లదిక్కులఁదోఁ
చె* సముద్దాళిఝుంకారజలదగర్జితము। లమితనర్తనవర్తనాప్సరోయువతి* సరస
మయూరికాసంఘవిభ్రమము। గరుడకిన్నరయక్షగంధర్వసిద్ధ* చారణఫణిదేవ
చాతకోత్సవవి। హారము ల్చెలువారనమరద్రుకుసుమ* సురభిళమంజరుల్సోనలై
కురిసె। సురవరానలయమాసురపాశహస్త* పవనకుబేరాదిబాలికామణులు। తివి
రిసేవింపనేతెంచిరివేడ్క* గురిమీటినెమ్మదిఁగోరికల్వెల్లి। విరియఁగైఁదెలికుంచ
విసరియాడుచును* నారాయణోచ్చారణముప్రధానముగ। నారదమునితంద
నాల్పాడఁదొడఁగె* జలజసంభవశంభుశక్రాదిసురలు। గొలువశ్రీహరిమాయగు
రురత్నరుచులఁ* దళుకొత్తుగరుడకేతనముతో జామ। రలువీఁచుదేవతారమణుల
తోడ* నచ్చరువైనదివ్యవిమానమొకటి। దెచ్చిదానిల్పెనత్తెలిగంటిమ్రోల* నావి
మానవిరాజితామరపుష్ప। పావనగంధసంపదలకు నెగసె* మాయారమావాస
మహితకాసార। తోయజముకరందతుందభృంగములు * దండము ల్వెట్టిరాఁదమ్మి
కంటికిని। బండెఁగోరికెలంచుబలభేదిముఖులు* నాగకులంబుప్రణామంబుఁజేసి।
సాఁగిఖేచరులుప్రాంజలులొనరిచిరి* గంధర్వతతినమస్కారంబువన్నె। బంధుర
ప్రీతిదాపసులుమ్రొక్కిడిరి* యానతులైరివిద్యాధరప్రభులు। లోనుబ్బియక్షపా
ళులుకేలుమోడ్చె* వందనంబులుసాధ్యవరులుగావించి। రందందసేవించిరనిలభా
స్వరులు* సరసకటాక్షవీక్షణవిలాసైక। పరిపాలితాఖిలబ్రహ్మాండతతికి* నార
మానతికినిత్యకళాభిరతికి। శ్రీరాజసస్థితుల్సేకూరినపుడు* ఆయవసరమునన మ్మ
హావిష్ణుమాయ బ్రహ్మేంద్రాదిమాన్యులువినఁగ* లేమనీతపముఫలించెనీభర్త।
నీమీఁదఁగ్రుపనుంచినీతేజమొసఁగి* మహనీయదివ్యవిమానంబుఁబనిచె। మహి

తలక్ష్మీవిభవంబుదై వార* వేంచేయుమనివిన్నవించునాలోనఁ బంచభూతములు నుభళిభళియనుచుఁ* బంచమహావాద్యభంగి ఘోషించె। ముంచెఁగమ్మనితావి ముజ్జగమ్ములను * అజరులుగొనియాడిరమ్మహాలక్ష్మి। నిజదివ్యతేజమొందినముహూర్తమున*ఖరకరకిరణసంగతిరంగుమీఱి। కరమొప్పునంభోజకలికయోయనఁగ*హరికరుణాప్రాప్తినప్పద్మసదన। పరమసంతోషసంభరితయైయొప్పెఁ*బరిశుద్ధకాంచనప్రభమించుమేనఁ।దరుణార్కరోచులుదట్టమై మెరసెఁ*బర్వేందుబింబశోభనముఖాబ్జమునఁ।బర్వెఁబ్రసన్నతాభవ్యసంపదలు* వెలిదామరలఁగేరు వెడఁదకన్గొనలఁ। దలఁగకైశ్వర్యకందళులంకరించె*నమృతపూరములీలనలరుచిత్తమున।నమితకారుణ్యరసాగూఢిమొనసె* లలితరేఖాంఘ్రిపల్లవములయందుఁ।బలుకొత్తదివ్యకాంతామణిమకుట* కీలితవజ్రమౌక్తికవిభాకుసుమ। మాలికావాలికల్మహానీయరుచులఁ*బతికృపాలబ్ధవైభవసమన్వితకు। నతివకునవనిధానాధిదేవతలు*గములుగూడుకయాడిగములుగావించి। రమరువసంతోదయమ్మునఁబువ్వు*లతికాతతుల్వనలక్ష్మిఁగైసేయు। గతినవ్విశేషముల్లణుతింపవశమె*ఆ మహామాయారమాంగనవిభవ। సామర్థ్యశుభవిలాసమ్ములఁజూచి* నిక్కంబుగాఁదననెమ్మదిఁదలఁచి। యక్కమలాదేవియతిభీతిఁబొందె*నే నెలక్ష్మినినాహ్వాదీశుఁడెవిష్ణుఁ।డేనిఖిలచరాచరేశ్వరుఁడనుచు*ననిశంబుఁజింతింతునదియునుగాక।నను బ్రహ్మశివపురందరముఖసురలు* నాదికినాదియౌహరిమూర్తిరాణి। యాదిమలక్ష్మియౌయనిసీలవేణి*యనివినతులొనర్చియభిమతార్థములు। గనిగొల్తురిదిముజ్జగములు నెఱుంగు*నదికల్లఁజేసినేఁడఖిలదేవతలు। నదిభక్తివైదలనిమ్మాదిరాత్మఁజేరి*గామాధవునిదేవియౌజగజ్జనని। యోమహాలక్ష్మి మేలౌనగూర్చమమ్ముఁ*బ్రోవవేయనుచునామ్రోలఁగీర్తనలు। గావించుచున్నారుకమలయుఁగమల*నయనుండు వేరెయున్నారొమామీఁద।వియదాదిమూర్తియౌవిష్ణునిమీఁద* వివరింపవేఱొకవిష్ణుండుగలఁడె।యవురనేనెన్నఁడీయద్భుతంబెఱుఁగఁ* గనుఁగొనలేదెయేకాలంబునందు। వినియు నెఱుఁగనీపింతలోకముల*నిప్పద్మలోచనయేలక్ష్మియనుచుఁ। జెప్పినకథకుఁజూచినవిశేషములు*నిక్కమైయున్నవి నేలక్ష్మినను చు। మిక్కిలిసిరులచే మెఱసినదాన*నిదిబొంకొనిక్కమోయేర్పడియుండ।నిదియేమొకానరాదేమిసేయుదును*గలకంటినోభ్రమగప్పెనోలేక। స్థలవిశేషమొయింద్రజాలవైభవమొ* యివికల్లలైనచోనింతసత్యముగ। సవరొందునేతలంపవశంబుగాదు * ఈభామలక్ష్మిత్వమేసత్యగతుల। శోభిల్లెనిచ్చోటఁజూడనసత్య*గతులయ్యెమద్రమాకలనలన్నియును। మఱినెంచినీవిడమహిమలెట్టివియొ* యిన్నియునిట్లుండనిమ్ము వేఱొక్క। వెన్నఁడేయీకాంతవేఁడినవరముఁ*గరుణింపనున్నాఁడొగాక నావిభుఁడు।హరియెయీపెకుభర్తయైయుండఁగలఁడొ* యీనాతిమదిగురియించినవిష్ణుఁ। డేనాపిభుండగు నేనిసిద్ధముగ* నీవి

భూతియుఁ జెల్వమిందఱు ప్రెగడ। నీవిలాసినినాతఁడే కూడ నేని* నీదేవతలు గొల్వ
నీరీతినిదియు। శ్రీదేవినై మెహరిఁ జెందెనేనియును* నేమఁగుదాననో యెట్లు వేగింతు।
నోమటి శౌరి ననుఁదలంపఁడే మొ* ననుమీఱ నుతిఁగన్న నలినాక్షి యిదియె। వనజ
లోచనుఁగూడి వర్తించె నేనిఁ* దమతమపతులతో దైవతస్త్రీలు। గములయి తగు
మాడికములు సేయఁగను* జారునేత్రాంచలచంచలాగుచులఁ। గోరువారికి సిరు
ల్గొల్ల గానిడుచు* నేలికసానినై యెల్ల లోకములఁ। నేలుచు సరిలేక నింపొందకు
న్నె* పెక్కువేలేంప్లనేఁ బ్రియునితోఁగూడి। యొక్కటలక్ష్మినై యుండితిఁగాని*
యీలక్ష్మిసందాననింతవిచిత్ర। లీలానిరూఢిఁ బాణిచిచెలంగితినె* యింతయునిఁ
కమీఁద నేమిగాఁగలదో। యింతకువచ్చినదెంచుఁ బోయెడిసి* యింతయుఁ జూచెదన
నుమానముడుగ। నింతలోనీచింత లేలనటంచుఁ* గంతునితల్లి బంగరుతమ్మి యింటను।
కాంతస్వాంతమున వెక్కసపడిగనఁగ* నంతలో మ్రోసెనాశాంతరంబులను। నం
తకాహళజయానకగోముఖములు* గాంచనపంకేజకర్ణికనెక్కె। కాంచనకల
హంసికై వడిఁదోఁప* గాంచనగాత్రియక్కపటాబ్జసదన। కాంచనమణిపుష్పక
మమీఁదనెక్కె* యాదేవి దివ్యదేహచ్ఛాయలోలసి। రోపిసి రాలు మెఱుంగులనీ
నె* నిమ్మాడిక్కపుష్పకమెక్కె పెంపెక్క। యమ్మాయలాఁడి యయ్యాదిమలక్ష్మి*
తనుగత తేజమంతయుసుహరించెఁ। గనుఁగొని జగములకు జపడునపుడు* తరుణ
భాస్కరదీప్తిఁ దనసారముడుపఁ। దెరలిమ్రాలినయోషధీలతవోలెఁ* గపటలక్ష్మి
స్వదేహకాంతిహరింప। విపరీతగతిలక్ష్మి విన్ననై యుండె* వెండియు నప్పుడవ్వెడ
లక్ష్మి లక్ష్మి। యండఁబాయని భూలతాంగి భారతినిఁ* గనుఁగొని నేవక్రకిరునితోఁ
గూడి। ఘనతనీరేడులోకముల నేలుచును* బాగుగా వైకుంఠభవనదివ్యోపభోగం
బులనుభవించుటకుఁ బోయెదను* మీరు నాసఖులుగా మీ యొద్దదిష్ట్య। నారులాఁడి
గమఁబన్నగసుండనలయు* నాయాజ్ఞఁదలమోచి నావెంటరండు। మీయభీష్ట
ములిత్తుమీటుగాననుచుఁ* దనవిమానంబుమీఁదనె వాగినుంచు। కొని బ్రహ్మరు
ద్రాదికులుగొల్వఁగాఁగ* జండతేజమున విష్వక్సేనముఖ్య। దండనాయకులుముం
దగిక్రందుమాన్ప* దివ్యగంధర్వగీతికలుసొంపొసఁగ। నవ్యాప్సరోవధూనటనంబు
లెసఁగ* బటహగోముఖశంఖపణవాద్యవాద్య। పటలఘోషస్ఫూర్తి బ్రహ్మాండ
మగల* దైత్రిలోక్యమునుమహోత్సవవార్ధిమునుఁగ। బాళినారదుఁడుశోభన
ములువాడ* నాకాశపథమున హరియున్నపురికి। నాకుహనాలక్ష్మియరిగెనవ్వే

—— లక్ష్మీదేవి విష్ణుదేవునిఁగానక విలపించుట. ——

శ* నరిగిన పిమ్మట నయ్యబ్ధికన్య। యురువేదితేజంబునుబ్బును దక్కి* సర్వస్వతం
త్రతాసంపదలుడిగి। నిర్వేదదైన్యముల్నివ్వటిలంగ* గళితతారావారగాఢాం
ధకార। నిలయమేఘాళిఘనిశయునుబోలి* యొంటిపాటున స్రుక్కుచుండెఁ బ్రా
ణేశు। సంతతవంబునఁ జటిమిమాటాడు* పడఁతికిదురవస్థపాటిల్లకున్నె। గడలిరా

యనిముద్దుకన్నియవంటి* వాలుగంటి కేమొంతవచ్చెననంగ । నీలౌకికస్త్రీలనిఁకఁ జెప్పనేల* చెలులును దేజంబుసిరులువాయుటను। గలఁగినివ్వెఱపడికళవళమొంది* పలుమాఱువిధిమూరిభయమద్భుతంబు।గలయనెవ్వారినిఁగనలేక బెగడి* యావలనీవలనరయుచుఁ గమ్మ। పూవులతావులఁ బొదలెడిపొదల* విమలాంగికమలాక్షు వేమాఱు నెమకి। నెమకిగానకనాత్మ నెటిఁదక్కి వలికెఁ* గటకటా గడుఁ గూర్మిగలచెలులనుచు। నిటకువీరలనమ్మి యేలవచ్చితిని* పతిఁబాసివచ్చినఫలమెల్లఁగలిగె।హితవరులనుబోలి యిందాఁక దెచ్చి* నను నొంటిగాడించినయ మెంచికొనక। చని రాత్మనిఁక నెట్టిసఖినమ్మవచ్చు* నా వెంట నేపద్మనాభుండువచ్చె। నీవన్య నెచ్చోటనిరవొందినాఁడొ* యెక్కడఁబోయనో యేనొంటిఁజిక్కి। మ్రుక్కియున్న తెఱంగెఱుఁగఁడోగాక* విడిచిపోవఁడుచక్క వెదకెదననుచుఁ।గడలఁదమ్ములతావి గ్రమ్మిఘుమ్మనెడు* కొలఁకుకెలంకునకునుబోయియచటఁ।గలయనాలోకించిగ్రమ్మఱితాను* వచ్చినత్రోవ నేవచ్చియచ్చోట్లఁ।బచ్చవిల్తునితండ్రిఁబరికించిమఱల* నొండొకతెరువుననొయ్యనక్కొలని।దండకేవోయియద్దరిఁజూచికుటజ* తరువుల మఱువులఁదమ్మికొలంకు।పొరువుల తెరువులఁబూచుమారంపు* తిన్నెలవెన్నెలతెలిచాయపువ్వు।పొన్నలగున్నలఁబొలుచుపన్నీటి* యేఱులదారులనింపుఁగూరుచున। మేరులయోరల మేలికప్పురపు కుప్పలనిప్పలగొజ్జంగులలరు।చొప్పులఁబిప్పలక్షోణీరుహాముల* నీడలనీడల నెమ్మిగుంపాడు।జాడలఁగ్రీడలశారికల్వెలయు* మావులఁగ్రొవ్వులమకరకేతనుని। మావులక్రేవలమందారసాల* పాళులఁదాళులఁబటుమల్లికాల।తాళులనేలలహైరణ్యవర్ణ* కదళులఁగదళులఖర్జురమూల।పదముల నవములఫలరసస్ఫురిత* నమలను బొదలను నాథుని వెదకి। యదియేమొ కానరాఁడనివితర్కించి* యేకతంబునఁబోవ నెటుఁగాల్లురాక। చీకాకుఁబడితూలిచింతించెనిటుల* నాతపస్వినిదివ్యులర్చింపలక్ష్మి। యైతామరసనేత్రునందకునరిగె* నా దేవిపిలిచిననునుఁగులైనన్నుఁ। గాదనినా చెలికత్తియల్లసిరి* యీవలననుఁగూడి యేతెంచివంచ। నావహుఁడై డాఁగెనడవిలో విభుఁడుఁ* దొలుతటి తేజంబుఁదొఱఁగి విభ్రాంతిఁ।గలఁగియేమియు నెఱుఁగకయున్నదాన* నానలినోదరుఁడాత్మవల్లభుఁడే। కానోపునద్దేవకామినీమణికిఁ* గాకున్న నా చెలికత్తెలనెల్లఁ। జేకొనిహరినేలఁజేరునక్కలికి* యదికల్లయైననాయాత్మేశుఁడెందు। వెదకినలేకనన్విడనాడిచనే* నమనొంటినివ్వనాంతరమునడించి। నెనరులేకరిగిగినెచ్చెలుల్వారియు* దూరంబువచ్చితిదుర్గమార్గములఁ। గూరిమినవలక్ష్మిఁగూడినావిభుఁడు* అదికోరి కొన్నదివ్యవిభూతియొసఁగి। మదినన్నుమఱచెనేమాడ్కి నిచ్చోట* వర్తింతునాకునెవ్వారికతోడు। కర్తవ్యమేమనిగావించుదానఁ* బతియాశ చెలులాశ పాస్సనదేల। గతతోయబంధనక్రమము భావింప* సతనిమాఱుఁగ నేమియల్లవైకుంఠ।గతిఁబోవుదనొ మొంటికానలవెంట* నేయనువుననైననివ్వనిఁబాసి। పోయియప్పు

రిఁ జేరిపొంతకు విభుఁడు* పరతెంచినపుడె నాపడినపాట్లెల్ల। నెఱిఁగించి మఱి త్యజి
యింతు దేహంబు* నేలేని వైకుంఠనిలయంబు సొరఁడు। నాళీకనయనుఁ డెన్నఁడు.
నదిగాక * యతిశూన్యదశ గన్నదదియు నేనున్న। గతి నందు నాపతి కనఁబడఁడేని*
నొంటిగా నచట నేయుండెద ననుచు। దంటయై హరిమాయఁ దరియింపలేక *మురు

——* లక్ష్మీదేవియుద్యానవనమునుండి వైకుంఠమున కేగుట. *——

వేదికడలేని మోహాబ్ధిఁ ద్రెళ్లి। దరిదాపుఁ గానక తల్లడపడుచు* మృదువులౌటను
దూర మేగుటో రువక। పదములు పొక్కఁ బరితపించుచును* వ్రేగుపిఱుందు మనపేఁగు
చన్దోయి। తూఁగనినడల నెంతో తొట్రుపడుచు* నెడద ధైర్యము లేమి నెపఁగు శో
కాగ్ని। పొడమెడు నిట్టూరుపులఁ జొక్కపడుచుఁ* దగుతోడు లేమి నొందైన్యాశ్రు
ధార। జిగిచెక్కులను జారఁ జెదరి చేడ్పడుచుఁ* గ్రూరమృగాళిఁ గన్గొని భయంప
డుచు। దారి నెఱుంగక తహతహపడుచు* నెట్టకేలకుఁ జేరె నింతి వైకుంఠ। పట్టణసవి
ధాబ్ధిపార దేశంబుఁ* జేరి మహాయాసచిరతరగమన। భూరిఖేద స్వేదపూరాభి
షిక్త* తనువల్లి నింతసత్త్వంబును లేక। యను వేదియల్లనల్లనఁ జనుదెంచి* తొల్లిటి
కంటె నెంతో చెన్నుగలిగి। ప్రోల్లసద్రత్నగోపురముల చేత* గుమిగొన్న బంగారు
కోటల చేత। సముదగ్రతర చంద్రశాలల చేత* నవహరిన్మణితోరణశ్రేణి చేత। భవ
నాగ్ర కేతన ప్రకరంబు చేత* విమలకాంచనకుంభవితతుల చేతఁ। గోమరొప్పు ప్రా
సాదకోటుల చేతఁ* గడలాను నవరత్నకాంతుల చేతఁ। గడు నొప్పు విపణిమార్గంబు
ల చేతఁ* జెవులకింపొసఁగు లాసికల మంజీర। నివహ ఝుళంఝుళ నినదంబు చేత* ము
రజవాదిత్ర గోముఖ శంఖ పటహ। గురు కాహళాది నిర్ఘోషంబు చేత* వేణువీణారా
వవితతుల చేత। గాణల నాడెంపు గానంబు చేత* జవనకంఖాణ హేషాధ్వని చేత। ధ
వళ సామజబృంహితరవంబు చేత* నతిదీర్ఘ రథఘుర్ఘురార్భటి చేతఁ। జతుర పౌరా
హ్వానశబ్దాళి చేత* హరిపూజనార్థయాతాయాత దివ్య। పురుష దివ్యవిమానపుం
జంబు చేత* వినతశిరస్కులై వెలయు భాగవత। జనులు శౌరి నుతించు సందడి చేత*
బలరిపు ప్రముఖ దిక్పాలకాన్యోన్య। చలితకిరీటఘర్షణమునఁ జదల* రాలెడు ర
త్నపరాగంబు చేత। నీలవర్ణార్చనానియమకాలమున* నగరుముఖ్య సువస్తులంచు
జనించి। నిగుడి సౌధగవాక్షనికరంబుఁ దొట్టి* వెలువడి దట్టమై వీధుల నెఱసి। య
లఘుపురోపవనానిలాహతుల* భూమి దిక్కుల నభంబును గప్పు ధూప। ధూమసు
వాసనాస్తోమంబు చేత * లలితనిత్యానంతలక్ష్మీవిలాస। ముల చేత బహు తేజ
ముల ప్రోగు చేత * వరలు ననేకోత్సవంబుల చేతఁ। బురుదు లేకలరు స్త్రీపురుషు
ల చేత * నలువొందు వైకుంఠనగరంబుఁ జూచి। దలయూఁచి వెఱగందితనమదిఁ
గలఁగి * వెలవెలనగుచుఁ బూవిలుకనితల్లి। బలుకినక్కనివీవ్రేషుఁ బాధ్యుఁగావించి*
యేను వోయితిని కట్టెయింత యైశ్వర్య। మీనగరంబున కెటువలెఁ గలిగె* నిర్వైభవ
ముగ ఘటియించినవార। లెవ్వరకో చూడనిది మహాద్భుతము* ఏనెలకొసునాఁడుని

ట్టిసంపదలు। గానమిత్తెఱఁగెఱుఁగకయుంటదగదు* కలఁగనేమిటికిం దుఁగలవారి
నడిగి। తెలిసెదఁగాకంచు దీమసంబునను* జని చెంతవనిం దరుచ్ఛటలఁ ద్రుళ్లుచును।
గొనబులేఁజిగురాకుగుంపు గిల్లుచును* సరసమందారమంజరులు గోయుచును। గు
రువిందపందిళ్ల గుబురుదాయుచును* నరవిరి తేనియలం దిగ్రోలుచును। మొరయు
తేఁటులదాఁటు మొనసి దోలుచును* హరువైన తీఁగెయుయ్యాల లెక్కుచును। మ
రువంపుతావికి మదినిఁ జొక్కుచును* మలయుచిల్కలతో దమాటలాడుచును। గలి
కికోకిలములఁ గూడి పాడుచును* నమృతాబ్ధిదరిముత్తియంబు లేరుచును। సుమము
లకై పొదల్సొచ్చి కేరుచును* నంచు వినోదించు హరిణలోచనలఁ। గొండలఁజూ

——* లక్ష్మీదేవి వైకుంఠపురోద్యానమందుండెడు చెలులతో భాషించుట. *——

చి యక్కొమ్మ యిట్లనియె* యిందేమి సేసెద రెలనాగలార। యెందుండి వచ్చితిరి
ప్రోలివారె* యెంతసేపాయ మీరిచటికి వచ్చి। యింతలుగల వెయ్యాపీఁట నేమైన*
వారిజసదనయు వారిజాక్షుండు। నేరితనున్నవారె తెఱఁగింపుఁడనిన* నాయిందిరా
దేవికనిరావెలందు। లోయింతి యేయూరనుండి వచ్చితివి* యీపురిగాక మే
మెక్కడివార। మీపజ్జఁ గ్రీడింప నేగుదెంచితిమి* వనితనుంచి వేసమ్ము వార్తల
న్నియును। వినుమిప్పుడు మురారి వేఱొక్కలక్ష్మిఁ* దెచ్చుకున్నాఁడా మెదివ్య
సౌందర్య। మచ్చెరువు గణింపనలవిగాదెందు* మనుపటిలక్ష్మి తెంపునఁ దూలనా
డె। ననికోపము వహించి యామె వర్జించి* తనుగురించి మహోగ్రతపమాచరిం
చెఁ। గాన శ్రీభావమాకలికి కర్పించెఁ* బరమేష్టి గౌరీశ బలభేది ముఖ్యా। సురలు గొ
ల్వఁ బురంబు సొచ్చి యచ్చెలువ* పరమలక్షణవిభ్రమాత్మయనుచుఁ। బురవధూ
టులు దన్నుఁ బూజింపనలరి* యొద్దికై భూదేవియును బొత్తు నెఱప। ముద్దుకోడలు
వాణి ముదముఁ గావింప* వేలసంఖ్యల దివ్యవిభ్రమాధరులు। బాళి సేవలొనర్పఁ బ
ద్మాక్షుఁ గూడి* సన్నుత వైకుంఠసామ్రాజ్యమేలు। చున్నది సరిలేనియుగు వైభవ
మున* నిదిగొ వార్తలు వింటివే యని నుడివి। యువిదలు తనుఁ బాసి యుండెడు కరుగ*
నవలక్ష్మిలీలాగుణములకుఁ జొక్కి। ధవుఁడును బురజనుల్ దవిలి రటంచు* మానికి తసాం
టుతో మఱిఁ గుందిగుంది। తనపతి విరహవేదన క్రుందిక్రుంది* భూరిరోషజ్వరంబు
నఁ గందికంది। యాఱనివగల దైన్యముఁ జెందిచెంది* మోహతమంబులో మునిఁగి
నద్దేవి। శ్రీహరిమాయఁ దరింతురే యొరులు* ఆరీతి శౌరిమాయా రమాదేవి। కూరి
మిఁ దగిలి మేకొన్నవాఁడనియె* తలఁచి కన్నుల నశ్రుధారలు జారఁ। జెలువేదిని
ట్టూర్పుసెగ ఘోవివాడ* మఱియు నన్నగరిసంపద విలోకించి। సిరము వాంఛిము
కుందు చెంతకే మనుచుఁ* బోవుమనెటి దూలిపోయితి నేని। లావణ్యనిధిఁ గ్రొత్తల
లనఁ దాఁ దగిలి* యున్న విభుండు నా యుపతాపమెఱుఁచి। మన్నించునే కేరి మాటా
డుఁగాక* నావల్ల వచ్చిన నలకువకింక। దైవంబునన నేల ధవుదూఱ నేల* పరితపిం
పఁగ నేల బలువైన తపము। మెరవడి మురవైరి మెప్పించి కాదె* యీసాధ్వికై కొ

నేనింత వైభవము। వాసిగా నేఁడీవలె నుగ్రతపము* గావించియా దయాకరున
య్యానన్య। దేవతాసామాన్య దివ్యవిలాసు * నాయనాథశరణ్యు నాభక్తసులభు।
నాయధోక్షజు నాసదానందమూర్తి* మెప్పించితప్పటుమింపఁ బ్రార్థించి। యెప్పటి
వైభవం బెనసి సుఖింతుఁ* బరమ తదీయతపఃక్రియాసిద్ధి। పరమహాక్షేత్రముక్కు
ఘులాకరంబె * కాని వేఱొకచోటు గలుఁగదటంచు। మానసంబున నెంచి మదినిశ్చ

—✻ లక్ష్మీదేవి విష్ణుదేవునిఁ గూర్చి తపంబు సేయుట. ✻—

యించి* మఱలఁ దా వచ్చిన మార్గంబు వట్టి। యరిగి యక్కోలను చయ్యనఁ జేరి యచట.
నవగాహమొనరించి యతినిష్ఠ మదినిఁ। దవులనప్పసిఁడి కెందామరపువ్వు* ముద్దియ
నెక్కి యమ్ముద్దియ హరికి। ముద్దియఁ గోరుచు మునివృత్తిఁ దాల్చెఁ* బద్మాసనాదులు
బాపురే యనఁగ। బద్మాసనంబునఁ బరఁగఁ గూర్చుండి* వేదాంత నూపురాన్విత పా
దపద్మ। నాదాంత యోగిమానస కేళిసద్మ* నీలనీలశ్యాము నిఖిలాభిరాము। బా
లార్కశతకోటి పటుదివ్యధాము * విరచిత బహుమాయవిద్యావిధేయు। నిరపా
యు హరిఁ దపనీయకౌశేయుఁ* గౌస్తుభగ్రైవేయుఁ గమనీయ వక్షు। నస్తోకగుణద
క్షు నబ్జపత్రాక్షుఁ * గరధృత శంఖచక్రగదాసిచాపు । స్మరకోటిసమరూపు స
త్యానులాపు* మకరకుండల దీప్యమాన కపోలు। మకుటకీలిత వజ్రమణిరుచిశ్రీలుఁ*
జిదమలానందు విజేశుని నాత్మఁ। బదిలంబుగా నుంచి భావించికొనుచుఁ* దానెం
డుదలఁపక తన్మయత్వమున। ధ్యానసౌఖ్యాబ్ధి నోలాడుచునుండె* నొకకొంతదడ
విట్టులు విదయుండఁగను। సకలజ్ఞుఁడగు శౌరి జలరాశితీర* కేళియుఁ గపటలక్ష్మీవిలా
సము। లాలోకమునకు మాయలు గానొనర్చి* నంతలో నొకవింతఁ హారువుఁ గల్పిం
చె। నెంతని వినుపింతునిఁక ధర్మతనయ * కనకపంకేరుహాకర్ణికాగ్రమునఁ। దన
యోగమొకకొంత తరుణిచాలించి* యల్లనఁ గనువిచ్చి యటఁ జూచినంత। నల్ల వై
కుంఠంబునం దెప్పటట్ల* నర్మహర్మ్యమున నన్నళినాక్షుఁ డోడ। నర్మిలిఁ గూర్చున్న
యందమైయుండెఁ* గలఁగన్న చందానఁ గడకే గె మాయ। యలఁతి సవ్వన శౌరియ
పుడు హర్షించె* భోరున మందారసుమవృష్టి గురిసె। దాగున దివిదేవతా భేరి మొర
సె* నాకమలయును నారాయణుండిట్టుల। వైకుంఠమునఁ గూడి వర్తించినపుడు*
నా వేళ శ్రీదేవి హరికి వందనముఁ। గావించి తనకరకమలము లొగ్గిచి* దేవ నీమహి
మంబుఁ దెలియంగలేక। కావరంబునఁ గొన్ని కాఱులు వదరి* యల వేదితత్ఫలంబను
భవించితిని। కలమ నేరము ప్రోవఁగాఁ దగు ననుచుఁ* బెక్కుచందముల నప్పింపుఁ
గీర్తించి। మక్కువ నద్దేవునున్న నవడసె* నీరమామాధవ హేలావిలాస। చారుక
థారహస్యము విన్నజనుఁడు* ధనియగు గుణియగు ద్వారకావాసి। ఘనభక్తిఁ దు
దముక్తిఁ గాంచు నటంచు* గోవిందశర్మ నూక్తుల ధర్మజునకు। నీవిధంబంతయు నెఱి
ఁగించె ననుచు* శ్రీశుకులానతిచ్చిన పరీక్షిన్న। రేశుఁడవ్వలికథ లెఱిఁగింపుఁడనిన*
ననిఘరావనధురాయత బాహుపేర। సనయపావనిజపాంచజన్యహుపేరఁ* బర

నిశాచరదృశాపహధాము పేర।స్వరజారాదరకరాస్త్రలలాము పేర* నిరవద్యత
రహృద్యనిజమూర్తి పేర। శరహారహారహీరసమకీర్తి పేర* నతిలోకయతిలోక
పావపాలు పేర।హితగుణాశ్రితపణాయితశీలు పేర * నంకితంబుగఁదత్కటాక్ష
సంప్రాప్తసంకలితకవిత్వసారస్యరాశి* ఘనతేజుఁడప్పనాగ్రణితనూజుండు।
మనుజపశ్రీలోలు మదనగోపాలు * మనసుననిడివిష్ణుమాయావిలాస।మునుమ
హోత్తరకాండమునుగృతులేసి*రాజిల్లుశ్రీపాపరాజసోదరుఁడు। రాజీవలో
చనారతిరాజమూర్తి*నరసమాగర్భాబ్ధినవ్యకల్పకము। సరసవిద్వత్కవిజనశర
ణ్యుండు* ప్రియమొప్పనగ్రజాశ్రితకీర్తిఁబ్రోచు। నయశాలికంకంటినారసిం
హుండు*సహజమాధుర్యంబుసత్కవుల్మెచ్చ।మహితవైఖరిహరిమాయావిలా
సకృతి* ద్విపదనొనర్చనీప్రబంధమున।నతులితంబుగద్వితీయాశ్వాసమయ్యె**

శ్రీకృష్ణార్పణమస్తు.

తృతీయాశ్వాసప్రారంభము.

శ్రీకరగుణహారశిష్టమందార।లోకరక్షాధారలోభవిదూర * ధారాధర
శ్యామధర్మాభిరామ।కారుణ్యరసధామకల్యాణరామ*యవధరింపుము దేవయ
తివరేణ్యుండు।వివిధవేదాంతైకవిద్యాధికుండు * శుకమహాయోగియస్తనపా
త్రుఁజూచి।ప్రకటవచోవిజృంభణమొప్పఁబలికెఁ * గురుముఖ్యయీరీతిగోవింద
శర్మ।సిరికథనలభీమసేనాగ్రజునకు*వినుపించిదొల్లి యవ్విష్ణుమాయాబ్ధి।మునిఁ
గిపద్మభవుండు మోసపోయినది* దెలుపఁదలంచివాగ్దేవతాచరణ।జలజహంసక
శబ్దసమసూక్తిఁబలికె*రాజబిడౌజధర్మతనూజముష్ట। రాజమదాంధకారఖరాం
శుతేజ*సకలరాజాధిరాజకిరీటనీల।నికరాంశుమధుకరాన్వితపాదపద్మ*యిత్త
పోధనులునీవేకాగ్రచిత్త।వృత్తినాలింపుఁడేవివరించుకథలు*హరిమనంబుననుం
చిహరికథల్వినెడు। దురితదూరులకు నెందుశుభంబులరుదె* లోకులతో నెల్లలో
కముల్మ్రోగియ।నాకాశపర్యంతమంబువుల్నిండి*యేకార్ణవంబైనయెడనట్టికటి
కి।చీఁకటినొంటిగా శేషాహిశాయి* పరమయోగారూఢపరిపూర్ణ భావ।నిరవధి
కానందనిర్మగ్నుఁడగుచుఁ * దనలోఁబ్రపంచమంతయునడఁగించి। కొనినీటఁబవ
ళించికొంతకాలంబు * ఒక్కలీలవహించియుండఁగానతని।చక్కనినాభికంజా
తంబునందు * నలరురజఃపరమాణ్వంశమునను। గలిగెబంగరుచాయగలబాలుఁ
డొకఁడు* భగవంతుమాయకుఁబరికరంబనఁగ।నిగమతత్త్వజ్ఞాననిక్షేపమనఁగఁ*
బొగడొందితనపూర్వపుణ్యోదయమున।జగదుదయక్రియాసంబద్ధబుద్ధి*ఘనుఁ
డైనయజుఁడిట్లుగలిగియద్దివ్య।కనకపంకజకర్ణికాపీఠమెక్కి* యలదేవుముఖము
నవాత్మీయదృష్టి।నిలిపిబద్ధాంజలినిటలంబుఁజేర్చి*దనుఁగన్నతలుకుహెబుప్రమ్మి

——❀ బ్రహ్మనారాయణునిచేవరంబువడసి ప్రపంచనిర్మాణంబు సేయుట. ❀——

తేనియలకైనదైనపలుకులనిట్లనిపొగడె * నోసత్యసంకల్పయోదయాకల్ప। యోసాధుజనసేవ్యయోబుధస్తవ్య * యోదేవమయరూపయోవిశ్వదీప। యోవిముక్తాశ్రయయోభక్తసదయ * యోజగదీశ్వరయోసురప్రవర। యోజనకదయాసముజ్జ్వలదృష్టి * ననుఁజూచిప్రోవవేనలినపత్త్రాక్ష। నినునమ్మియున్నాఁడనీవెకాదిక్కు * నీయందజనియించునిఖిలలోకములు। నీయందవర్థిల్లునీయందయడఁగు * వేదవేదాంతార్థవిద్యావిధాన। మైదివ్యమాయామహత్త్వంబువలన * వలసినచందానవర్తించునిన్నుఁ। దెలియశక్యంబెమాదృశులకునధిప * యేకడనీకంటెనితరదైవంబు। లేకుంటకునభోవలీఘతమంబు * భూరిరత్నాకరంబులుసాక్షిగావె। యారయజగదీశుఁడనమింతువీవ * సర్వాత్మకుఁడవీవసర్వంబునీవ। సర్వపూర్ణుఁడవీవసర్వాంతరాత్మ * సర్వంబునందీవుసాక్షివైయుందు। సర్వంబునీయందుసర్వదాయుండు * మహినిసర్వంవిష్ణుమయమనుశాస్త్ర। మహితవాక్యంబప్రమాణమిందులకు * ఖైలునీయందసంభవమైనకతన। నాలీకనయననయనంతుండవైతి * పృథివినీవుసముద్ధరించినకతనఁ। బృథుకీర్తిభూధరాభిఖ్యుండవైతి * జలశాయివైనీవుసవరొందుకతన। నలరుచునారాయణాఖ్యుండవైతి * నఖిలతేజములునీయందున్నకతన। నఖిలపావనపరమాత్ముండవైతి * ప్రాణానిలంబవైపరగినకతన। నానందరూపసర్వాత్ముండవైతి * ప్రకృతిరక్షకుఁడవుపరమపూరుషుఁడ। వకలంకుఁడవునీవయాద్యంతరహిత * పంచభూతాత్మకబ్రహ్మాండకోటు। లంచితంబగునీమహామాయయందు * నుదయమందుచుడిందుచుండుబుద్బుదము। లుదధిఁబుట్టుచుడిందుచుండుచందమున * నీవచఃకలనలునిగమాదికళలు। ఈవిశ్వమెల్లనీయింద్రజాలంబు * ద్వాదశాదిత్యులుదహనుండుశశియు। నాదితేయులురుద్రులనిలభాస్వరులు * వసువులుమొదలైనవారునీయంద। పొసఁగఁబుట్టినశించిపోవుచుండుదురు * తగునచ్యుతఖ్యాతితలఁపఁగానీకె। గగనాదిరూపయౌకాలచక్రంబు * నీకేళికృత్యమైనెగడుచునుండు। నీకునీడెవ్వరునిరవగ్రహుఁడవు * కూటస్థుఁడవనంతగుణుఁడవుసత్య। పాటవంబునమించుబ్రహ్మంబవీవ * యనిపెక్కుభంగులనభినుతిసేయు। వనజగర్భునిఁజూచివాత్సల్యమునను * భువనముల్నిర్మించుబుద్ధివహించి। వివిధరహస్యముల్వెన్నుఁడాతనికి * దయనుపదేశించితగసృష్టిసేయు। వయినంబుఁబోధించివాక్సిద్ధినొసఁగి * కామరూపముకామగమనంబునిచ్చి। యీమాడ్కినడచుకొమ్మనసిపలికి * యాయనరచనకునసుకూలముగను। మాయనేమించియమ్మధుకైటభారి * యంతర్హితుండయ్యెనంతనయ్యజుఁడు। నంతనిర్దిష్టవిద్యావివేకమున * మిగులఁబ్రబుద్ధుఁడైమెఱసినమస్త। జగములునిర్మింపఁజాలినమహిమ * వహియించికోటిదివాకరప్రభల। రహిమించియయ్యుదారప్రభాంశమునఁ * గనకమయాండమొక్కటిఁజేసిదాని। పనిఁబూనియున్నీటిపయినిదేలించె * బైచిప్పక్రిం

దిచిప్పయునొప్పమీఱ।బయలయిలోనఁబై భరణిరూపమరఁ* గమఁజుల్కనై వా
ర్ధికల్లోలపాళి।నడఁగకఁదేలుచునయ్యండమాలరు*నంతనంతర్గతుఁడై పద్మజుఁడు
త।దంతరంబుననిల్చె నాకాశమునను* అనిలంబుదానిచేననలంబుదాన। వనమం
మునధరిత్రివరుసనిర్మించి*యందుపై వెలసెసప్తావరణములు।మందవిస్తృతిఁగాం
చిమహదహంకార* గగనమారుతపావకపయోధరాఖ్య। లగుచునొండొంటిద
శాంశతమించి* యారీతిసృజియించియెల్లలోకములు।భారమంతయుధరింపఁగవ
సుంధరను*గీలించియండఁబుక్రిందికర్పరము।నాలుగంచులుమ్రోవనలరహత్తిం
చి* బహుకోటియోజనప్రవితతంబగుచు।మహీయనైనయమ్మహీమండలము
నఁ*గలభాగమొకకొంతఁగడపలఁజేసి। యలనట్టనడిసీమనాలవాలంబు*చందా
నఁగనుపింపఁజక్రవాళంబుఁ।బొందుగానిలిపియబ్బ్యామీధరంబు* నడిచక్కిదేవ
తానగముదాపించి।యెడనెడఁగైలాసహేమకూటాది* ఘనపర్వతములనేకము
లుగల్పించి।యెనిమిదిదిక్కులనేర్పాటొనర్చి* యాదిశాకోణంబులోననైరావ
ణాదిసామజసమూహముఁబ్రతిష్ఠించి* మఱియునంతర్ద్వీపములతోడసప్త।వన
ధులుప్రకటించివసుధమున్నగను*నాలుగుమూఁడుక్రిందటిభువనములు।పైలో
కములునన్నిబాగుఁగావించి*పదునాల్గుజగములేర్పడవెలుఁగింప।సహస్రకరసహ
స్రముగలవాని*గురుతేజుఁద్రిగుణాత్మకునివేదరాశి। ఖరకరుఁబుట్టించికడుప్ర
భావమున*నేనూఱుకిరణంబులిలక్రిందిజగము। లోనవెలుంగింపనొగిపైజగము
లఁ* గడమరశ్ములమూఁడుఁగట్టడఁజేసి। కడిఁదివేవెలుఁగులఖద్యోతుఁడెపుడు*దెర
లకవలయాద్రిఁద్రిమ్మరుసటులఁ।బరగించియమ్మహాపర్వతంబవల* రవికిరణము
లువారకయుండగాఢ। మావృతమిస్రముకజ్జలాకృతినిండఁ* బొనరించినేలపూఁ
బోఁడిముత్యాల।గొనబుమేల్కట్టుబాగునమిటారింప*నుడుమండలముమింటనొ
లయించితగిన। యెడలమండలములనేకముల్వన్ని* యీరేడుజగములనెడలేక
యుండఁ।బూరించినటువలెభూతభేతాళ*శాకినీగ్రహపిశాచక్రిమికీట। కాకోద
రానేకఖగమృగానీక*నరసురామలజననంబునొందించి।పరిపరిగుణములుపరిపరి
క్రియలు*పరిపరిరూపులుపరిపరిగతులు। పరిపరికులములుప్రౌఢిఁగల్పించి* మఱి
యునుదినపక్షమాసర్తువర్ష।పరిమితకాలంబుభానుప్రచార* కలనచేవెలయించి
కాలపక్వమునఁ।బొలియుప్రాణులకర్మములకనుగతులు*చెలువుగానేర్పరించిస
మస్తలోక।ములమీఁదఁదనకొక్కపురిసంతరించి*యఖిలలోకోన్నతుండైమిం
చునాల్గు।ముఖములదొరతంత్రిముఖ్యాంశమొంది* కైలాసమునభూతగణములు
గొలువ। ఫాలాక్షుఁడుచెలంగుఁబార్వతిఁగూడి * యాయాయిదిశలకుహరిశిఖి
ప్రముఖు।లాయజునాజ్ఞచేనధిపతులైరి*హరిపెక్కురూపంబులందియాసృష్టిఁ।
గరుణఁబ్రోచుటకనేకనివాసములను*వసియించివిహరించువసుమతీనాథ। వసు
వులురుద్రులువాసవాశ్వినులు*మనువులుదానవామరసిద్ధసాధ్య। మునినరగం

ధర్మముఖ్యులుజ్ఞాన*విమలనాఁదగుచుదురువిహగముల్మృగములు। లదనమాక్రిమికీట
కాదులుపసులు*పరగునల్పజ్ఞానపరజంతులనఁగఁ। దరుశైలగుల్మలతాతృణాదుల
గు*చరణముల్లే నివజ్ఞానమూర్తులన। ధరమించునీసమస్తప్రాణితతుల* వెలయు
లోకము లెల్ల విష్ణునిమాయఁ। గలిగినకాలచక్రంబునఁజిక్కి* బహువిధసంపత్ప్ర
భావవిలాస। సహితంబులగుచుండుమను జేంద్రవింటె* ఈ తెఱంగునజనియించి
నజంతు। జాతంబుసత్వరజస్తమోజాత* శమదయాహంక్రియాసత్యమద్మాన।
మమకారమాత్సర్యమగ్నమై మెలఁగు* తముసుంచుకొనుచుజస్తమములఁబుట్టు।
నమితదురాగ్రహాహంకారములను * గలుషాత్ములై శాంతికరుణాప్రబోధము
లు లేక హరిమాయముఱు వేదిజనులు* భవపంకమగ్నులై బహుఘోరమశి। నివ
హదుర్గతులను నెగులుఁజెందుదురు * సుసహితసాత్వికశుద్ధమానసులు। శమద
యావినయసౌజన్యముల్దాల్చి*శ్రీహరిసేవాపిశేషస్థమున। మోహాలతావళు
ల్మోదలంటనఱికి* సముదారసుజ్ఞానసామ్రాజ్యమపి। బ్రహ్మాండంబుగాంతురే
భంగంబు లేక * కావునరజమును(గ్రంథుతమంబు। భావంబునొనీకిపటుసాత్వి క
మునఁ*బురుషోత్తమధ్యానపూతుఁడై పుణ్య। పురుషుండుగనఁబగుభోగమోక్ష
ములు* ఈజాడలెఱిఁగియు నెఱుఁగక యటుల। రాజసగుణరాశిరాజీవభవుఁడు*
తేజంబుఁబ్రాభవస్థితిఁగాంచిజగము। పూజింపదుర్మదస్ఫురితుఁడై యుండె*నీహా

——*బ్రహ్మకొలువుదీరియుండుట.*——

లుపునసకలేశ్వరత్వంబుఁ। బ్రాపించెఁదనకనుపటురాజసమునఁ * దానెపో బ్ర
హ్మనునని చేతఁగలిగె। నీనలినభవాండమింతకునే నె* కారణభూతుండఁగలఁడె
నాకంటె। వేఱొకఁడధిపుఁడీపిశ్వమందనుచు* బ్రహ్మణ్యదేవుఁడౌపద్మాక్షుమా
య। బ్రహ్మాండకోటులుద్భవమౌటఁగనక* నతనిమాయారూపమఖిలప్రపంచ।
మతఁడూనుమాయకేననురూపసరణి*దీపించుమాత్రమింతయెకదాయనక। నా
పూర్ణదురహంక్రియాత్ముఁడై మఱియు*శౌరిమాయాధ్వస్తశస్త్రప్రబోధ। సా
రుఁడై యొకవేళసత్యలోకమునఁ*దమరొనర్చినసృష్టిఁదగఁబొన్నపించి। ప్రసాదం
బుతోనుపబ్రహ్మలుగొలువ* సగరుణాపాంగవీక్షణములబ్బుటకు। ముకుళితహ
స్తులైమునులాశ్రయింప*మనువులుదెల్పనుమతివేళగాక। మనువులంచితవేదమ
నువులఁబొగడ*బృందారకేంద్రవహ్న్యాయమాదులడరు। సందడిమాన్పిపార్శ్వ
ములఁసేవింప*గరుడఖేచరయక్షగంధర్వసాధ్య। వరులగ్గమైనసేవలుఘటియిం
ప* మంజులస్వకిరీటమణిరుచులెల్లెలుఁగఁ। బంజులవారొనాభాస్కరుకన్నులువఁ*
జంపమున్నగుగ్రహావాచ్ఛాయములుతార। లందండసలిలిదిజోహోరులొనర్పఁ*
జారు వేషములూనిసరిదబ్ధిపర్వ। తారణ్యములుచూడ్కులలరదర్శింపఁ*దళుకుకుసుం
దనపు కెందమ్మిగద్దియను। నెలకొనిబలుకుపల నెలఁతతోఁగూడి * నలువిధములనటన
ములభినయము। లలరనచ్చరులాడునాటలయొజపు * వేడుకలూఱఁగాపీణయ

ల్మీఁటి।పాడెడుగంధర్వపతులరక్తియును* మురళీరవామృతంబునసొంపొనర్చు।
సరసనాగాంగనాజనముసోయగము*లలితమహేంద్రజాలములమెప్పించు।నల
సిద్ధవిద్యాధరావళినేర్పు*ప్రకటసద్గుణయూధభారతీనాథసకలేశయనుదేవసమి
తికీర్తనలు*అడరెడుప్రేమతోనవధరింపుచును। గడువేడ్కనిండోలగంబుననుం
డి*తావినిర్మించినదైవతకోటి।సేవలనీలీలఁజిత్తముబ్బగను*ఘనరాజసమునను

—*బ్రహ్మదేవుండువిష్ణుమాయచేమోహితుండైసభాసదులఁజూచిపలుకుట.*—

ఖశ్రీలుఁదొలఁక।మునులువేల్పులువినమురువొప్పబలికె *బ్రహ్మాండమంతయుఁ
ప్రౌఢినొనర్చి।బ్రహ్మపదంబునఁబాయకనిలిచి*పొడమినప్రజలతోభువనంబులె
ల్ల।నడుపుచున్నాఁడనునాయంతవేల్పు *గలఁడెయొయ్యెడలలోకములునావల
నఁ।గలిగినవింతలోఁగలవారికెల్ల* నెక్కుడౌదేవుండనేఁగాకవేరె। యొక్కఁ
డునాసాటికున్నాఁడెచెప్పుడ* నేనెలోకములెల్లనేలెడువాఁడ। నేనెలోకములె
ల్లసృజియించువాఁడ*నేనెలోకములకింపెనయించువాఁడ। నేనెలోకములెల్ల
హింసించువాఁడ*నేనెపూజ్యుఁడసకలేశ్వరేశ్వరుఁడ। దానవులారయోతాప
సులార*యోవేల్పులారమీరురుభక్తినన్నె। దైవంబుగానెంచితగిలికొల్వుం
డు*వలసినవరములవ్వారిగానిత్తు। వలదన్యభజనంబువలదుసంశయము*పదు
నాల్గుజగములపదవులమిమ్ముఁ।బొదలింపఁగడఁగ్రొయ్యఁబోషణసేయఁ*గలవాఁ
డననిమెలుంగరెబుద్ధినన్నుఁ।దలఁపుఁడుసర్వస్వతంత్రునిగాఁగ*నింద్రియావళి
గెల్చిమెపుడునిర్విఘ్న।సాంద్రయోగానందసామ్రాజ్యపదవి* యేలుచునెందే
యథేచ్ఛఁగ్రీడింపఁ।జాలినయోగికాశ్రయవస్తువేన * పరమాత్మనేననిభావం
బుఁజేర్చి।మఱియొండుఁదలఁపకమహిమాఢ్యులగుచుఁ * దపములొనర్చునుత్త
ములకునిత్తు।నుపమింపరానిసాయుజ్యపదంబు* ననితానుదానెయయ్యెఁజుడుప్ర
మోద।వనధినోలాడుచువర్ణించికొనఁగ * వినియంజలులొనర్చివినతులైయత
నిఁ।గనుఁగొనిపొగడిరక్కడివారలెల్ల*యిదిసత్యమనివచియించిరిబ్రహ్మ। లిదమి
ద్ధమనిరిమునీశ్వరులెల్ల*ఇంద్రాదిదిక్పాలులీలాగెయనిరి।చంద్రసూర్యాదులుస
హజార్థమనిరి*తప్పదీమాటనిదానవులాడి। రొప్పిరినిజమంచునురగశేఖరులు*గ
రుడాదులీసూక్తిగల్లగాదనిరి।పరమార్థమనియొడఁబడిరిదేవతలు* సిద్ధమౌనని
మునిశ్రేణికీర్తించె।సిద్ధులుసంస్తుతించిరినిక్కమనుచు * వీరువారనివేరెవిభజిం
పనేల।యారచ్చఁగలవారలందఱువ్వేళఁ* గొనియాడిరమ్మహాఘోషమంబుధి
ను । ఘనఘుంఘుమఘుమ ధ్వనిఁగ్రిందుబరచె * వనజసంభవు నంతవాఁడు
నవ్విష్ణు । ఘనమాయ కొలఁదిఁదాఁ గానఁడనంగ * మొఱకులై పుడిసిట
మునిఁగి కాఱఱపు । లఱచు మాధాత్మ్యుల ననఁబనియేమి * ఈరీతిఁ త్రిభు
వనాధీశ్వరత్వమునఁ । దోరమౌమదమూని తోయజాసనుఁడు * చెలఁగియా
త్మస్తుతిసేసుకొన్నపుడు।బలుసింహగర్జకుఁబ్రతిశబ్దమిచ్చు*గిరిగుహాంతరముల

క్రియనిర్జరాము। లెటుకమాలినుతించు పెల్లనాలింది* నలువలు పెక్కండ్రు నలు
వొందుటడఁగు। టలళోకఁగన్న దీర్ఘాయురున్నతుఁడు* ఒంటి నైనఁ బ్రళయమహాం
ధి వోఁకాలి। బంటిగాఁదిరిగినభయవిదూరుండు* దొలఁగింపరానిమృత్యువుఁ బా
ఱఁదోలి। కలకాల మొక బాల్యగతిమించు ప్రౌఢ * బలునీటఁ దేలునర్భకుకుక్షిఁ జె
కుర్క। నలినజాండములుగన్న ప్రభావశాలి* హరిహరకరుణ లేకాకారమైన। కర
ణిభక్తిజ్ఞానకలితుఁడై మేటి * హరిమాయలకుఁజిక్కియటునిటుదిరుగు। నరులవి
లోకించినగుజ్ఞానరాశి* ఘనకీర్తిశాలిమార్కండేయమౌని। కనలునలేచియుగ్ర
బ్రహ్మాండ* తులితమాతనదీర్ఘదోర్దండమెత్తి। కలయనందటికలకలమువారిం
చి* యాదేవతాజ్యేష్ఠునదరంటఁజూచి । వేదశాస్త్రపురాణవిద్యలన్నియును*
మూర్తిఁదాల్చి ప్రమాణముగవచియించు । స్ఫూర్తినంబుదఘోషముననిట్టులని

——* మార్కండేయమహాముని బ్రహ్మదేవునిఁ దరస్కరించిపలుకుట. *——

యోఁ*బరదైవమును మహాబ్రహ్మయోగియును। బరమాత్ముఁడును జగద్భర్తయునా
ది*పురుషుండు బ్రహ్మాండపుంజనిర్మాణ। పరుఁడు పోషకుఁడును బరిహర్తభక్త*వర
దుఁడక్షరుఁడనిర్వాచ్యుండనంగఁ। బరగువిష్ణునిఁదలంపక నిన్ను నీవె*యన్నిటికధి
పతివని ప్రస్తుతించు। కొన్నఁబాటింతురే కోవిదుల్బ్రహ్మాణ * నిన్నఁగాదఁటమొ
న్న నీవు జన్మించు। టెన్నిటి లోకంబులిపుడుద్భవించె* నపుడె ప్రభుండవై నటువలె
నకట। స్వపితయౌ విష్ణునిఁజర్చింపవైతి। నారాయణుని నాభినలినంబునంద* పా
రమహాపుణ్యఫలవిశేషమునఁ। బొడముటమఱచితే బుద్ధిరాజసము * గడుమించి
యున్న నెక్కడివివేకంబు। పూర్వజన్మసహస్రముల నెట్టితపము* సర్వాత్మహరిఁ
గూర్చి సంఘటించితివో* యాభవ్యఫలసారమపద్మనాభు। నాభిపద్మముననిజ్జని
యింపఁజేసె* నానాఁటనుండితోయజభవుఁడను ప్ర। ధాననామముఁ బూనితత్ప్ర
సాదమున* జగములు సృజియించి స్రష్టవై యెన్నఁ। దగిన బ్రహ్మవిరించిధాతృవా
ణీశ * చతురాననాదిసంజ్ఞలువహియించి। ప్రతిలేకమించితిపర్యాయమునను*
గొంత ప్రభావంబుఁ గూర్చి పెంపొసఁగి। యింతవాసినొనర్చియీడేర్చి నిన్ను*బ్ర
హ్మపదంబునఁ బాటించియునిచి। బ్రహ్మబోధంబునఁ బ్రాజ్ఞునిఁ జేసి*యేలిన మేలో
కయింతయుఁదెలియఁ। జాలమిగర్వించి సర్వాంతరాత్ము * బ్రహ్మణ్యదేవు నాబ్ర
హ్మయోగీంద్రు। బ్రహ్మాండనాయకు బ్రహ్మస్వరూపుఁ* బ్రకృతిపూరుషభర్తఁ
బరమునననంతు। సకలజగత్సృష్టిసంహారకరుణిఁ * గాలకర్మాతీతుఁ గాలాత్ముని
త్యు। నీలోననీ వెలినిండిన పూర్ణు*నినుఁగన్నతండ్రిని నెమ్మి సేవింప। కనిశంబు స్వా
మిభృత్యన్యాయసరణి* నెఱపకజ్ఞుండవై నేనెదైవంబ। నెఱిఁగిన న్నెభజింపుఁడీ
మీరలనుచు* నీనిండుకొలువులో నెట్టులాడితివి। పోసిపోనీక నైనబోధంబుఁ దెలి
సి*ప్రబలుమటన్నయప్పలుకులుదనకు। నిబిడరోషమొనర్పని ర్వేదమొందిబంధు
రమతిమౌని బ్రహ్మయాసత్య। సంధునిఁగనియీసు సంధిల్లఁ బలికె*హరిప్రభుండు

—— బ్రహ్మ మార్కండేయునకుఁ బ్రత్యుత్తరంబిచ్చుట. ——

నుబరమూర్తుఁడా నేని|పరిమితిజగములుసంఘటింపంగ*వలదంటి నేనన్నవలెఁ
బ్రాభవంబుఁ| జెలువొందసకలైకసేవ్యుఁడై బ్రహ్మ* పదమున నెలకొని ప్రజలఁ
బాలింప|కుమటారియూరకయుండ నేమిటికి * నవుర చెప్పితివి నే నాతని నాభి|నవ
తరించినమాత్ర నధికత చెడెనె*స్థానమొక్కటి లేక జనియింపదెద్ది|యైనయందుల
కేమియవ్వలవినుము*ఉదయింపఁడే సూర్యుఁ డుదయాద్రిఁ దొలుత|నుదయాద్రి
కంటె నెంతో కాంతిఁ గనఁడె* పుట్టండె మారుతాపుండు చెట్టునను| జెట్టుకంటెను
దగ్రశిఖలరాజిలఁడే * మౌక్తికమణి జనింప దెశుక్తియందు|శుక్తికంటెను విభా
స్ఫురణఁ జేకొనదె* సరసఫలంబుపొసంగ దే విరిని| విరికంటెనుపయోగ్యవృత్తివ
ర్తిలదె * ఘనసారకము వాడఁ గల్గదె యనఁట|ననఁటికంటెను వాసనావాప్తిమ
నదె*నావిధంబున నేను హరియందుఁబుట్టి|తివి మైనంతకంటెను మేటినైతి* నేజ
నియించినహేతువువలన|నీజగంబులుగల్గి నిరవొందెఁ గాక* నిన్నాళ్లు సృజియిం
పకేమిటికుండు| వెన్నుండు తన కేయవ్వరవు గల్గి నను*యే విని ర్మించిన వే కాక జగ
ము|లావిష్ణుఁ డొనరించినవియివియనుచు* నీవు గన్నది గల్గె నేసయుఁ దెలుపు|మావి
నిమొక వేలుమడిచిమానింత్ర* ఈమరుద్గణములునీమను ప్రభృతు|లీమహామును
లీదిగీశులీవసువు*లీరుద్రులీసాధ్యు లీసిద్ధముఖ్యు|లీరాకుసోత్తము లెల్లనామాట*
వినియూఱకుండఁ గా వెడఁగుతనాన| ననుఁ జిన్నఁ జేసి జనార్దనుఁ బొగడి * యేమి
నిపలికితి విందఱికంటె|నీమహిమ ఘనంబె నీపాటి తెలివి* యీయున్న పెద్దల కేరికి
లేక|పోయె నేమతి యేమిపోమంచిదయ్యె * నీజగన్నాయకు నీదేవదైత్య|పూజి
తు నీగుణాంభోధి నీసభను * జేరికిఁ గొనక దూషింపరాదనక|క్రూరుఁడవై నో
రఁ గొలఁదులువదరి * ధిక్కరించితివి బుద్ధియొకింత లేదె| యొక్కడిమునిపని న్నె
మనవచ్చు * ననితను నిందించు నరవిందభవుని|గనుఁగొని ఘనచంద్రకామయూ
ఖముల*సరిమూఁగు మందహాసశ్రీలురుచిర|తరరత్నముకుర సౌందర్యాభిరామ*
మృదుకపోలములకు మెఱుఁగు వెట్టంగ|బదరకత న్మోఘభావంబడంపఁ* దలఁచిను
ధారసధారలూఱఁగను|బలికెన మ్మునికులాభరణంబు మఱల* నేలనిందించెదవె
దురుఁ దన్నెఱుఁగ|జాలకనీలీలజలజాతగర్భ*హరికిని నీకు సహస్రాంతరంబు|మఱి
యు నెంచిన హస్తిమశకాంతరంబు*అలమహాగిరిపరమాణ్వంతరంబు| దెలియకఁ
బలికినఁ దెగడరె నిన్ను * భావింప నీ బ్రహ్మపదమిదియెంత | నీ వెంతకనిసిన నీశక్తి
యెంత* యతని దాసుని దాసుఁడగు వాఁడు గన్న|ప్రతిభ నీకున్నదే పరుషోక్తు లేల*
ఘనరాజసంబునఁ గన్నులారంగఁ| గనియు నెఱుంగవక్కమలాక్షుమహిమ*వే
దంబు లెవ్వనివినుతిస ల్పెడిని| వేదాంత మెవ్వనివిధముఁ దెల్పెడిని*యారహస్యజ్ఞా
నము డుఁగుఁ బట్టించి|కాఱువాదములకుఁ గడఁగి నావిపుడు*ఎక్కడి విష్ణుఁడీ వెక్కడ
నహహా|యొక్కడెక్కడయిది యెటులొర్వవచ్చు*నినువంటి బ్రహ్మలానీ రేజనాభు|

ఘననాభిజనితపంకజమరందమున* నెందఱుపుట్టిరో యెందఱు స్నారో।యెందఱు
చదిరోనీవిదియెఱుంగుదువె* యొనరించినాఁడ నే నొక్కయండమనుచుఁ।గనుఁగొ
నకున్నావుగదయిటువంటి* కమలజాండములసంఖ్యములుపుట్టించి।కమలజులం
దఱాఘనునిగర్భమున* నేసంభవమునొందియిటువలెఁబెరుగు। నీసందులోఁజనిరి
రువురబ్జజులు* ఆయజాండములలోనలవడు ప్రాణు। లాయనయందెలియ్యాం
జైరివినుము *ప్రాణిగణాకీర్ణ పద్మజాండంబు। లానిత్యమూర్తియందనవర
తంబు* దండియైతండోపతండంబులగుచు। మెండుగాఁజనియించు మేడిపండ్లవ
లెఁ* గాలపక్వమునభగ్నములగుచుండుఁ। జాలుగానొకకొన్నిజలజజాండము
లు* గగనభాగముననక్షత్రసంఘములపగిదిదృశ్యాదృశ్యభంగివర్తించు*నామ
హామేయమాయానాటకుండు।కామించియొక్కకేళిఁగైకొనినిన్ను*బోటిబ్రహ్మ
లచేతఁబుట్టించిపనుచు।లాటకై బొమ్మరిండ్లమరఁగట్టుకొని*దగిలియాడెడులీలఁ
దనమ్రోలనిట్టి।జగములస్రష్టలజనియింపఁజేసి* వరలఁగానొక్కఁడై వారిలోఁ
దాను।దిరుగుచునుండునద్దేవునిదివ్య*లీలలెవ్వారికిలెక్కింపరాదు।బాళిమైనిదిత
నపన్నినకపట*కృత్యంబయనియందఱెఱిఁగెదరనుచుఁ।బ్రత్యేకముగనిదిబ్రహ్మ
సృష్టియను* భావంబుతోజనుల్ భ్రమయుటకొఱకు।నీవలనజగంబునెగడఁగఁ
జేసె*హరిమాయయీవిశ్వమునిసూక్ష్మమతులు।పరికింపుమరుస్థూలభావులింత
యును*జింతింపుమరుబ్రహ్మసృష్టియటంచు।భ్రాంతులేదియుఁదలంపకఁజరింపు
మరు* ఘనవర్ణునకుసృష్టికర్తవై దొలుత।జనియింపనింత తేజముగల్గెనీకు* నస్మ
దాదులుదివ్యులర్చింపఁగొంటి। విస్మయప్రదమైనవిభవమొందితివి*యింతచాల

——✻ మార్కండేయమహాముని బ్రహ్మకువిష్ణుమహిమఁదెలుపుట. ✻——

దెనీకుహేమాబ్జగర్భ।యింతేలయొక్కగోప్యమెఱిఁగింతువినుము* నీవుపుట్టకము
న్నఖిలలోకములు। కావహిల్లినప్రళయముననుల్లోల*కల్లోలములునింగికడలా
క్రమింప। నెల్లెడజలమైనయేకార్ణవమున* నే నొక్కరుండనన్నీటఁదోడొకరిఁ।గా
నకబెగడినల్లడలుసూచుచును * బడలుచుఁగ్రుగ్గోడువడిమోరటిలుచు। నెడనెడ
మునుఁగుచునెగసియీఁదుచును* జీకాకుఁబడితాళ్మిసెదరివిభ్రాంతి। నెక్కడకే
గుమనెయ్యదిదిక్కు* వ్వానియెక్కుడుశివుఁబూజింతునతని।గానమివ్వేళనెక్క
డఁదాఁగినాఁడో* సచరాచరములైనజగములువ్రలిసె।నిచటనెట్లుచరింతునెచ
టనాదేవుఁ*గనుఁగొందునిఁకనేమికర్తవ్యమనుచుఁ।దన్నుచుగాఢాంధతమసం
బులోనఁ*బలుగాలిఁజెదరితుంపురులుమోవాలయఁ।గలఁగుచుఁదగదొట్టిగాసిఁ
జెందుచును* దరిలేకఁదిరుగునంతటనొక్కచోటఁ। బరితస్ఫురత్ప్రభాపటలచిర
త్న* వరరత్నరత్నంబువలెఁగ్రొమ్మెఱుఁగులు। నెఱయనల్లడలమునిగుడించువా
ని*నీనఁగానిగనిగలిగురుమఱ్ఱాకు। సానుపునశయించిభాసిల్లువాని*మంజీరమేఖ
లామణిహారకేయూర।మంజుకుండలదీప్తిమానైనవాని* లేవెన్నెలలఁబుక్కిలించి

నోయనఁగ। మోవి పైఁజిఱునవ్వు మొలిపించువాని* వసి పాపఁడయ్యుఁ దాఁబె
న్నెడుపనుల। నెసపరిప్రోడలాఁ గొలయించువాని* బ్రహ్మాద్యనుగోచరతఁ
జెందువాని। బ్రహ్మాండబీజమై పరగినవాని * నీలనీలాంగుఁడై నెఱిమించువాని।
బాలునొక్కనిఁ గంటి పద్మజ వింటె* కని జగత్ప్రళయమై కడలు విన్నాను। కొనియు
న్నయినీటికుప్పపైఁ దేలి* యాడుగద్దరి ముద్దులయ్యయీబాలుఁ। డేడనుండె నొ
తొల్లి యెవ్వఁడొ యితఁడు* గరము వింతయ్యె నిక్క పటబాల్యంబు భరియించు పనికిఁ
బాల్పడునొక్క దివ్య* పురుషసత్తముఁడుగాఁ బోలు నీఘనుని। తెలుగెల్లదగ్గరి తెలి
సెదననుచు* నాయయ్యకడకుఁ జయ్యనడాయఁ బోయి। యోయయ్య శూన్యమై
యున్న యీకటికి* చీఁకటిబయిటమించిన నీటిమీఁద। నేకతంబున భయమింతయు
లేక* యేపని కున్నాఁడ వెక్కడి పిన్న। పాపఁడవిది తేటపడనాకుఁ దెల్పి* దరిదాపుఁ
గానక తలఁకెడునాకు। వెరపుమాని చిగారవింప వేతండ్రి* గ్రావజాధీశుఁ డెక్క
డనున్నవాఁడొ। నీవెఱింగినవచియింప వేయనుచు* వేఁడిన మునినాథుఁ డేయిందు
న్న। వాఁడిందుధరుఁడు నావదనంబు సొచ్చి* యరిగి చూడుమటంచు హసనాత్తినో
రు। దెరిచిన నేను నెంతే సత్వరమున* గిరిగుహాగర్భంబు క్రియఁ దోఁచు నందుఁ। జొ
రఁబడి యాలోన సూర్యచంద్రాది* నానావిధ గ్రహనక్షత్ర శైల। కానన సరిదబ్ధి
గగనానిలాగ్ని* సలిలవిశ్వంభరాసంభావితంబు। జలజసంభవ శంభుజంభారిము
ఖ్య* దేవదానవదైత్యతిర్యక్చ గాచ। రావేలసమ్మర్దహారిస్థలంబు* నగణేయవివి
ధోత్సవాడంబరంబు। నగుచతుర్దశభువనావళీకలిత* కమలభవాండమొక్కటి వి
లోకించి। ప్రముదమద్భుతమును బ్రబ్బికొనంగఁ* గామసంచారంబుఁ గైకొని సక
ల। భూములు సూచుచుఁ బోయి యొక్కెడనుఁ * గైలాసగిరి నున్న ఖండేందుధరు
ని। నాలోకనమొనర్చి యర్చించి పొగడి * సదయుఁడౌ నతని ప్రసాదంబు వడసి। పి
దపనంమండకపిన్నాతఁడున్న* తావరయుచు వచ్చి తడవులకమ్మ। హావదనద్వార
మరసి యత్త్రోవ* మరలి వెల్వడి చూడ మహితవైకుంఠ। వరదివ్యభవనభాస్వర శే
షభోగి* పర్యంకమున రమాభామతోఁ గూడి। యార్యప్రసన్నుఁడాయంబుజోద
రుఁడు* భవ్యదివ్యాంబరాభరణగంధముల। దివ్యమాల్యములఁ దేజరిల్లుచును* గర
ముల శంఖచక్రగదాపిశార్ఙ్గ। సరసీరుహములు చాల వెలుంగ* మధురస్మితాంకూ
రమయసుధాధారలధికులౌ బుధులకు నాహ్లాదమొసఁగ* నానందకందళితాంత
రంగంబుతో నున్న లాస్యకన్దోయి కద్భుతము * వెక్కసపాటును వేడ్కయు నెగ
డఁ। జొక్కుచుఁ దలయెత్తి చూచి యావెనుక* నలుదిక్కులరయుచుండంగ నీచేతఁ।
గలిగిన యీ జగత్కాండంబులెల్లఁ * గానుపించిన శిరఃకంపంబొనర్చి। యానంద
మూర్తికి నద్దేవునకును* నభివందనసహస్రములుగావించి। సభయుఁడనై నేను
జలదరింపంగఁ* గనుఁగవహర్షాశ్రుకణములు దొరుగ। మునుకొని కరములు మొగిచి
యిట్లంటి* యోదేవతారాధ్య యోదివ్యపురుష। యోదీనపోషక యోకృపాజల

ధి*నీమఖభృత్యునినన్ను నెమ్మినీదివ్య।పాదార్చకునిఁ జేసిపాలింపుమయ్య*ఘనపు
రాణమాలనుకడపలు మెట్టి।తలఁకకశాస్త్రంబుతలుపులు దెరిచి*ఆగమప్రాసాద
మను ఫ్రెంద నెక్కి యోగపీఠమునఁ జెంపొందెడునిన్నుఁ*గను యోగివర్యులకంటె
శ్రేష్ఠుముగఁ।గనుఁగొంటినిదిగో సుఖస్థితి నేను*నాభాగ్యమెంతవర్ణన సేతుగమల।
నాభలోకశరణ్యననుఁగన్నతండ్రి* యనుచునానేర్చినయటులనానిర్మ।లునకు
వాక్పుష్పాంజలులుసమర్పింపఁ*గైకొనిదరహాసకలితుఁడై ననుపి।లోకించికడంద
యాళుతఁగానుపించ*జనవంద్యయోమునీశ్వరచంద్రధరునిఁ।గనుఁగొంటివేయ
న్నఁగ్రమ్మఱ మ్రొక్కి* యోలోకరక్షకయొకచంద్రధరుఁడ।యేలనీకుక్షిలో
నెల్లలోకములఁ* దిలకించితినినంతదివ్యవిలాస।ములతోడదేవరముఖ్యప్రభావ*
హేలలుసూడనేనెంతటివాఁడ।నీలీలలెఱుఁగుమనీవేయటంచు* వినయంబుతో
విన్నవించినమఱల।ననుఁజూచియోమునినాయకనీవు * వీరశైవాగ్రణివివి భేద
మేమి।యారుద్రుఁడస్మదీయాంశభేదంబు*శివునియందమనంబుఁ జేర్చిభజింపు।
మవలనొండుదలంపకదినాకుఁబ్రియము* మామకభక్తుఁడుమాపతిప్రియుఁడు,
కామారిభక్తశేఖరుఁడుమత్ప్రియుఁడు*అరయుమంతయునిజంబనియానతిచ్చి।
కరుణించివీడ్కొల్పఁగానాఁటనుండి* హరిహరులకభేదమనివిలోకించి।హరునిమృ
త్యుంజయునాత్మనిల్పుకొని * మృత్యుభయంబు లేమిననంతుకపట।కృత్యముల్గోరి
వీక్షించుచునతని* వరశక్తినిటులున్నవాఁడనాకన్న। తెఱఁగిదితన్మాయఁ దెలియ
దక్షులకుఁ*దనభక్తులగుమహాత్ములకుఁదనమ।ఘనమాయఁజూపి మోక్షము సం
గుఁమదిని*నతనియమేయమాయాలీలఁ దెలుపు।నితిహాస మొకటున్నదెఱిఁగింతు

——* మార్కండేయుఁడు బ్రహ్మకుఁబుండరీకునిచరిత్రంబు దెలుపుట. *——

వినుము * మధురాజితోద్యానమండలిపభ్ర। మధురావహంబైనమధురాపుర
మునఁ* బుండరీకుఁడువిష్ణుపూజనాకలిత।పుండరీకుఁడుశ్రమాంబుపరీతసాధు*
పుండరీకుఁడుదోషపుంజకురంగ।పుండరీకుండొకభూసురుండలరు* పరమభాగవ
తుఁడై పావనాచార।పరమతిఁబొలుచునాబ్రాహ్మణాగ్రణికి* సావిత్రికెనయైన
సౌశీల్యమూని।సావిత్రియనుపేరిజాయవర్తిల్లు* నాపతివ్రతఁగూడియనవరతం
బు।శ్రీపతిదాస్యంబు సేయునాఘనుఁడు* శాంతిసద్వృత్తులుసమతుఁగాఁబన్ను।
సంతతకారుణ్యసాంద్రుఁడగుచుఁ* గర్మధర్మంబులుగవఁగానొనర్చుఁ।గూర్మిఁగు
లాచారగుణసముఁడగుచు*సత్యశీలంబులుసమముగాఁదాల్చు।నత్యంతమితభా
షణాగ్జుండగుచు*శ్రుతపరిబోధముల్పూఁటగాఁ బూనుఁ।బ్రతిభావిరక్తిసంపద
లకిమ్మగుచు* స్వనిటాలమునగోపిచందనప్రభయుఁ। గనదురస్థలమునఁగమలా
క్షసరము * చెవిసందులనుతులసీమంజరులును।బ్రవిమలోక్తులరమాపతికీర్తన
ములు* రాణింపనాసాధురత్నంబుమఱియుఁ।బ్రాణంబుకంటెనుబరమప్రియ
ముగ * నాపద్మలోచనునాత్మనూహించు। నేపథ్యగతులకంటెనుమీటుగాఁగ*న

ల్లనయ్యేకుఁబూజనములాచరించు। నిల్లాలికంటె నెంతేయింపుగాఁగ * బాలించు
శ్రీవిష్ణుభక్తిఁబుత్రో పలాలనకంటెఁజాలన్మించుకూర్మి * నడిపించుఁబరమవై
ష్ణవధర్మసరణిఁ। గడు వేదపఠనంబుకంటె హెచ్చుగను * హరికథలాలించుహావపా
ళికంటె। వరమనిమాధవవ్రతములుసలుపు * నాశాంతమహితవిఖ్యాతులఁగన్న।
నాశాంతనిధినేమములవిమెసాగడ * లలితాత్ముఁడతఁడు సాలగ్రామశిలను। నలి
ననాభునిరమానాథుభావించి * యనుదినంబును భక్తినర్చించుహృదయ। వనజాత
మునసొగివాగ్వధూరమణ * యనుకూలదాంపత్యమార్య సేవనము। అనఘతరా
చారమతిథిపూజనము * హరిభక్తిదనయందయను వృందనిటులఁ। బురుడు లేకఁజె
లంగిపుండరీకుండు * దనరుచునొకనాఁడు తపనజాతీర। మునసంతతముదానుఁబ్రో
దిఁజొనర్చు * తులసీవనములోనఁదులకించురావి। కెలనిచల్లనినీడఁ గేవలనిష్ఠ * వసి

——* పుండరీకునికడకు నారదుండువచ్చుట. *——

యించికాల్యాగ్నిహవరవిధుల్దీర్చి। పొసఁగసాలగ్రామపూజగావించు * తఱియదృఛ
ను నారదమహర్షిచంద్రుఁ। డరుదేరఁబొడగనియతనిఁబూజింప * నతఁడు నాతని
సాత్వికాచారములకు। మతిఁజాలహర్షించి మైత్రినిట్లనియె * వినవయ్యబుధవర్య
వేషభాషలను। మనసునఁగ్రియలసమంబుగానడుచు * శిష్టుండుగలుగుటచ్చె
రువు నేఁడిదిగో। దృష్టంబుగానిన్నుఁ దెలియఁజూచితిమి * వేషభాషణములువృత్తం
బుమతియు। నీపత్తు వేరుగాకింతయొప్పదు వె * యిదిగోగృహస్థతయిదిగోయా
చార। మిదిగో మోక్షముఘటియించుమార్గంబు * అన్నసాలగ్రామమర్చించుని
న్నుఁ। గన్నునాకన్నులుగడుఁ జల్లనయ్యె * ననఘ సాలగ్రామహారియాహారికి।
ఘనుఁడనౌనీకు నెక్కుడిదిభేదంబు * పట్టఁబట్టఁగఁబారు ప్రబలేంద్రియములఁ। బట్టి
వాంఛలకెల్లఁబట్టైనయట్టి * తద్విషయములఁబోదరమిదుర్మోహ। ముద్వేలదుః
ఖంబులొదవించు ఘోర * సంసారవాసనల్పడలింప కేల। హంసవాహనగురున
ర్చింపఁగలుగు * సతులుసుతుల్విత్తులున్సత్పదార్థములు। ప్రతిపదదుఃఖానుబంధంబుల
నుచు * మతిరోసిమాన్యులేమఱక శ్రీయువతి। పతిభక్తిముక్తిసంపాదించుకొం
డ్రు * కనుఁగొనజగముదీర్ఘస్వప్నమనియుఁ। గనఁబడునవియెల్లఁ గల్లలేయని
యుఁ * బనిఁబూనిసంసారబంధంబులుడిపి। కొనినినుబోఁటులుకొలుతురచ్యుతుని *
నేదియునిజముగాదిదృశ్యమెల్ల। నాదేవదేవుమాయావిభ్రమంబు * గల్లకువల
చిలోకముప్రవర్తిల్లుఁ। దెల్లంబుగాదీనిఁదెలియుసుజ్ఞాని * దెలిసివివేకపుదృష్టివి
రక్తిఁ। గలసిచిదానందగతిలభించుటకుఁ * బరమాత్ముఁడగువిష్ణుభక్తిఁబాటించు।
నెఱుకగల్గుటనీకు నెఱుఁగఁజెప్పితిని * భూరిబోధాంజనంబునమించుబుద్ధి। పేరి
దృక్కునఁగానిబెరయంగరాని * పరుషమాయావృతబ్రహ్మనిధాన। మరయుట
కొఱకుమహాత్ములౌవారు * దారుణసంసారదైన్యంబువెడల। శౌరినిగొల్చిచి
త్సౌఖ్యమందుదురు * హరిమంత్రజపరూఢిహరిపూజనేచ్ఛ। హరికీర్తనప్రీతియు

వ్రతసిద్ధికిని * బరమసాధనములు బ్రాహ్మణోత్తంస। దురితభవార్తులు దొలఁగు
నిందులను * గావున నీవును తత్కటబుద్ధివాసు । దేవసాలగ్రామము దృఢదధిపా
సుఁ * తులసీలసద్దళస్తోమంబుచేత । నెలమి మైఁబూజింపు మెననెమముక్తిఁ *

—— నారదుండు పుండరీకునకుఁ దులసీసాలగ్రామములమహిమఁ దెలుపుట. ——

ఘనకాబ్జములమానికములఁ గల్పకపు । ననలఁ బూజించిన నలిననాభునకు * నల
రమన్మానసం బలినవతులసి । దళములఁ బూజచేఁ దనరినయట్టులఁ * దులసివ
నంబెందుఁ దులకించునందుఁ । గలఁడు వెన్నుఁడతండుఁ గలిఁగినచోటఁ * గల
రుబ్రహ్మములుగలరుదిక్పతులు । గలవుజాహ్నవిముఖ్యగాఁగలనదులు * తు
లసివనంబునందును భక్తులందుఁ । జలశాయియేసంత సంబుననుండు * నా
సంతసముఁ జెందునలలక్ష్మియందు। భాసురవైకుంఠపదమునందనఘ * పట్టాభి
షేకసంపదగల్గుతులసి। చెట్టువేళ్లకునీళ్లు చిలికించినంతఁ * దులసిక్రిందటినీటితుం
పురులొల్కఁ గలదవభృథమాడఁగలపుణ్యఫలము * తులసిమృత్తిక నెన్నుదుటఁ బె
ట్టుకొన్న। నలకాలరక్షోభయాదులుదొలఁగు * శ్రీతులసీనమసిప్రియఁ జెప్పరా
ని। పాతకకోటులఁ బాపఁగానోపుఁ * దులసిచెట్టిడినసాధునకుసద్వీప। జలనిధిభూ
దాన సమఫలంబొదవు * తులసీనగంబు పొందున శ్రాద్ధవిధులు । సలిపిన
నవిగయాశ్రాద్ధంబువోలుఁ * తులసీవనంబునందు జపించు నొకటి। యలవునబ
హుకోటులై కోరెలౌసఁగుఁ * దులసీవిలాసమొందుగృహాంగణంబుఁ। గలనై
నశమునుండుగనుఁగొన వెలుచుఁ * దులసికివలగొన్నఁ దూలుఁ దాపములు। తులసిఁ
గన్గొనినంతదూరమౌ లేమి * తులసిఁ బ్రోదియొనర్ప దుఃఖంబులడఁగుఁ। తులసికి
న్మ్రొగ్గిడమరటిల్లునుజలు * తులసివోషాసాంతమర్గస్థలంబు। తులసిసజ్జనగృహాస్తోక
భూషణము * తులసినిత్యోత్సవానులకు నాస్పదము। తులసి మోత్తుపు నెలంతుకతో
పునీడ * గంగాకళింపజాగౌతిమిగాముఖత । రంగిణీమణులదీర్ఘములౌపుఫలము *
ప్రాపించుఁ దులసిపత్రంబులు దేవ । తాపూజకై కోయుధన్యునకెందుఁ * దులసి
వెన్నులతాపితులపురాదిపి। గలమ్రానిపువ్వులకమ్మ నెత్తావిః యామంజరులచే
తనర్చించువారి । కేమిగోరిననిచ్చునిందిరావిభుఁడు * అసితులసీవనోద్యన్మహా
త్మ్యంబు। వినుతించిసురమౌని వెండియుఁ బలికె * దానసత్యవ్రతతతులచేదగిలి।
యూనినవ్రతిదివసోపవాసములఁ * గృస్సియుఘనతపఃక్రూరాగ్నిశిఖల। డస్సియు
సవనకాండపు నేమములను * గ్రాగియుఁ దీర్ఘయాత్రాప్రవాసముల । మ్రాఁగి
యుజనులు సేరరునిష్కళంక * పరమవైష్ణవదివ్యభవనంబువిష్ణు। చరణపంకజయు
గార్చకులనుబోలి * ప్రతిమామనశ్చిత్రభానుదినాధి। పతిబింబమేఘపుష్పనభోం
తరములఁ * గొందఱుత్తములుమొకుందుభావింతు। రందుఁ గొందఱుపుణ్యులనఘ
నీవలెనె * దివ్యసాలగ్రామ దేదీప్యమాను । నవ్యయుఁ బూజింతు రమ్మ తేఱ్ఱులగు
చు * నేమిటియందునయ్యంధిరాయువతి। కామిసాలగ్రామగర్భంబునందుఁ * ఖ్యా

జితుండై భక్తిముక్తులొసంగు। నాజాడ శుభమియ్యఁ డందురు బుధులు* ఉగ్రా
ఘతిమిరసూర్యోదయంబత్యుదగ్రదుఃఖాటవీదావాగ్నికీల* వ్యగ్రదుర్మోహామ
హోగ్రహాపన్న। గగ్రస్తరక్షణాగరుడరూపంబు* అగ్రసాలగ్రామహరిపూజన
ముక్తి। యాగ్రగణ్యముభూసురాగ్రణివినవె* కేవలోత్తమవజ్రకీటప్రకల్పి।
తా వేలచక్రఛటాకీర్ణపుణ్య* సుప్రసన్నముకుందశుభమూర్తియుక్త। దీప్రసాల
గ్రామదేవతార్చనము* దొరకదు కపటచిత్తులకహంకార। పరులకు విశ్వాసభావ
శూన్యులకుఁ* బూనిసాలగ్రామపూజయొనర్చు। వానిపితృశ్రేణి వైకుంఠమున
కుఁ* జను దండధరునివాసమున దుఃఖాబ్ధి। మునుఁగుచుండిన నైన ముదమందితుదను.
ననికారి గాకున్న నఘవంతుఁడైన। నధిక మోహాంధకారాంధతఁగన్న* యేజనుఁ
డైనను నీదివ్యశిలను। బూజచేసినవాఁడె పూజ్యతముండు* రుచిరసాలగ్రామరూ
ఢమందిరము। వచియింపఁబ్రత్యక్షవైకుంఠపదము * దెలియసాలగ్రామదేవతో
త్సవము। సలలితత్రిభువనసామ్రాజ్యకరము* పొరయుసాలగ్రామపూజనానిష్ఠ।
నిరవధికబ్రహ్మనిర్వాణసుఖము* దివ్యసాలగ్రామతీర్థంబు సకల। సేవ్యంబు కిల్బి
షశ్రేణిహరంబు * ఇదియెఱింగియుఁ జువ్వెయెప్పుఁడు తత్పూజ। ముద మొప్పఁ జే
యనొప్పమరు పాషండ* కుమతశూద్రమ్లేచ్ఛకులజులు దక్క। సమధికకులజులో
సజ్జనప్రవర* యరయనేయన్వాయము వారలైన। హరినామకీర్తనకర్హులే సు
మ్మ* పూజసేయక తనుఁ బొగడిననైన। నాజనార్దనుఁడిచ్చు నఖిలసంపదలు* అ
చ్యుతస్తోత్రనౌకారూఢులైన। రుచ్యాత్ములసుఁగాక రోగభూయిష్ఠ * దుస్తరసం
సారమహాభృతాంభోధి। నిస్తరింపఁగఁ గూడు నేయన్యులకును * గలుషసంసారచ
క్రము విష్ణుమాయ। గలిగినదినిజంబుగాదనికనుము* హరిమహామాయాపరాయ
త్తవృత్తిఁ। బొరయుధర్మంబల్పభోగప్రదంబు * మఱచి నట్లఖిలధర్మంబులు మాని।
హరినాశ్రయించుట యపవర్గకరము * ఈయర్థ మెదనుంచి యెల్లకాలంబు। సే
యుము హరిపూజ శ్రేయమబ్బెడిని* యనుచు ననేకరహస్యమార్గములు। వినుపిం
చియాధర్మవిదుని వీడుకొని* యేగెనీతనయుఁడెందేనియు వేడ్క। నాగుణనిధి తద
నంతరంబునను * జిత్తాబ్జమునదయాశ్రీదళుకొత్త। నత్తపోధనచంద్రుఁడాడిన
యట్టి* మాటలు వేదప్రమాణంబులనుచుఁ। బాటించి మదిమనుపటికంబెభక్తి* ది
నదినము ప్రవర్థిలఁ దత్పరత్వ। మునను సాలగ్రామపూజ సేయుచును* హరిమం
త్రపరతంత్రుఁడై జపించుచును। హరి నేస్మరించుచు ననుకూలశీల* కులపాలికామ
ణిఁగూడి లౌకికము। దెలిసి కులోచితస్థితియు నేమఱక* యనుపమధర్మముల్ హరికి
ర్పణముగ। నొనరించికొనుచు లోకోత్తరవృత్తిఁ* దక్క కమెలఁగుచుఁదనచర్యవి
డక। వొక్క నాఁడాత్మలో నూహించె నిటుల* నారదసంయమినాథుఁడచ్యుతుని।
దారపూజారీతిఁ దద్గుణస్తవము * నతనిసంస్మరణచర్యయును దన్మంత్ర। తతజప
క్రియయు విద్యారహస్యములు* మొదలైనయవి ప్రియంబున నాకుఁ దెల్పి। హృద

యరంజనమాచరించెదఁ దత్కారణ* నతికృతార్థతఁ గంటి నాత్మీయజన్మ। శతపుణ్య
సంస్కారసంపదలింక। వర్ణనకెక్కఁబో వసుధాస్థలమునఁ* గర్ణోత్సవంబులౌఘ
నునివాక్యములు* యిస్సిరో సంసారమిది హేయకరము। లెస్సయదీనఁ జలింపదేమ
నము* కోరినముక్తి సేకూరు నేతుదను। సారమైతోఁచును సంకల్పగతుల* హాని
యుఁగాక యింతైన మేల్గలదె। గాన పెద్దలుదీనిఁ గైకొన రెపుడు* ఆముని సైతమీ
యఖిలప్రపంచ। మేమియు సతముగాదింతయు విష్ణు* మాయామయంబ నేమదిఁ
జూడఁ జూడ। నాయన చెప్పిన యటుల నయ్యోడిని* దబ్బరమమత చేఁదగిలి నిక్కము
ని। యుబ్బి పదార్థంబు లూహించుఁడలఁ(ఫు)* విడువఁ జాలమి గదా వెకిలియైబుద్ధి। చె
డు విషయాగ్నులఁ జీకాకుఁ బొందె* యని కొంత పరమార్థ మాత్మఁ దగ్గించి। యను
వేది విష్ణుమాయా విభ్రమమున* నలవిచారము నిశ్చయముగ నెమ్మదిని। నిలుపుకో
లేక సందేహించి మఱల* బలువైన దృశ్యప్రపంచమంతయును। గలయ విలోకించి
కడు నిక్కముగను* ఆలుబిడ్డలు నింట్లు నర్థముల్లులవి। శౌలధర్మాశ్రమాచారపద్ధతు
లు* కమలసంభవుని చేఁగలిగి నానావిధముల కాలముకర్మతంత్రంబులిటుల* న
డువఁగా దీని వైష్ణవమాయవలనఁ। బొడమినదని యెట్లు బొంకుగా నెంతు* నంమల
కొక్కదృష్టాంతంబు వలదె। డెందంబున కుసంఘటిలవికాసంబు* యీమహీయీ
తోయమీవీతిహోత్ర। మీమరుత్తీ చదలీ చంద్ర రవులు* ఈజంతుసంతానమీ
కాలగతులు। నీజాడ తథ్యమైయింత యొప్పఁగను* ఇన్ని దృష్టాంతంబులేను జ్జగించి।
వెన్నని మాయఁగా వీక్షింతు నెటుల* నీతథ్యమిథ్యాద్వయినిఁ జూచి యొకటి। యే
తెఱంగున నిశ్చయింపఁగా నేర్తు* నయిన నానాదికి దృష్టాంతమాదాఁక। గీనిఖిలము
పంకజేక్షణు మాయ* నన జాల భావింతు నబ్జజుసృష్టి। యని వేయుమాఁటలనాడుకో
నేల* ఈయాలు నీయిండ్లు నీపుత్రనిచయ। మీయర్థ మీకులమీకర్మగతులు* నీరీతి
నుండఁగా నిది గాక యొకటి। వేరె సంసారంబు విస్తరిల్లినను* ఇంతయు హరిమా
య యేయన వచ్చు। నంతరంగంబునననివితర్కించి* ధీనిధియతఁడు సందేహడోలా
య। మానమానసుఁడయి మఱలనారదముని* సారసత్త్యోపదేశమున విశ్వంబు। శౌ
రిమాయాసముజ్జాతమటంచు* విని నచందంబున వీక్షింపదలఁచి। యనుదినంబును
మాదిహరి వాసుదేవ* నారాయణముకుందనలినపత్రాక్ష। శ్రీరమారమణనీ సే
వకునన్ను* మన్నించి భవదీయమాయఁ గాన్పించి। యున్న సందేహంబులుడుప
వేయనుచుఁ* దగుభక్తి వేఁడుచుఁ దననిత్యవిధులు। దిగవిడువక ప్రవర్తిలుచుండి

——— పుండరీకుండు విష్ణుమాయం దగిలిపోయ దానిఁ జూచి మోహించుట. ———

యంతఁ* బితృదినంబే తేరఁ బ్రియముతో ద్విజుల। తతనయాఢ్యుల నిమంత్రణ
ముఁగావించి* తన పత్ని సావిత్రి తానంబుసేసి। తనరుచుఁ బాకయత్నము సేయు
చుండ* వలయు పదార్థముల్వడిఁ దెచ్చియుద్ది। యలయక మధ్యాహ్నమగు సమయ
మున* నదికేగి స్నానమొనర్చి నేమమునఁ। బదిలుఁడై భాస్కరోపాస్తిఁ గావిం

చి* సముచితకృత్యముల్సమరొప్పఁదీర్చి। విమలసైకతభూమి వేడ్కవహించి* యావిష్ణునామమంత్రయంబుజపించి। భావవీథిమధాబ్ధిపర్యంకమందు * చందన మందారసదృశశరీరు।మందస్మితోదారుమాయావిహారుఁ*గందర్పకోటిశృంగారవిస్ఫూర్తి।నిందిరాలంకారు నెలమినూహించి * మఱలసందేహంబుమాన్పెడుకోఱకు। స్మరియించుచున్నయాసమయంబునందు*హరిమాయకలవోలియతనిలోఁజెంది। పరవశుఁగావించెఁబద్మజవింటె* అన్నవట్టినగతినటనిద్రభోవు।నున్నకై వడిమూర్ఛయొదవినపగిదిఁ* గన్నులుముకుళించిగాటమౌనిష్ఠ। నన్నియింద్రియవృత్తులాత్మతోనడఁచి*యలరియుఁబరవశుండయ్యెనమ్మాయ। యలవుఁబ్రస్తుతిసేయనలవియోనానకుఁ*బ్రాణివుట్టఁగదొంటిభవముజ్ఞానంబు।మానిచివిపరీతమతిఁగల్గఁజేయు*నహితోయిమాయయియాయనువునసితని।సహజప్రకృతివేరెచందంబుసేసె* విగతవిజ్ఞానుఁడై విప్రుఁడీదారి।నగధారిమాయమిన్నకయున్నయఘుడు * అలపిల్లుని మోహనాంధకారంబు। కలికిరూపమువూనికదిసెనోయనఁగ * సరిలేనిసునుసింధుచాయలపెళుకు।నురునినీలోత్పలమార్గణంబనఁగ*భవ్యవిలాససంపదమించునతను।దివ్యశృంగారాధిదేవతయనఁగ*భువనంబుభ్రమయింపఁబుష్పాస్త్రిడిడిన। ప్రవిమలహరినీలపాంచాలియనఁగఁ* దళుకుకన్నులదిశిత్తరపుచన్నులది। మొలకపాయముదిడాల్మించుకాయముది* తళుకుచెక్కులదిచొక్కటపుబెక్కులది। చిలుకపల్కులది మేల్చిలుకుపుక్కులది*బోయగుబ్బెతయోగ్రుభోరననెమట।నాయుత్తమునిచిత్తములరఁగాన్పించె* గానుపించినదానిగబ్బిపాలిండ్లు।దానిముద్దుమొగంబుదానిలేనగవు* దానియొయ్యారంబుదానిపెన్దొడలు।దానిగొప్పపిఱుందుదానినెన్నడలు* కళపళపాటుతోఁగనుఁగొనసాఁగెఁ। దెలివితేకమ్మహిదేవతాకులుఁడు* కరముమీటగుపచ్చగాజులనొప్పు।కరములసంకుటుంగరములు మెఱయ * గురువిందపరుములుకులుకుసిబ్బెంపు।మెఱుఁగుచన్గుబ్బలమీఁదరాణింప* ధవళతాళపలాశతాటంకరుచులఁ।దవులుచెక్కులనవ్వుతళతళలీన*గొనబుకురుల్గొప్పుఁగూడకకప్పు। కొనినవెన్నుదుటజేగురుబొట్టువెలయ*సన్నంపుటొల్లియసగమొప్పగట్టి। యున్నదిముసుగిడియొయ్యారముననుఁ*గంచుమెట్టెలు మ్రోయఁగావచ్చుదానిఁ। గాంచినఁగరఁగఁడేకాయఙుండైన *నావిలాసినిమోహనాకారలలిత। హావభావవిలాసయానోన్నతులు*గదిసితాలిమిమానికనుఁగొన్నవాని।హృదయమాందోళింపకేటకినిలుచు*నటువలె మ్రోలఁబ్రత్యక్షమైయున్న।కుటిలకుంతలభోయగుబ్బెతమిన్న* మానినీమదనసామ్రాజ్యైకలక్ష్మిఁ। బోనిదానిమెఱుంగుబోఁడినీక్షించి*యాజవ్వనపుకల్మికానక్తుఁడయ్యె।నోజమాలిద్విజన్ముఁడోయబ్జగర్భ*కోమిరెప్రాయపుముద్దుగుమ్మనేకాంత।సమయంబుననుగన్నజనుడెవ్వఁడైనఁ*బూనునోక్షులశీలములనులక్షాఖ।మానముల్దలఁచునోమదిధైర్యమిడునో* వలరాజుబారిచేవలనేదిచొక్కి

యలదానికౌఁగిఁటనలముకొన్నాక* యాంబిత్తరపుచూపులాతేటచెక్కు। లాబిగి
చనుగుబ్బలాయారజములు* నామందహాసంబులావిలాసంబు।లామదనోన్ముఖ
వ్యాపారములును*మరు రాజ్యకళలట్లుమార్మలయఁగను।బొరిఁబొరిఁదిలకించిపు
లకించెనతఁడు* అదిచక్రధరునిమాయాకృత్యమనుచు। నెదనెంచలేకపోయినఁ
బోయెఁగాక*తానుపొరుఁడబోయదానిసంయోగ।మానేయేమిటికిదియనియం
చవలదె*మదిభ్రమసినచోటమర్యాదతాల్మి।సదమలజ్ఞానంబుసన్నమాఁగాక*
యారీతిమోహించియలపుండరీక। ధారుణీనిర్జరోత్తముఁడాత్మలోన*నెక్కడ
నుండునోయాటెక్కులాడి।యిక్కడికొంటిగానేలవచ్చినదో*యీమార్గమున
నేడకేనిఁబోఁగలదో।యేమైనఁబనిగలిగియిందువత్తిలునో*యీకుల్కులాడియిం
